

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 11-10-2025 పేజీలు: 21

## కంచరపాలెం చోరీ కేసులో కొత్త ట్విస్టు...

★కేసును చేదించిన క్రైం పోలీసులు.. ★సూత్రధారులు ఇంటి దొంగలే ★పక్కా ప్రణాళికతో చోరీకి ప్రయత్నం ★సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులు పట్టివేత ★ప్రతిభ చూపిన పోలీసు అధికారులకు సిపి అభినందనలు

6 లో




## రెవెన్యూ అవినీతికి అద్దం!!

మధురవాడ విఆర్వో కనుసన్నల్లో ప్రభుత్వ భూమి మాయం..!



■ నకిలీ పట్టాల కు అధికారులు ప్రోత్సాహం..!
■ ముందు తొలిగించారు.. తర్వాత బేరమైంది..!
■చోద్యం చూస్తూ కూర్చున్న రూరల్ తహశీల్దార్..!

3వ పేజీలో

## కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీ..దందా?


⇨యమదూతలుగా మారిన వైద్యులు ⇨డబ్బే పరమావధి ప్రాణాలు అంటే లెక్కలేదు ⇨ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘనలు ⇨వైద్యపరీక్షలు,చికిత్సలు,రూం రెంటల్,సర్వీస్ చార్జీలు పేరున బాదుడే బాదుడు ⇨నగరంలో పెరిగిన దందా ⇨జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు కార్పొరేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలతో కుమ్మక్కు ⇨లంచాలు మత్తులో చర్యలు నాస్తి ⇨పుట్టగొడుగుల్లా అనధికార ల్యాబ్ లు ⇨టెస్టులు,స్కానింగ్ పేరులతో రోగి నుండి లూటీ ⇨జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి



(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

వైద్యున్ని సాక్ష్యాతు నారాయణ స్వరూపుడుగా ఆరాధించే సంస్కృతి మనది. పాల కడలిని మధించేటప్పుడు విషంతో పాటు, అమృతం తో ఘన వైద్య శిఖామణిగా ధన్వంతరి ఆవిర్భవించడని పురాణేహితిసాలు చెబుతున్నాయి.

తరువాయి 2లో




## రైల్వేలు, కీలక వాటాదారుల మధ్య సహకారాన్ని బలోపేతం చేయాలి..!

❑అభివృద్ధి దిశగా పని చేయాలి
❑డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా



విశాఖపట్నం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్: వాల్తేర్ డివిజన్ అంతటా మౌలిక సదుపాయాలు, నిర్వహణ పనులలో పాల్గొన్న రైల్వేలు, కీలక వాటాదారుల మధ్యన సహకారాన్ని బలోపేతం చేయడం తమ ప్రధాన లక్ష్యం అని డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా తెలిపారు. వాల్తేర్ డివిజన్‌లోని డిఆర్ఎం కాన్ఫరెన్స్ హాల్‌లో డివిజనల్ రైల్వే మేనేజర్

(తరువాయి 6వ పేజీలో)

## ఉత్తరాంధ్ర ప్రగతి మళ్ళీ జగన్ తోనే సాధ్యం..!



● జగన్ పర్యటనకు వెల్లువలా తరలివచ్చిన జనం ● ప్రభుత్వంపై ప్రజాగ్రహానికి అదే ఒక నిదర్శనం ● మెడికల్ కాలేజీల ప్రయవేటీ అత్యంత హేయం ●మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్..కెకె రాజు

2వ పేజీలో




## గోస్తనీ తీరం వద్ద మురుగునీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం...!

- జోనల్ కమిషనర్

2వ పేజీలో

## అమ్మవారి పండుగకు హుండీలు పెట్టి దండుకోవడం ఏమిటి..?

➢ ఈ అధికారం ఎవరిచ్చారు ...? ➢ మామీద ఎందుకు ఇంత కక్షా...? ➢ జిల్లా కలెక్టర్ ఎస్పీ ఏమి చేస్తున్నారు ➢ గవర్నర్, సిఎస్ కు ఫిర్యాదు చేస్తా ➢ రాష్ట్ర శాసన మండలి ప్రతి పక్ష నేత బొత్స సత్యనారాయణ



2వ పేజీలో

# కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీ...దందా..?

(మొదటి పేజీ తరువాయి)

మహా విష్ణువు అవతారమే వైద్యులను ప్రజలు భావిస్తారు.భగవంతుడు ఎలా ఉంటాడో,ఎక్కడ ఉంటాడో తెలియదు గాని వ్యాధి పీడితుల బాధలను,రుగ్మతలను తొలగిస్తూ వారి ప్రాణాలు కాపాడే వైద్యుడే భగవానుడు గా విశ్వశిస్తారు.వ్యాధిగ్రస్తులకు కొండంత ధైర్యం ఇచ్చి మృత్యుముఖం నుంచి కాపాడి రోగులకు సాంత్వన చేకూర్చి ఆపద్బాంధవుడిగా ఉండవలసిన వైద్యులు ప్రస్తుతం రోగుల పాలిట యమదూతలగా మారిపోయారు. కార్పొరేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలకు తొత్తులుగా మారి రోగులను వైద్యం పేరిట ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్నారు.రోగుల ప్రాణాలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాలు తీస్తున్నారు. విశాఖలో ప్రయివేటు కార్పొరేట్ హాస్పిటల్స్ రోగులను ఆర్థికంగా పిండి పిప్పి చేస్తున్నాయి.వైద్య చికిత్సలు,పరీక్షలు పేరున పచ్చి దోపిడీ చేస్తున్నాయి.ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలను భేఖాతార్ చేస్తూ రోగులను పీడించే విధంగా దోపిడీకి పాల్పడుతున్నాయి.రోగుల అమాయకత్వం,నిరక్షరాస్యత,అవహగన లేమి ఆసరాగా తీసుకొని ధనార్జనే ధ్యేయంగా కార్పొరేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు,వైద్యులు,సిబ్బంది చేస్తున్న స్వార్థపూరిత అరాచకత్వం కు అనేకమంది రోగులు ఇప్పటికే రోగులు బలైపోయారు.వారి నిండు ప్రాణాలను హరిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు,సిబ్బంది,వైద్య పరీక్ష పరికరాలు,తగిన విధంగా మౌలిక సదుపాయాలులేకపోవడంతో అక్కడ అరకొర వైద్యమే అందుతుంది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురైతే పట్టణాలు,నగరాల్లో ఉండే పెద్ద హాస్పిటల్స్ కు రావడం పరిపాటి.అయితే రోగాలతో బాధపడే ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన వైద్యం దొరకదనే అపనమ్మకం తో ప్రయివేటు కార్పొరేట్ హాస్పిటల్స్ మంచి వైద్య చికిత్సలు అందుతాయని అటువైపు గా వెళ్తున్నారు.అలాగే ప్రాధమికంగా చికిత్స పొందినపుడు కొంతమంది వైద్యులు ఫలానా కార్పొరేట్ హాస్పిటల్స్ కు వెళ్ళమని సిఫార్స్ చేస్తుంటారు.అలాగే కొంతమంది దళారులు ఈ అమాయక రోగులను ప్రయివేటు కార్పొరేట్ హాస్పిటల్స్ లో మంచి వైద్యం అందుతుందని మాయమాటలు చెప్పి రోగులను చేర్పించడం జరుగుతుంది.ఈ దళారులు ప్రయివేటు హాస్పిటల్స్ కమిషన్లు కోసం కక్కుర్తి పడి అమాయక రోగులను ప్రయివేటు హాస్పిటల్స్ లో చేర్పించడం పరిపాటి గా మారింది.ఇక రోగులు ప్రయివేటు హాస్పిటల్స్ లో చేరగానే ముందుగానే కొంత సొమ్మును జమ చేయాలని వేలల్లో సొమ్మును హాస్పిటల్స్ యాజమాన్యాలు గుంజుకుంటున్నాయి.చిన్న చిన్న శరీర అస్వస్థతకు లేనిపోని కారణాలు చూపించి వైద్య పరీక్షలు,చికిత్సలు పేరున లక్షల్లో రోగుల దగ్గర నుంచి అక్రమ వసూళ్లు చేస్తున్నారు.ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలు ప్రకారం వివిధ రకాల వైద్య పరీక్షలకు ఖర్చు అయ్యే మొత్తాన్ని ప్రకటన బోర్డుల పై రోగులకు అవగాహన కల్పించే విధంగా ప్రదర్శించాలి.కానీ విశాఖ నగరం తో పాటు జిల్లాలో ఎక్కడ ప్రయివేటు హాస్పిటల్స్ లో ఇటువంటి బోర్డులు కనిపించడం లేదు.అలాగే వివిధ చికిత్సలకు,ఆపరేషన్ల కు ఎంత ఖర్చు అవుతుందో బోర్డులు పై రాసి రోగులకు తెలిసే విధంగా హాస్పిటల్స్ లో ఏర్పాటు చేయాలి.కానీ ఈ రకమైన బోర్డులు ఎక్కడ కనిపించడం లేదు.ప్రయివేటు కార్పొరేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు తమకు ఇష్టంసారం గా ఫిజులు వేలల్లో,లక్షల్లో రోగుల దగ్గర నుంచి అడ్డంగా గుంజేస్తున్నారు.ప్రభుత్వ నియమ నిబంధనలను ఎక్కడ కూడా అమలు చేయడం లేదు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా ఈ ప్రయివేటు హాస్పిటల్స్ యజమాన్యమలతో కుమ్మక్కుయి లంచాలు దిగమింగి రోగుల అవస్థలను అసలు పట్టించుకోవడం లేదు.ప్రతి నెల ప్రభుత్వ,ప్రయివేటు హాస్పిటల్స్ పనితీరు పై జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉన్న కమిటీ కూడా హాస్పిటల్స్ ఫిజులు దోపిడి విషయంలో పట్టించుకోవడంలేదు.దీంతో ప్రయివేటు కార్పొరేట్ హాస్పిటల్స్ యాజమాన్యాల పనితీరు ఆడిందే ఆట పాడిందే పాట గా మారిపోయింది.ప్రయివేటు హాస్పిటల్స్ కు వచ్చే రోగులు తమ ఆస్తులు అమ్ముకొని లేదా కుదువ పెట్టుకొని ఫిజులు చెల్లించుకొనే పరిస్థితులు దాపురించాయి.మానవీయ గుణాల్లో అత్యున్నతమైన వైద్యన్ని ప్రయివేటు కార్పొరేట్ హాస్పిటల్స్ వ్యాపారం గా మార్చేసాయి.రోగులు ఎలాగ పోయిన పర్వాలేదు తమ అనుకున్న డబ్బులు వచ్చేస్తే చాలు అనుకోని విధంగా పనిచేస్తున్నాయి.కొన్ని ప్రయివేట్ హాస్పిటల్స్ వాటిని స్థాపించినప్పుడు ఆయా యాజమాన్యాలు వైద్య ఆరోగ్యం పరంగా అనేక ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండానే నెలకొల్పుతున్నారు.ప్రభుత్వ పరంగా నిబంధనలు ఉల్లంఘనలు కూడా ఉంటున్నాయి.అయితే రాజకీయ ఒత్తిళ్లకు లొంగి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవడంలేదు.ప్రయివేటు హాస్పిటల్స్ కొమ్ముకాస్తున్నారు.

**ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ అక్రమాల పుట్ట...**

విశాఖ నగరంలో ప్రభుత్వ నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రైవేట్ నర్సింగ్ హెూమ్లు,కార్పొరేట్ ఆసుపత్రులు నిర్వహించడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎలాగ అనుమతులు ఇచ్చిందో అర్థం కావడం లేదు.ఆస్పత్రుల్లో రోగులు ఉండడానికి వసతి సౌకర్యాలు చాలా ఘోరంగా ఉన్నాయి.కొన్నిచోట్ల ఇరుకైన స్థలంలో ఆస్పత్రి భవనాలు నిర్మించారు. విశాలమైన స్థలంలో నిర్మించవలసిన ఆస్పత్రి కి నలువైపులా సెట్ బ్యాక్లు లేకుండా ఎలా బహుళ అంతస్తులు కట్టడానికి జివిఎంసి సిటీ ప్లానింగ్ శాఖ ఏవిధంగా అనుమతులు ఇచ్చిందో అర్థంకావడం లేదు.గాలి,వెలుతురు చొరబడడానికి వీలు లేని విధంగా ప్రైవేట్ ఆస్పత్రుల భవనాలు ఉన్నాయి.ఆస్పత్రి భవనాలకు సరైన అగ్నిమాపక నిరోధక సాధనాలు ఏర్పాటు చేయలేదు.జివిఎంసి అగ్నిమాపక శాఖ అధికారి నుంచి,జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నుంచి ఎటువంటి ఫైర్ ఎన్.ఓ.సి లు లేకుండానే ఆదిత్య ఆస్పత్రి ని నిర్మించడం జరిగింది.ఒకవేళ అగ్నిప్రమాదం జరిగితే అక్కడ పనిచేస్తున్న సిబ్బంది తో పాటు రోగులు తప్పించుకోవడానికి అవకాశాలు లేవు.ఈ ఇరుక్కుగా ఉన్న ఆస్పత్రిలో ఒక చిన్న లిఫ్టుకూడా నడుపుతున్నారు.ఈ ప్రైవేట్ ఆస్పత్రుల బిల్డింగ్ కు సంభందించి సరైన నాణ్యమైన విద్యుత్తు వైర్లు పరికరాలు లేవు.విద్యుత్తు శాఖ ఏ రకంగా విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చిందో అర్థంకావడం లేదు.విద్యుత్తు శాఖ నుంచి సరైన ఎన్.ఓ.సిలు కూడా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు.ఎక్కడో పనిచేస్తున్న డాక్టర్లను ఈ ప్రైవేటు,కార్పొరేటు ఆస్పత్రులకు తీసుకువచ్చి రోగులకు వైద్యం చేయిస్తున్నారు.కొన్ని ఆస్పత్రుల్లో డాక్టర్లు,సరైన వైద్య సిబ్బంది కూడా లేరు.నిపుణులైన వైద్యులు ఆయా వైద్య విభాగాల్లో అందుబాటులో లేరు.ఆపరేషన్ థియేటర్లు,ఆస్పత్రి గదులు అపరిశుభ్రతకు నిలయంగా ఉన్నాయి.ఎటువంటి కనీస వసతులు,సదుపాయాలు అధునాతన వైద్య పరికరాలు లేని ప్రవేట్ ఆసుపత్రులు అనేకం ఉన్నాయి.ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ కిందవైద్య సేవల పథకం నడుపుకోవడానికి వీటికి అనుమతులు రాష్ట్ర,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు ఎలాగ ఇచ్చేసారో అర్థంకావడంలేదు. స్వయంగా జిల్లా కలెక్టర్ ఇటువంటి ప్రైవేటు ఆస్పత్రులను పూర్తిగా తనిఖీ చేస్తే ఆస్పత్రి అక్రమాల పుట్ట బయటకు వస్తుందని ప్రజలు అంటున్నారు.

---

**సూర్య వార్తకు స్పందన**

## గోస్తనీ తీరం వద్ద మురుగునీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం....

**భీమునిపట్నం, అక్టోబర్ 10, మేజర్న్యూస్:** తగరపువలస గోస్తనీ నదీ తీరంను ఆనుకొని పారుతున్న మురుగు నీటి సమస్యను పరిశీలించిన జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు ఆ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గోస్తనీ తీరం వద్ద గల మణికంఠ స్వీట్స్ తయారీ కేంద్రం వెనుక నుండి వస్తున్న మురుగునీరు నేరుగా పక్కన ఆర్ టి సి కాంప్లెక్స్ కు చెందిన స్థలం లోకు విడిచిపెడు తుండడంతో ఆ ప్రాంతం చెరువులా మారి తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారని, అదేవిధంగా వ్యర్థ పదార్థాలు గోస్తని లో పారవేయడం వల్ల కలుగుతున్న ఇబ్బందుపై స్పందించిన కలెక్టర్ భీమిలి జోనల్ కమిషనర్ కుసమాచారం ఇవ్వడంతో జోనల్ కమిషనర్ పారిశుద్ధ్య సిబ్బంది తో కలిసి సమస్యాత్మక ప్రాంతాన్ని పరశీలించారు. ఈ సందర్భం గా జోనల్ కమిషనర్ సంబంధిత మణికంఠ స్వీట్స్ తయారీదారులకు నోటీస్ లు పంపి సమస్య పరిష్కారంకు కృషి చేస్తామని, నదిలో పాడుతున్న వ్యర్థాలను తొలగింపులు చేస్తామని అయన హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు.

---

## అమ్మవారి పండుగకు హుండీలు పెట్టీ దండుకోవడం ఏమిటి

(మేజర్ న్యూస్, విజయనగరం)

విజయనగరం లో శ్రీ పైడితల్లి అమ్మవారి సినిమానోత్సవం లో జరిగిన ఘటనపై రాష్ట్ర గవర్నర్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖలు రాస్తానని రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం విజయనగరంలో విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం గ్రామ దేవత పైడితల్లి అమ్మవారి పండగ జరిగిందని, ఈ ప్రాంత ప్రజలు ఇలవేల్పుగా కొలుస్తున్నామన్నారు. ఏరాజకీయ పార్టీ కూడా ఉత్సవాలు అనేటప్పుడు రాజకీయాలు చెయ్యరనీ, ఈ సవత్సరం అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రమాణాలు పాటించ లేదని విమర్శించారు. .పండుగ పెద్దల సమక్షం జరిగేది.. అయితే ఇంకాగణంగా జరగాలని అధికారులని ఇన్వాల్వు చేశామన్నారు. వీళు దుర్మార్గంగా పండగ చేశారని మండిపడ్డారు. సంప్రదాయాలను పక్కన పెట్టి అహంకారంతో చేశారన్నారు.ఇది జిల్లాలో ఎవ్వరి అడిగినా చెబుతారన్నారు. ఎమ్మార్వో, ఎక్సైజ్, ఎండీవో, ఇలా అన్ని ఆఫీసులలో హుండీ పెట్టి కలెక్షన్ చెయ్యడమేంటని ప్రశ్నించారు. ఇది అధికారుల నిర్లక్యం... దీనికి కలెక్టర్, ఎస్పీ చెప్పాల్సిన బాధ్యత ఉందా లేదా? ... సివిల్ సర్వెంట్లగా మీరు చేస్తున్నది ఇదేనా..?అని ప్రశ్నించారు. నేను షెడ్యూల్ టూర్ ఇచ్చాం.. చూశారు కాదా ఎలా అవమానించారో ఇది కుట్రపూరితంగా చేశారా. . అలసత్వంతో జరిగిందా అనేది తేలాల్సి ఉందన్నారు. అధికారులకు ఇంకిత జ్ఞానం ఉందా.. ఇదేనా ధర్మం.. ఇందులో ఇద్దరికి గాయలయ్యాయన్నారు. మామీద ఎందుకు ఇంత కక్ష.. మమ్మల్ని అవమానించాలనే ఉద్దేశ్యమా అని ప్రశ్నించారు. రేపు గవర్నర్ కి దీనిపై లేఖరాస్తా..సి.ఎస్.కు వివరిస్తానన్నారు. రాజకీయ నాయకులు వ్యక్తిగత ఆలోచనలో ఉంటే అధికారలు ఏమి చేస్తున్నారనీ ప్రశ్నించారు. ప్రభుత్వ అలసత్వవమే దీనంతటికీ కారణం.. అధికారులపై పట్ట లేకపోవడమేనని దుయ్యబట్టారు. రాజకీయ నాయకులు వ్యక్తిగత ఆలోచనలో ఉంటే అధికారులు ఏమి చేస్తున్నారన్నారు.మాజీ ముఖ్యమంత్రి నర్సీపట్నం నిర్మించి ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చారన్నారు. పది కళాశాలలను ప్రారంభించిన వాటిని పీపీపీ లో ఇవ్వాలని చూస్తుందనీ దీనికి వ్యతిరేకంగా మా పార్టీ ఉద్యమిస్తుందన్నారు. ప్రజలకు ఉచిత వైద్య.. విద్య అందించాలని మా ఆలోచన అని తెలిపారు. అయిదేళ్లకే మిమ్మలని ఎన్నికున్నారనీ ,డబ్బులు లేవని పీపీపీకి ఇస్తున్నామని చెబుతున్నారన్నారు. ఇప్పటికే వేళ్ల కోట్లు అప్పులు చేసారాన్నారు .ఇవికూడా మీ తాబేదారులకు ఇచ్చెయ్యవటానికేనా..అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంద్రప్రదేశ్ లో ఎప్పుడైన ఇంత పెద్ద సంఖ్యలో ఆసుపత్రి పాలవ్వడం చూడలేదన్నారు.ఎందుకు విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి, అధికారులు దృష్టి పెట్టండి.. మంచి పాలన ఇవ్వండని సలహా ఇచ్చారు. పరిమితికి మించి అంటున్నారు.. ఎంత మంది లెక్క చెప్పండి.. కలెక్టర్, ఎస్పీ ఏం చేశారన్నారు మంత్రులు వస్తారు పోతారు.. మీరేమి సేస్తున్నారనీ కలెక్టర్ ఎస్పీని ప్రశ్నించారు. పేదవాడుకి ఆరోగ్యం లేకుండా చేస్తున్నారని వారి ఉసురు తగులతుందన్నారు .ఒక్క ఆరోగ్య శ్రీ నే కాదు.. అన్ని నిర్వీర్యం అవితున్నాయనీ విమర్శించారు రిఫరల్ తగ్గమచడానికే ఎక్కడికక్కడ ప్రభుత్వ ఆసుపత్రులు ఏర్పాటు చేశామన్నారు. దేవుడు చంద్రబాబు బుర్రలో దూరి మార్చాలని కోరుకుంటున్నానన్నారు . చంద్రబాబు గతంలో ఎక్కడుండే వాడు... విజయవాడలో ఒకరోజైనా ఉన్నాడా.. ఎప్పుడూ హైదరాబాదులో ఉండేవారాన్నారని గుర్తు చేశారు. అమరావతి రాజధాని నిర్మానానికి లక్షా పంతొమ్మిది వందల కోట్లు డీపీఆర్ ఉంటే ఆరు వేల కోట్లు..ఖర్చు చేశారన్నారు రెండు వేల కోట్లు ప్రభుత్వం పెట్టింది.. బాండుల ద్వారా రెండు వందల కోట్లు.. రెండు వేల కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు.అయిదేళ్లు నువ్వేం చేశావనీ చంద్రబాబు ను ప్రశ్నించారు. లిక్కర్ సిండికేట్ అవ్వాలి ... మీ ఎమ్మెల్యే నాయకులు దోచుకోవాలననీ ఆలోచనతో చంద్రబాబు మద్యం పాలసీని తీసుకువచ్చారన్నారు. .ఇప్పటి వరకు కల్తి లిక్కర్ తాగి అయిదు మంది చనిపోయారనీ, ఒక్కదానిపై విచారణ లేదన్నారు నాడూ నేడు లో పాఠశాల అభివృద్ధి చేశాం.. ఈ పదహారు నెలలు నిర్వహణ ఆవేశారన్నారు దాని పర్యవసానంగా ఇంత జరిగిందన్నారు జగన్ , బొత్స పైన కోపం ఉండవచ్చు.. పాపం పిల్లలు ఏం చేశారన్నారు. ఈ సమావేశం లో ఎమ్మెల్సీ పి.సురేష్ బాబు పాల్గొన్నారు.

---

## ఉత్తరాంధ్ర ప్రగతి మళ్ళీ జగన్ తోనే సాధ్యం..!

**విశాఖపట్నం, అక్టోబర్ 10, మేజర్న్యూస్:** విశాఖ లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గురువారం పర్యటనలో ప్రతి చోటా పోలీసు ఆంక్షలు పెట్టారు.ఏ మాత్రం లెక్క చేయకుండా ప్రజలు తరలివచ్చారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల్లోనూ ఆగ్రహం కనిపిస్తుందిని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.జగన్ హయాంలోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి దిశగా దూసుకుపోయింది.ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, కిడ్నీ ఆసుపత్రి, మూలపేట పోర్టు, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, కురుపాం ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ.4 మెడికల్ కాలేజీలు విజయనగరం, పార్వతీపురం, పాడేరు, నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వం అన్నారు. విశాఖ నుంచి నర్సీపట్నం మెడికల్ కాలేజీ వరకు 60 కి.మీ కాగా, అక్కడికి వెళ్లడానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏకంగా 6 గంటల సమయం పట్టిందని ఆయన తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులతో పాటు, పలువురు ఆయన్ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణ కు అడకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు మాట్లాడుతూ: ఉమ్మడి విశాఖ జిల్లాలో వైయస్ జగన్ పర్యటనను విజయవంతం చేయడం ద్వారా కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమోదించబోవడం లేదన్న విషయాన్ని ప్రజలు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు.వైఎస్ జగన్ పర్యటనను విజయవంతం చేసిన ప్రజలు, కార్యకర్తలు, మేధావులకు మా ధన్యవాదాలు. రాష్ట్రంలో మెజారిటీ ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ, పేదవాడికి వైద్య విద్యను అందుబాటులో ఉంచాలి. అందుకే ప్రభుత్వం తన నిర్ణయంపై పునరాలోచించాలి. అన్ని ప్రాంతాల ప్రజలకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలన్న లక్ష్యంతో, నాడు సీఎం వైయస్ జగన్ ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆ దిశలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి, వాటిలో 7 కాలేజీల పనులు పూర్తి చేశారు. వాటిలో 5 కాలేజీల్లో గత మూడేళ్లుగా అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయి. కాగా, రాష్ట్రంలో 10 కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలని టీడీపీ కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇది వైద్య విద్య చదవాలన్న కోట్లాది పేద విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలను దూరం చేసింది. ఇదే కూటమి ప్రభుత్వంపై ప్రజాగ్రహానికి కారణంగా నిలుస్తోంది. అందుకే వారంతా కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

# రెవెన్యూ అవినీతికి అద్దం!!

**మధురవాడ, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** మధురవాడ ప్రభుత్వ భూములు మాయమైపోతున్నాయి. రెవెన్యూ అధికారులు కనుసన్నల్లోనే కబ్జాలు అవ్వడం ఇప్పుడు మధురవాడ ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది. స్థానిక విఆర్వో అవినీతి నేడు కబ్జా కు నిదర్శనం గా కనిపిస్తుంది. ఇటీవల శివశక్తి నగర్ స్మశాన వాటిక ఎదురుగా ప్రభుత్వ భూమిలో గత కొద్ది రోజుల క్రితం అక్రమ నిర్మానాన్ని రెవిన్యూ అధికారులు గుర్తించారు. నిర్మాణం జరుగుతున్న భూమి రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని నిర్ధారణ చేసారు. విశాఖ రూరల్ ఆర్ ఐ కిషోర్ ఆదేశాలతో స్థానిక సచివాలయం వి ఆర్ ఓ ప్రియాంక నిర్మాణాన్ని జేసీబీ సహాయంతో తోటి సిబ్బంది సహకారంతో పూర్తిగా తొలగించారు. మళ్ళీ ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని నిర్మాణదారులకు హేచ్చరించారు. ఒక వారం గడిచిన తరువాత ప్రభుత్వ భూమిలో నిర్మాణం కూల్చిన మళ్ళీ యధావిధిగా అక్రమ నిర్మాణదారులు ఒక అడుగు ముందుకు వేసి రెండో అంతస్తు నిర్మాణానికి సిద్దపడుతున్నారు. అంత జరుగుతున్నా పలు పత్రికలలో కథనాలు వస్తున్నా ఆ వైపుకు రెవిన్యూ అధికారులు చూడకపోవటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అని నిర్ధారణ చేసిన అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందటంతో అక్రమం, సక్రమం అయ్యిందని అందుచేతనే అక్రమ నిర్మాణం జోలికి వెళ్ళటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. వి ఆర్ ఓ అండదండలతో భూ మాయ అనే శీర్షిక లతో కథనాలు వచ్చిన స్పందించలేదు అంటే ఆమె వెనుక పై అధికారులకు భారీగా ముడుపులు అందే ఉంటాయని అంటున్నారు.

# సమాచార శాఖ నూతన డైరెక్టర్ ను కలిసిన విశాఖ జిల్లా అధికారులు



**విశాఖ సిటీ, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** సమాచార పౌర సంబంధాల శాఖ నూతన డైరెక్టర్ గా నియమితులైన ప్రస్తుత విఎంఆర్ డిఎ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ ను విశాఖపట్టణం జిల్లాకు చెందిన ఆ శాఖ అధికారులు, సిబ్బంది శుక్రవారం విఎంఆర్ డిఎ భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జాయింట్ డైరెక్టర్ వి.మణిరామ్, డిప్యూటీ డైరెక్టర్ కె. సదారావు పుష్పగుచ్ఛం అందజేసి విశ్వనాథన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో వివిధ హోదాల్లో సేవలందించి తమ శాఖ హెచ్వోడీగా వస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. సమాచార శాఖ కార్యకలాపాలు, అందులోని విభాగాలు, అధికారుల హోదాలు, విధులు తదితర ప్రాథమిక అంశాల గురించి డైరెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విఎంఆర్ డిఎ కమిషనర్ గా పని చేస్తున్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో డివిజనల్ పీఆర్వో నారాయణరావు, ఏపీఆర్వో శ్రీనివాసరావు, ఏవీ సూపర్ వైజర్ వెంకటరావు తదితరులు ఉన్నారు.

# మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** ప్రతి వ్యక్తి మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ అన్నారు శుక్రవారం ఏ.యు సైకాలజీ విభాగంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సింపోజియంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అనేకమంది మానసిక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు వివిధ సంఘటనలు సందర్భాలు వ్యక్తులని ప్రభావితం చేస్తాయని వీటి ఫలితంగా మానసిక అనారోగ్యం ఏర్పడుతుందని అన్నారు. వీటిని అధిగమించడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్స విధానాలు సాంకేతికతలను పూర్తిస్థాయిలో ఉపయోగించాలని సూచించారు. సైకాలజీ విభాగాధిపతి సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏం.వి.ఆర్. రాజు మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు క్యాన్సర్, డిప్రెషన్ సూసైడ్ కారణంగానే జరుగుతున్నాయని తెలిపారు. భారతదేశంలో కూడా మానసిక ఆరోగ్య సమస్యలు గణనీయంగా పెరుగుతున్నాయని ఇవి ఎంతో ప్రమాదకరంగా మారుతాయి అని చెప్పారు. ఆదిపత్యం కోసం విభిన్న దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు ప్రజల మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని చెప్పారు. కోవిడ్ విపత్తు సంభవించిన సమయంలో మరణాల సంఖ్య అధికంగా ఉండడానికి మానసిక ఆరోగ్యం క్షీణించడం ప్రధాన కారణమని ప్రస్తావించారు. ఇటీవల కాలంలో సమాజంలో స్నేహితుల సంఖ్య తగ్గిపోవడం కూడా మానసిక సమస్యలు పెరగడానికి ఒక



కారణంగా నిలుస్తోందని అన్నారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రాధాకాంత్ మాట్లాడుతూ విపత్తులు ప్రమాదాలు సంభవించిన సమయంలో ప్రజలకు సహస్ర సహాయము అందించడం ఎంత ప్రధానమో వారి మానసిక ఆరోగ్యానికి అవసరమైన స్వాంతన అందించే నిపుణులను ఏర్పాటు చేయడం కౌన్సిలింగ్ అందించడం కూడా అంతే ప్రధానమని చెప్పారు. సైనికులు అగ్ని ప్రమాద నివారణలో పాల్గొనే సిబ్బంది ఎంతో ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకొని తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తారని చెప్పారు ఇటువంటి మనస్తత్వాన్ని ప్రజలలో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ మానసిక ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.వి రామిరెడ్డి, కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ టెక్నాలజీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. అర్జున్, బియాండ్ ఆటిజం వ్యవస్థాపకులు అసిలీనా తదితరులు ప్రసంగించారు.

# కిరణ్మయి కు ఏయూ డాక్టరేట్



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధక విద్యార్థిని ఊరందూరు కిరణ్మయి కి వర్సిటీ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఆమె ఏయూ వీసీ ఆచార్య జి. పి. రాజశేఖర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆ విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ పి. అరుణ్ కుమార్ మార్గ దర్శకత్వంలో కిరణ్మయి పరిశోధనలు కొనసాగాయి. ఎ స్టడీ ఆన్ ఎమర్జింగ్ హెచ్ఆర్ ట్రెండ్స్ ఇన్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు కింగ్ జార్జి హాస్పిటల్ కేజీహెచ్ అండ్ అపోలో హాస్పిటల్స్ ఇన్ విశాఖపట్నం అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆమె డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా డిపార్ట్ మెంట్ ప్రొఫెసర్స్, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు ఆమెను అభివందించారు.

# అంబేద్కర్ విగ్రహం తొలగింపు విషయంలో తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు..?

**: డాక్టర్ చందక శ్రీకృష్ణ**

**విశాఖసిటీ, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** తన ప్రైవేట్ స్థలంలో అక్రమనదారులు పెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగింపు ప్రయత్నం మీడియాలో వచ్చిన ఆరోపణలు అవాస్తవమని స్థల యజమాని డాక్టర్ చందక శ్రీకృష్ణ తెలిపారు. 2004 చిన ముసిడివాడలో అప్పట్లో వుడా వారి వద్ద నుంచి హెచ్.ఐ.జి.:??, ప్లేట్-2,సర్వే నెంబర్ 164 ఇంటి స్థలం కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. 2004 లోనే వుడా వారిచే తన పేరున రిజిస్టర్ కూడా చేయడం జరిగింది అన్నారు. 2021లో ఆ స్థలంలో గృహం నిర్మించుకునేందుకు మనుషులు పెట్టి పనులు చేస్తుండగా కొందరు వచ్చి వారిని అడ్డుకున్నారని చెప్పారు. యూ. ఇందిర అనే వ్యక్తి తన మనసులతో వచ్చి ఆ స్థలాన్ని తమకు తక్కువ ధరకు విక్రయించాలని బెదిరించడం జరిగిందన్నారు. అందుకు తాను ఒప్పుకోక పోవడంతో కొందరు మనసులో చేర్చి నా పర్యవేటి స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని హుటాహుటిన ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఆమె ఆధ్వర్యంలోనే ఇదంతా జరిగినట్లు తమకు తెలిసిందని పేర్కొన్నారు. ఇదే విషయం గట్టిగా నిలదీసి అడిగితే 20 నుంచి 25 లక్షలు అమౌంట్ ఇస్తే ఎటువంటి గొడవలు లేకుండా తాము సైలెంట్ గా ఉంటామని తమను బెదిరించారని వెల్లడించారు. ఇదే విషయం జిల్లా కలెక్టర్ కు, సిటీ పోలీస్ కమిషనర్కు అలాగే మున్సిపల్ కమిషనర్ కు ఈ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై ఇందిరా అనే మహిళ పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కేసు హైకోర్టు వరకు వెళ్లిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ప్రైవేట్ స్థలంలో ఆక్రమణదారులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే క్రమంలో యు.ఇందిర అనే మహిళ తన అనుచరులతో వచ్చి రెవెన్యూ సిబ్బందిపై దాడి చేశారని ఆరోపించారు. ఆమెకు నా స్థలం తక్కువలో విక్రయించలేదని కోపంతో తన అనుచరులతో నా ప్రైవేట్ స్థలంలో అంబెడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దానిని తొలగించాలంటే సుమారు 20 నుంచి 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. దీంతో తప్పని పరిస్థితిలో అధికారులందరికీ ఫిర్యాదులు చేయవలసి వచ్చింది అన్నారు. నా స్థలంలో నిన్ను ఇంటిని నిర్మించుకుని హక్కు నాకు లేదా అని నిలదీసి అడిగితే అది ఎవరి స్థలమైన సరే అక్కడ ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే చర్యల దారుణంగా ఉంటాయని ఇందిరా బెదిరించడం జరిగిందని ఆయన ఆరోపించారు. కొంతమంది మీడియా వారికి అసలు విషయం తెలియక ఇందిరా ఇచ్చిన తప్పుడు వివరాలను ప్రచారం చేస్తున్నారని, దయచేసి మీడియా వాళ్ళు కూడా అసలు విషయం తెలుసుకొని నిజాలు రాయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం అలాగే జిల్లా యంత్రాంగం ఇతర అధికారులు తనకు సహకరించాలని ఆయన అభ్యర్థించారు.

# దుర్గాదేవి అమ్మవారి దర్శించుకున్న వెలగపూడి ప్రతాపరుద్ర

**- వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు**



**ఆరిలోవ, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10 వ వార్డు లో తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగ పూడి రామకృష్ణ బాబు తనయుడు వెలగపూడి ప్రతాపరుద్ర ఇందిరా నగర్ , బి ఎన్ ఆర్ నగర్లో దుర్గాదేవి దసరా మహోత్సవముల సందర్భంగా కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో10 వ వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, వార్డు ప్రధాన కార్యదర్శి, వేముల వెంకట్రావు,క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, వైస్ ప్రెసిడెంట్ లు చోడిగంజి అప్పలనాయుడు, చనుమోలు శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి, కర్రి వెంకటరామారావు, యూనిట్ ఇంచార్జ్, తలాడ లక్ష్మణరావు, గ్రామ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# విశాఖపట్నం జిల్లా లో ధాన్యం కొనుగోలు కు సంసిద్ధం గా ఉండాలి



**విశాఖసిటీ, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ కాలం 2025-26 లో ధాన్యం సేకరణ పై ఆయా శాఖల అధికారులు అప్రమత్తం గా ఉండి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శ్రీ కే. మయూర్ అశోక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యాన ఖరీఫ్ సీజన్ 2025-26 లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 40 రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. జిల్లాలో 10,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. ధాన్యం కనీస మద్దతు ధర సాధారణ రకం (కామన్) క్వింటా (100 కిలోలు) రూ.2,369, ఏ గ్రేడ్ రకం క్వింటా (100 కిలోలు ) రూ.2,389 లుగా నిర్ణయించినట్లు తెలిపారు. గత సంవత్సరం మద్దతు ధర కన్నా రూ.69 అధికంగా చెల్లించనున్నట్లు తెలిపారు. ధాన్యం విక్రయం లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల లోపు ఫిర్యాదు చేయావచ్చని జేసీ తెలిపారు. జిల్లా కంట్రోల్ నెంబర్ (7702003581) ను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ సమావేశం లో సివిల్ సప్లైస్ డిస్ట్రిక్ట్ మేనేజర్ యం. శ్రీ లత, జిల్లా పౌరసరఫరాల అధికారి భాస్కర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి అప్పల స్వామి, జిల్లా కో-ఓపెరటివ్ అధికారి ప్రవీణ, ఇతర సంబంధిత అధికారులు మరియు మిల్లర్లు పాల్గొన్నారు.




## జిల్లా ఇంటర్ విద్యాధికారి బాడంగి జిజే కాలేజ్ పరిశీలన



**బాడంగి, అక్టోబర్ 10 (మేజర్ న్యూస్) :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎస్.తవిటి నాయుడు శుక్రవారం సందర్శించారు. కళాశాల మౌలిక వసతులను సమీక్షించి, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చాల్సిన అంశాలపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించే దిశగా కృషి చేయాలని, క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అభ్యసించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ విజయకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనధికార బాణసంచా విక్రయాలు చేపడితే చర్యలు : కమిషనర్ హెచ్చరిక



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 10: మేజర్ న్యూస్ :** నగరంలో అనధికారికంగా బాణాసంచా విక్రయాలు చేపట్ట రాదని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనధికారికంగా బాణాసంచా తయారీ గాని విక్రయాలు గాని చేపట్టడం నిషేధమని అన్నారు. కే ఎల్ పురం లో లైసెన్స్ మంజూరైన హోల్సేల్ దుకాణాలు తప్పా మిగిలిన చిన్న చిన్న దుకాణాలు రిటైల్ షాపులు ఏర్పాటు చేయరాదన్నారు. రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తాయని చెప్పారు. అలాగే లోవర్ ట్యాంక్ బండ్ రోడ్డు ఎదురుగా ఉన్న సరస్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వద్ద తాత్కాలిక బాణాసంచా రిటైల్ విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారని అన్నారు. అక్కడ దుకాణాలు ఏర్పాటయితే వాటికి అవసరమైన తాత్కాలిక ట్రేడ్ లైసెన్సులను నగరపాలక సంస్థ అధికారులు మంజూరు చేస్తారన్నారు. న్యూపూర్ణ జంక్షన్ వద్ద నుండి రాజీవ్ స్టేడియం వరకు గతంలో చిరు వ్యాపారులు తోపుడుబండ్లపై బాణాసంచా విక్రయించే వారిని ఈసారి అటువంటి వ్యాపారాలను నిషేధిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే విక్రయాలు చేపట్టాలని లేదంటే ముందుగా కొనుగోలు చేసిన బాణాసంచా డబ్బులు అన్నీ సదరు వ్యాపారులకు వృధాగా అవుతాయని ముందుగానే స్పష్టం చేస్తున్నట్లు తెలిపారు.

## మద్యం కోసం డబ్బులు ఇవ్వలేదని తండ్రిని గూటంతో కొట్టి కొడుకే హత్య చేసాడు



**బాడంగి, అక్టోబర్ 10 (మేజర్ న్యూస్) :** మద్యం కోసం డబ్బులు ఇవ్వలేదనే కోపంతో చిన్న కొడుకు తండ్రిని హత్య చేసాడు అని బొబ్బిలి డిఎస్పీ జి. భవ్య రెడ్డి తెలిపారు శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ బాడంగి సినిమా హాల్ కాలనీలో నివాసం ఉంటున్న బి. రాజేశ్వరరావు (71) చెప్పులు కుట్టి కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన చిన్న కుమారుడు బోనగిరి లక్ష్మణరావు (41) మద్యం వ్యసనంతో తరచుగా తండ్రితో వాగ్వాదాలకు దిగేవాడని. బుధవారం రాత్రి మద్యం కోసం డబ్బులు అడిగిన కుమారుడికి తండ్రి నిరాకరించడంతో ఆగ్రహించిన కొడుకు లక్ష్మణరావు, గురువారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో గూటంతో తండ్రి కుడి చెవిపైన బలంగా కొట్టి హత్య చేశాడు అని ఆమె తెలిపారు నిందితుడు లక్ష్మణరావును శుక్రవారం ఉదయం బాడంగి పిన్నవలస జంక్షన్ వద్ద బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు, బాడంగి ఎస్ఐ జె. తారకేశ్వరరావు, బాడంగి పోలీసులతో కలిసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి బొబ్బిలి కోర్టుకు తరలించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు, బాడంగి ఎస్ఐ జె. తారకేశ్వరరావు, బాడంగి పోలీసులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి

**– అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రోహిణి రావు**



**బొబ్బిలి, అక్టోబర్10: మేజర్ న్యూస్ :** మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని రాష్ట్ర న్యాయ సేవ అధికారి సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆదేశానుసారం, చైర్మన్, మండల న్యాయ సేవా కమిటీ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. రోహిణి రావు బొబ్బిలి వారి ఆధ్వర్యం లో ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు ప్రతి సంవత్సరం అక్టోబరు 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడానికి, వాటి పరిష్కారానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలను సమీకరించడానికి ఉద్దేశించిన రోజు. ఈ దినోత్సవాన్ని 1992లో ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య ప్రారంభించింది మరియు ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూఓ) సహకారంతో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతోంది. దీని ప్రధాన లక్ష్యాలు మానసిక ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించడం, మానసిక ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు మానసిక ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం యొక్క థీమ్ "మానవతా సహాయక ఈ రోజున రాష్ట్ర న్యాయ సేవ అధికారి సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆదేశానుసారం, చైర్మన్, మండల న్యాయ సేవా కమిటీ, బొబ్బిలి వారి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాలి

**– పెదమానాపురం గ్రామస్తులు ఆందోళన**



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** పెదమానాపురం గ్రామం వద్ద గ్రామస్తులు రాకపోకలకు వీలుగా అండర్ పాస్ బ్రిడ్జి ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై వాహనాలు నిలిపివేసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టి రైల్వే గేటు మూసివేయడంతో గ్రామం నుండి బయటికి వెళ్లాలన్నా రావాలన్నా రెండు కిలోమీటర్లు నడవాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోయారు. అలాగే గ్రామంలోకి వెళ్లేందుకు సర్వీసు రోడ్లు, విద్యుత్తు దీపాలు లేవని అంతే కాకుండా బస్ స్టాప్ నిర్మాణం లేకపోవడంతో వృద్ధులు,మహిళలు, పలువురు విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోలేదని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు, స్థానిక మంత్రివర్యులు చర్యలు చేపట్టి సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజ్యలక్ష్మి, మహిళ అధ్యక్షురాలు మంగమ్మ, ఎంపీటీసీ కన్నయ్య, టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలనపై అవగాహన



**మెరకముడిదాం అక్టోబరు 10 మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఉత్తరావల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు నిర్మూలన చట్టము -2006 గురించి మరియు బాల్యవివాహాల వలన జరిగే అనర్థాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు తలచోట్ల హరిబాబు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం వలన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు. తెలిసి తెలియని వయసులో బాల్య వివాహాలు చేయించి వారి బంగారు భవిష్యత్తును పాడు చేయవద్దని అన్నారు. అవగాహన లేమితో బాల్య వివాహాలను ప్రోత్సహించే వారికి గ్రామస్తులు, పెద్దలు వాటి వలన జరిగే అనర్థాలను తెలియజేసి అలాంటి వాటికి జోలికి వెళ్లకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు తలచట్ల హరిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకరాలు జి.కృష్ణవేణి, ఏఎన్ఎం జ్యోతి మరియు అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## దీపావళి అమ్మకానికి అనుమతి తప్పనిసరి : తహశీల్దార్ హేమంత్ కుమార్



**తెర్లాం, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** దీపావళి మందుగుండు సామాగ్రి అమ్మకానికి విధిగా అనుమతి తప్పనిసరి అని తహశీల్దార్ జి.హేమంత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక వర్తకుల సంఘాల నాయకులు ఈ. ఓ.పంచాయితీ తెర్లాం వారితో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగకు సంబంధించి మందుగుండు సామాగ్రి నీ అమ్మకాలకు విధిగా అనుమతులు పొందాలన్నారు. ఒక వేళ అక్రమంగా అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందుకు ఈ విషయాలు అందరి వర్తకులకు తెలియ జీయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు వర్తక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



**నెల్లిమర్ల, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** విశాఖపట్నం ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలలో వైల్డ్ లైఫ్ వీక్ సందర్భంగా నిర్వహించిన పోటీలలో కొండగుంపాం ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రధాన ఉపాధ్యాయులు వేణుగోపాలరావు శుక్రవారం ప్రదానం చేశారు. డ్రాయింగ్ పోటీలలో మానవుడు ఏనుగులు పోరాటం అనే అంశంపై 8వ తరగతి విద్యార్థిని పతివాడ షర్మిల ద్వితీయ బహుమతి సాధించారు. వక్తృత్వ పోటీలలో భాగంగా డ్రోన్లు, కెమెరా ట్రాప్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పాత్ర అంశంపై 8వ తరగతి విద్యార్థి పతివాడ మేఘన తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, జీవశాస్త్రం ఉపాధ్యాయులు సత్యప్రకాష్ ని హెచ్ ఎం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## జీఎస్టీ రేట్ల సవరణతో సవరణతో సామాన్యులకు ఊరట

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి




**నరసన్నపేట, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** జీఎస్టీ చట్టంలో 2.0 పన్ను సంస్కారణల ద్వారా ఇటీవల అమలులోకి వచ్చిన పన్ను రేట్ల తగ్గింపుల ఫలితంగా అనేక వస్తువుల ధరలు తగ్గాయని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు.నరసన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రదర్శనలో భాగంగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ దీనివల్ల ప్రజలకు ఆర్థిక భారం తగ్గి, విజయదశమి – దీపావళి పండుగలను మరింత ఆనందంగా చేసుకునే సువర్ణ అవకాశం లభించింది అన్నారు.ఈ పన్ను రాయితీలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర జీఎస్టీ శాఖ, పరిశ్రమల శాఖ మరియు సమాచార సాంకేతికపరిజ్ఞానం శాఖ సహకారంతో ఒక ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు జీఎస్టీ మార్పులపై స్పష్టమైన అవగాహన, ధరల పారదర్శకత మరియు వ్యాపారాభివృద్ధి లక్ష్యంగా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , అసిస్టెంట్ కమిషనర్ , జీఎస్టీ అధికారులు వ్యాపారస్తులు, ప్రజలు కూటమి నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు పై అవగాహన సదస్సులు



**సంతబొమ్మాళి, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నౌపడ, బావనపాడు లో జిఎస్టి తగ్గింపు పై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో నౌపడ స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ అజయ్, ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపు వలన ప్రజలకు ఆదాతో పాటు ఆరోగ్యానికి జీఎస్టీ తగ్గింపు సహాయపడుతుందన్నారు. ప్రాణ రక్షణ మందులపై 12 శాతం నుండి ఐదు శాతం తగ్గిందని తెలిపారు. మొత్తం 431 వస్తువులపై జిఎస్టి తగ్గింపు మినహాయింపు పై ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతోగానో ఉపయోగపడుతుందన్నాం. వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది స్థానికులు తదితరులు ఉన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై కోటి సంతకాల సేకరణ



**నరసన్నపేట, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** నరసన్నపేట వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ పోస్టర్ ను జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్యాన్ని, వైద్య విద్యను అందించేందుకు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలను పి పిపి పద్ధతిలో ప్రైవేటీకరించేందుకు చేస్తున్న ప్రయత్నాలు దుర్మార్గమని ధర్మానకృష్ణ దాస్ అన్నారు. మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్ ను నరసన్నపేట వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఆవిష్కరించారు.

# కపట హామీలతో కూటమి అధికారం..

- యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య..




**నరసన్నపేట, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం సురవరం – తిమడం క్లస్టర్ పరిధి కొమనాపల్లి – బొడ్డపాడు క్లస్టర్ పరిధి కార్యకర్తలతో కృష్ణ చైతన్య కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య . ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.... అధికారం కోసం పదవి కాంక్షతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దొంగ హామీలతో అన్ని వర్గాలకు మోసం చేశారని కృష్ణ చైతన్య మండిపడ్డారు. కార్యకర్తలకు అండగా ఉంటానని రానున్న రోజుల్లో వైకాపాదే అధికారమని ఇప్పటికే ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాలకు ఇబ్బందులు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వం పాలనపై ప్రజా వ్యతిరేకత మొదలయ్యిందని, ప్రజలు తిరగబడే రోజులు దగ్గర ఉన్నాయని డాక్టర్ కృష్ణ చైతన్య కార్యకర్తల్లో చైతన్యం నింపారు. రానున్నది వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మేనని వారిలో ఉత్సాహం నింపారు....ఈ కార్యక్రమం లో ఎంపీపీ వాన గోపి, జిల్లా ఉప అధ్యక్షులు బగ్గు రామక్రిష్ణ,మండల అధ్యక్షులు కనుసు సీతారాం, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు, జిల్లా కార్యదర్శి మెజ్జాడ శ్యామలరావు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్, నియోజకవర్గ వాలంటీర్ సెల్ అధ్యక్షులు కరణం గణపతి, నియోజకవర్గ విభాగం అధ్యక్షులు చింతాడ వెంకటరమణ, నియోజకవర్గ అంగన్వాడీ విభాగం అధ్యక్షులు బగ్గు లక్ష్మణరావు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు పైడి విటల్ రావు , మండల యూత్ ఉప అధ్యక్షులు కళ్యాణం శ్రీనివాస్ , సర్పంచ్లు అంపోలు తిరుపతి రావు, వాన రాజు , నవిరి పోతయ్య ,ధర్మాన వెంకటరమణ ఎంపిటిసి మెండ కృష్ణారావు, తర్ర జీవరత్నం , కరుకోల ప్రసాదరావు , వెలమల అసిరినాయుడు , క్లస్టర్ ఇంచార్జ్ పొన్నాన ముసలినాయుడు , కర్రి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ



- ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు నియోజకవర్గంలోని గార, శ్రీకాకుళం రూరల్ మండలం, శ్రీకాకుళం టౌన్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని వినతులను శుక్రవారం అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కారం మార్గం చూపిస్తామని శంకర్ అన్నారు. కూటమి పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గత ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడంతో పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు అందుతున్నాయన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్, డ్రైన్లు, సాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వినతులు అందుతున్నాయని వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తున్నామని ప్రజాప్రభుత్వంగా ప్రజలతో మన్ననలు అందుకున్నామని వివరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని శంకర్ వివరించారు. ఇళ్లు కావాలని పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయని రాష్ట్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉదయపురం రహదారికి గుంతలు మయం

- ఆదమరిస్తే అంతే సంగతులు



**సంతబొమ్మాళి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలో బోరుభద్ర – ఉదయపురం రహదారి లో పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. ఈ రహదారి పై ప్రయాణం చేసే వాహన చోదకులు ఆదమరిస్తే అంతే సంగతులు. నిత్యం బస్సులు, ఆటోలు ద్విచక్ర వాహనాలు తిరిగే ఈ రహదారి లో బోరుభద్ర పెద్ద చెరువు సమీపంలో పూర్తిగా గోతుల మాయమైంది. చెరువు లోని నీరు రహదారి పైనుంచి ప్రవహించడం వల్ల సుమారు 200మీటర్లు పూర్తిగా శిదిలావస్థకు చేరుకుంది ఇక్కడ నీటి ప్రవాహం ఉండడం తో తారు రోడ్డు కు బదులు సిమెంట్ రహదారి నిర్మిస్తే ఈ పరిస్థితి రాదనే అభిప్రాయం స్థానికులు అంటున్నారు. అలాగే మలగాం –చెరువు గట్టు పేట మధ్యలో రోడ్డు పై రెండు పెద్ద గుంతలు ఏర్పడ్డాయి ఒక మలుపు వద్ద రోడ్డు పైన పడిన గుంతలో తాటి కొమ్మలు పెట్టారు తప్ప ఆ గుంత ను కప్పి ఆలోచన చేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.రహదారులు భవనాలు శాఖ పరిధిలో ఉన్న ఈ రోడ్డు లోఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డు లో ప్రమాదం జరగక ముందే గుంతలు పూడ్చిందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## పనుల్లో నాణ్యత లోపించకుండా చూడండి

- ఐటీడిఎ పీఓ స్వప్నిల్ జగన్నాద్ అధికారులకు ఆదేశం






**కొత్తూరు, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** ఐటిడిఎ ద్వారా చేపడుతున్న ఇంజనీరింగ్ పనుల్లో నాణ్యత ప్రమాణలు లోపించ కుండా చూడాలని ఐటీడిఎ ప్రాజక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాద్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కొత్తూరు మండలం కొత్త గూడ గ్రామంలో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ భవనాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా పీఓ మాట్లాడుతూ పనులు వేగవంతం చేసి పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. నిర్దేసించిన గడువు లోగా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఆయన వెంట ఐటీడిఎ ఇ ఇ రమాదేవి,డి ఇ సిమ్మన్న ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 17న ఏయూలో అకడమిక్ కాన్ఫరెన్స్

## - ఎన్ ఎస్ టి ఎల్ సహకారంతో నిర్వహణ




**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం నేవల్ సైన్స్ టెక్నాలాజికల్ లేబరేటరీ ఎన్ ఎస్ టి ఎల్ సహకారంతో ఈనెల 17వ తేదీన ఎన్ ఎస్ టి ఎల్ అకడమిక్ కాన్ఫరెన్స్-2025 ను నిర్వహిస్తున్నట్లు ఎన్ ఎస్ టి ఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ తెలిపారు. ఎన్.ఎస్.టి.ఎల్ అకడమియా సినర్జీ ఫర్ ఇండైజీనియస్ అండ్ సెల్ఫ్ రిలయెంట్ నావల్ టెక్నాలజీస్ అనే అంశంపై ఈ సదస్సును బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను ఆయన ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ తో కలిసి ఏయు పాలకమండలి సమావేశం మందిరంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ కు సంబంధించిన వెబ్సైటును ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ రక్షణ రంగా పరిశోధన సంస్థలు పరిశోధనలలో విశ్వవిద్యాలయాల భాగస్వామ్యం, సహకారం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రక్షణ రంగానికి సంబంధించిన పరిశోధనా ప్రాజెక్టులపైన, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు సంబంధించిన ఫండింగ్ లభించే అవకాశాలను ఈ సదస్సులో విస్తృతంగా చర్చించడం జరుగుతుందని చెప్పారు. విశ్వవిద్యాలయంతో సంయుక్తంగా నిర్వహించే ఈ సదస్సు పరిశోధనల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ఉపకరిస్తుందని చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్ ఎస్ టి ఎల్ కు సంబంధించిన విభిన్న పరిశోధనా కేంద్రాల నుంచి నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని చెప్పారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో ఇటువంటి సాంకేతిక కార్యక్రమం విశ్వవిద్యాలయానికి మరింత ప్రతిష్టను అందిస్తుందని చెప్పారు. సదస్సుకు విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న ఆచార్యులు జాతీయ విద్యా సంస్థలు, ఇంజనీరింగ్, సైన్స్ కళాశాలలో పనిచేస్తున్న బోధనా సిబ్బంది పాల్గొనవచ్చునని చెప్పారు. ఎన్ ఎస్ టీ ఎల్ శాస్త్రవేత్త టి. వేణుగోపాలరావు మాట్లాడుతున్న సదస్సులో ప్రధానంగా ప్రారంభ కార్యక్రమం, కీలక ఉపన్యాసం అనంతరం మొదటి సెషన్ లో ఎన్ ఎస్ టి లకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులపై అవగాహన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఎన్ ఆర్ బి సెషన్ నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం నుంచి ఎన్ ఎస్ టి ఎల్ కు సంబంధించిన ప్రత్యేకమైన అంశాలు వివిధ పరిశోధన సమస్యలపై ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సదస్సులో పలువురు శాస్త్రవేత్తలు, భట్నాగర్ అవార్డు గ్రహీతలు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. బేసిక్ రీసెర్చ్ ప్రోటో టైప్ తయారీ నుంచి పూర్తిస్థాయిలో సాంకేతిక అభివృద్ధిని వాస్తవ రూపంలో తీసుకురావడానికి అవసరమైన విభిన్న అంశాలపై ఈ సదస్సులో నిపుణులు వివరిస్తారని చెప్పారు. అనంతరం ప్రత్యేకంగా నిర్వహించే ప్యానెల్ డిస్కషన్ లో విభిన్న రంగాల నిపుణులు విలువైన ప్రసంగాలను అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, అకడమిక్ డీన్ ఆచార్య కె. శ్రీనివాసరావు వివిధ విభాగాల ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# కంచరపాలెం చోరీ కేసులో కొత్త ట్విస్టు...

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

ఇటీవల కంచరపాలెం లో జరిగిన భారీ చోరీ స్థానికంగా కలకలం రేపింది. స్థానికులను భయభ్రాంతులకు గురి చేసింది. సుమారు 12 తులాల బంగారం అలాగే మూడు లక్షల మీద నగదును దుండగులు దోచుకెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న బామ్మ అలాగే మనవడి పై దాడి చేసి వాళ్లను తాళ్లతో కట్టేసి ఈ చోరీకి పాల్పడ్డారు. అనంతరం స్థానిక పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అసలు నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ దొంగతనానికి పథకం వేసింది ఆ ఇంట్లో వ్యక్తి కావడం విశేషం. తన నలుగురు ఫ్రెండ్స్ తో కలిసి తమ ప్రణాళిక ప్రకారం ఈ చోరీకి పాల్పడ్డారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఈ చోరీకి సంబంధించి పలు వివరాలను వెల్లడించారు. తన సొంత ఇంట్లోనే దోపిడీకి ప్రణాళిక రూపొందించిన యువకుడుతో సహా నలుగురు అరెస్ట్ చేసి వారి నుంచి బంగారం, నగదు,కారు స్వాధీనం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వెస్ట్ క్రైమ్ సబ్ డివిజన్, కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న సంచలన దోపిడీ కేసును విశాఖపట్నం సిటీ క్రైమ్ పోలీస్ వారు విజయవంతంగా ఛేదించారని అన్నారు. ఈ ఘటనలో తన సొంత ఇంట్లోనే దోపిడీకి ప్రణాళిక రూపొందించిన యువ విద్యార్థి సహా నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, సుమారు రూ. 2 లక్షల 10 వేలు నగదు, 12 తులాల బంగారు ఆభరణాలు, మహీంద్రా కారును స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఫిర్యాధి తన కోడలు, మనవడు, మనవరాల తో కలిసి ఇంద్రానగర్ 5వ వీధి, కంచరపాలెం లో నివసిస్తున్నారని చెప్పారు. ఫిర్యాది యొక్క కుమారుడు ఈనెల 4న శుభకార్యం నిమిత్తం హైదరాబాద్ వెళ్లడం జరిగిందన్నారు. ఈనెల 5వ తేదీ రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో, గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు తన ఇంటి వెనుక తలుపు పగలగొట్టి లోనికి ప్రవేశించారని, వారు ఫిర్యాది ని, తన మనవడిని ప్లాస్టర్, ప్లాస్టిక్ ట్యాగ్ వైర్లతో కట్టేసి నిర్బంధించి, ఆమెపై ఉన్న బంగారు ఆభరణాలు (సుమారు 12 తులాలు), మనవడి డైమండ్ ఉంగరం, బీరువాలో ఉన్న రూ. 50,000 నగదు దోచుకున్నారని, తర్వాత ఇంటి ముందు పార్క్ చేసిన వాహనాన్ని కూడా దొంగలించి అక్కడ నుంచి పరారైనారని, ఈ ఘటన అనంతరం బాధితులు తమ కుమారుడికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా, ఆయన కంచరపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఈ మేరకు బి.ఎన్.ఎస్. కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు.వెంటనే దర్యాప్తు చేపట్టిన దర్యాప్తు బృందం, తమ దర్యాప్తులో ఉత్తమ సీసీ కెమెరా ఫుటేజ్లు, మొబైల్ కాల్ డేటా, సాంకేతిక ఆధారాలను విశ్లేషించగా, ఈ దోపీడి ఇంటిలో ప్రణాళికతోనే జరిగినదని తేలిందన్నారు. విచారణలో బాధితురాలి మనవడు ధర్మల కృష్ణ కాంత్ తన యొక్క ముగ్గురు స్నేహితులతో కలిసి ఒక పథకం ప్రకారం ఈ దోపిడీ చేయించినట్లు తేలిందన్నారు.పీఎం పాలెం ప్రాంతానికి చెందిన దర్మలకృష్ణకాంత్ (19), పరపతి ప్రమోద్ కుమార్ (30), కె ఆర్ ఎం కాలనీకి చెందిన షేక్ అభిషేక్ (21), మధురవాడ ప్రాంతానికి చెందిన అవసరాల సత్య సూర్యకుమార్ (24) ఈ చోరీలో కీలక సూత్రధారులని తెలిపారు. ప్రధాన నిందితుడు కృష్ణకాంత్ నాన్న గారు ఆనందం రెడ్డి జీవీఎంసీ విశాఖపట్నం లో కాంట్రాక్టు పనులు చేయిస్తూ కంచరపాలెం ఇందిర నగర్ కాలనీ లో సొంత ఇంటిలో నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. అతని తండ్రి వలే వ్యాపారం లో సక్సెస్ అవ్వాలి అని, తొందరగా ఎదగాలి అని ఆన్లైన్ ట్రేడింగ్లో చేసి భారీ నష్టాలు ఎదుర్కొని, అప్పుల్లో కూరుకున్నాడని చెప్పారు. అప్పులు తీర్చుకునేందుకు తన స్నేహితులతో కలిసి తన సొంత ఇంట్లోనే దొంగతనం చేయాలని ప్రణాళిక వేసుకున్నాడని అన్నారు. బాగా క్లోజ్ గా తన నలుగురు మిత్రులతో కలిసి నేరానికి ఒక వారం ముందు సెల్ కాన్ఫరెన్స్ లో ప్రణాళికి రూపొందించుకొని నేరానికి ఏమి ఉపయోగించాలి నేరం తరువాత ఎలా తప్పించుకోవాలి అని ప్రణాళిక చేసుకున్నారని వెల్లడించారు. కృష్ణకాంత్, ప్రమోద్ ఆన్లైన్ లో నేరానికి ఉపయోగించడానికి వాడే ప్లాస్టిక్ ప్యాకేజీ కి ఉపయోగించే ప్లాస్టిక్ ట్యాగ్ వైర్స్ చూసి వాటిని విశాఖపట్నం లో కొనుగోలు చేసుకొని సిద్ధం చేసి పెట్టుకున్నారన్నారు. హెల్మెట్ లోపల వుండే బ్లాక్ క్లాత్ ను తీసి, మాస్క్ లాగా ఉపయోగించ డానికి సిద్ధం చేసుకొని, మెడికల్ షాప్ లో దొరికే సర్జికల్ మాస్క్ లు, సర్జికల్ గ్లోవ్స్ కొనుగోలు చేసి పెట్టుకొని ప్రతిరోజు ఫోన్ ద్వారా ప్రణాళిక చేస్కుంటూ ఇంట్లో వున్న సీసీ కెమెరాలు కుడా పని చెయ్యక పోవడంతో ఆ విషయం కుడా మాట్లాడుకొని నేరం చేస్తున్న సమయంలో హిందీ తప్ప ఏ బాష మాట్లాడకుడాదు అని చెప్పుకొని అలా వేరే రాష్ట్రము. నేరస్థులు అనుకొనే విధంగా వీరంతా అక్టోబర్ 5న రాత్రి, కృష్ణ కాంత్ వాళ్ళ తండ్రి హైదరాబాద్ లో పని మీద వెళ్లిన సమయంలో, తన నాయనమ్మ (ఫిర్యాది) ను కట్టేసి, బీరువాలో ఉన్న బంగారం, నగదు దోచుకుని, నేరం చేస్తున్న లో సమయం లో తన నాయనమ్మ తో పాటు తనని కూడా కాళ్ళు చేతులు కట్టి, తనను కూడా కొట్టమని కృష్ణకాంత్ ప్లాన్ లో బాగంగా తెలియ చేశాడని, దొంగతనం అనంతరం నిందితులు ఆనందం రెడ్డి కార్ లో ఇంటి ముందు పార్క్ చేసిన కార్ లో సీసీ ఫుటేజ్ దొరకకుండా వెళ్లిపోవాలనే ఉద్దేశంతో పోలీస్ చెకింగ్ తక్కువగా వున్న ప్రాంతం నుండి వెళ్ళడానికి నిర్ణయించుకుని ఎన్ఏడి మీదుగా, గోపాలపట్నం. ప్రహ్లాధపురం, అడవివరం, హనుమంతవాక వైపు నుండి వెళ్ళి మారికవలస వద్ద నిర్మానుష్య ప్రాంతంలో రోడ్డు ప్రక్కన కారు ని విడిచిపెట్టి అక్కడ నుండి ఆటో ద్వారా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు వచ్చి విజయవాడకు పారిపోయి అక్కడ నుండి హైదరాబాద్ పారిపోయి, తర్వాత కంచరపాళెం పోలీస్ లు టెక్నికల్ అసిస్టెన్స్ ద్వారా వారిని కనిపెట్టి వారివెంట పడడంతో తప్పించుకునే ప్రయత్నంలో తిరిగి విశాఖపట్నంకు వచ్చి బంగారం, నగదు పంచుకుంటుండగా వారిని పోలీసులు వల పన్ని పట్టుకున్నారని పేర్కొన్నారు. మొత్తం రూ.2లక్షల 10 వేలు నగదు, 12 తులాలబంగారం, మహీంద్ర కారును స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులను నలుగురిని అదుపులోకి తీసుకుని, సాక్ష్యాధారాలను సేకరించి, కోర్టుకు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రతిభ చూపిన పోలీసు అధికారులను సిపి అభినందించారు.

# మాజీ శాసనసభ్యుడు తమ్మిన పోతరాజు 113వ జయంతికి నివాళులు అర్పించిన సూర్యప్రకాష్



**మధురవాడ, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** మాజీ శాసనసభ్యుడు తమ్మిన పోతరాజు 113వ జయంతి మధురవాడ సిపిఐ కార్యాలయం వద్ద శుక్రవారం రాష్ట్ర నగరాల వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర నగరాల వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్యప్రకాష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తమ్మిన పోతరాజు చిత్రపటానికి నాగోతి సూర్యప్రకాష్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ్మిన పోతరాజు 1952, 1962 సంవత్సరాలలో రెండు పర్యాయాలు విజయవాడ శాసనసభ నియోజకవర్గం నకు ఎన్నికయ్యారని పేద ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ సిద్ధాంతాలతో జీవితాంతం కృషి చేసిన కమ్యునిస్టు యోధుడని తెలిపారు. విజయవాడ నగరంలోని అసంఘటిత రంగ శ్రామికులను ఐక్యపరచి వారి కనీస హక్కుల సాధనకై కృషి చేశారని తెలిపారు. శాసనసభ్యుడుగా చట్టసభల్లో ప్రజావాణిని వినిపించటమే కాకుండా ప్రత్యక్ష పోరాటాలలో మమేకమైన వ్యక్తిగా పోతరాజు తిరుగులేని నాయకునిగా ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగరాల సంఘం జిల్లా కార్యదర్శి జగుపిళ్ల అప్పలరాజు, రాష్ట్ర నాగరాల వెల్ఫేర్ మరియు కార్పొరేషన్ డైరెక్టర్లు నాగోతి సూర్య ప్రకాశరావు, నాగోతి అనిత, పోతిన పైడిరాజు, టీడీపీ రాష్ట్ర బిసి నాయకుడు వాండ్రాసి అప్పలరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు, వాండ్రాసి సన్యాసిరావు, పిఎసిఎస్ చైర్ పర్సన్ పోతిన ప్రసాద్, టిఎన్టియుసి రాష్ట్ర నాయకుడు నాగోతి శివాజీ, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఎన్ రాము, గూడెల కామేష్, పి ప్రసాద్, పిళ్ల కృష్ణ, వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 9 వ వార్డు లో మహా అన్నదానం



**ఆరిలోవ, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9 వ వార్డులో గల సంజీవ్ నగర్ కాలనీలో దుర్గా దేవి అమ్మవారి దసరా ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం మహా గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మేరకు విశాఖ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడిరామకృబాబు తనయుడు ప్రతాప్ రుద్ర , వార్డ్ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు . ఎమ్మెల్యే తో పాటు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, నల్ల ఈశ్వరావు, నల్ల రవి, చాణక్య, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేలు,కీలక వాటాదారుల మధ్య సహకారాన్ని బలోపేతం చేయాలి..!

(మొదటి పేజీ తరువాయి)

లలిత్ బోహ్రా సివిల్ ఇంజనీరింగ్ కస్టమర్లు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లతో అమృత్ సంవాద్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ మౌలిక సదుపాయాలఅభివృద్ధి ప్రాజెక్టులు, కొనసాగుతున్న నిర్వహణ పనులు,అమృత్ భారత్ స్టేషన్ పథకం పనులు, భద్రతకు సంబంధించిన చర్యలపై చర్చలు కేంద్రీకృతమయ్యాయన్నారు. కొనసాగుతున్న పనుల పురోగతిని అంచనా వేయడానికి, క్షేత్రస్థాయి సమస్యలను అర్థం చేసుకోవడానికి, ప్రాజెక్ట్ అమలులో ఉత్తమ పద్ధతులను అవలంబించడం యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేయడానికి ఈ సమావేశం కీలకంగాఉపయోగ పడుతుంద న్నార. అన్ని నిర్మాణ కార్యకలా పాలలో నాణ్యత నియంత్రణ యొక్క అధిక ప్రమాణాలను నిర్వ హించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. స్థిరమైన, సురక్షిత మైన రైల్వే కార్యకలాపాలకు భద్రతా నిబంధనలు, నాణ్యత పరిమితులకు కట్టుబడి ఉండటం చాలా అవసరమని ఆయన వెల్లడించారు. అమృత్ భారత్ దార్శనికతకు అనుగుణంగా ఉన్న ప్రాజెక్టులను జవాబుదారీతనం, పారదర్శకత, సకాలంలో పూర్తి చేయడం వంటి విలువలను సమర్థించాలని అన్ని కాంట్రాక్టర్లు, సివిల్ వర్క్ భాగస్వాములను కోరారు.సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (సమన్వయం) ఎ.కె. మోహరానా కూడా ఈ సమావేశంలో పాల్గొని డివిజన్‌లో జరుగుతున్న వివిధ ప్రాజెక్టులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.




# ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం మీ సహకారమే మా బలం

**– దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి.**

**: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి, అక్టోబర్ 10, మేజర్న్యూస్:** దీపావళి పండుగతో పాటు ఇతర వేడుకల సందర్భంగా బాణాసంచా తయారీ, నిల్వ, విక్రయం వంటి కార్యకలాపాలు నిర్వహించే వారు ప్రభుత్వ నిబంధనలు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి అని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల జిల్లాలోని కోటవురట్ల మండలం, కైలాసపట్నం గ్రామం, కోనసీమ జిల్లా, రాయవరం మండలం, వి.సవరం గ్రామంలో చోటుచేసుకున్న ప్రమాదకర ఘటనలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల ప్రాణ భద్రత కోసం బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అనుమతులు లేకుండా లేదా భద్రతా ప్రమాణాలు పాటించకుండా బాణాసంచా తయారు చేయడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం పూర్తిగా నిషేధించబడింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని బాణాసంచా గోదాములు, తయారీ కేంద్రాలు, విక్రయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయి. భద్రతా ప్రమాణాలు ఉల్లంఘించినా, ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకుండా లేదా తగిన భద్రతా సిబ్బంది లేకుండా బాణాసంచా నిల్వ లేదా తయారీ జరిగితే, సంబంధితులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనధికారిక బాణాసంచా తయారీ, నిల్వ లేదా విక్రయం జరుగుతున్నట్లు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. "ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం ం మీ సహకారమే మా బలం. బాణాసంచా ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి" అని తెలిపారు.

# ఎరువుల షాపు ఆకస్మిక తనిఖీ



**దేవరాపల్లి, అక్టోబర్ 10, మేజర్న్యూస్:** వరి పంట తెగుళ్ల నివారణకు పురుగుల మందులు సకాలంలో అందుబాటులో ఉండాలని మండల వ్యవసాయ అధికారిణి ఎల్. వై కాంతమ్మ అన్నారు. దేవరాపల్లిలోని మన గ్రోమోర్ షాపును ఏ ఓ కాంతమ్మ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రైతులు వరి పంటకు ఆకు ఎండు తెగుళ్లు, పాము పొడ తెగులు, ఆకు ముడత, జింక్ సల్ఫర్ లోపం తదితర సమస్యలతో షాపు వద్దకు వచ్చే రైతులకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు డబ్బులు చెల్లించిన తర్వాత బిల్లు ఇవ్వాలని కల్తీ మందులు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని షాప్ యజమానులకు హెచ్చరించారు. వరి పంట తెగుళ్లను గుర్తించేందుకు వరి దుబ్బును స్థానిక వ్యవసాయ కార్యాలయం అసిస్టెంట్ సలహా మేరకు పురుగుల మందులను వాడాలని రైతులకు ఆమె సూచించారు.

# అనకాపల్లి జిల్లాలో ఉపాధి కీ మెండుగా పరిశ్రమలు

**: ఎంపీ సీఎం రమేష్**

**రావికమతం అక్టోబర్ 10 మేజర్ న్యూస్:** ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం అనకాపల్లి జిల్లాలో యువతకు ఉపాధి కోసం విరివిగా పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. కోటి 50 లక్షల రూపాయల విశాఖ డైరీ నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న రావికమతం తులసి కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే రాజు డైరీ చైర్మన్ ఆనంద్ బాబు తో కలిసి ఆయన శుక్రవారం రైతులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే పాయకరావుపేట నియోజకవర్గంలో 20వేల ఉద్యోగాలు లక్ష్యంగా 80 వేల కోట్ల పెట్టుబడితో వివిధ పరిశ్రమలు స్థాపనకు శ్రీకారం చుట్టామన్నారు.అలాగే బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ వలన మరింత మందికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి అన్నారు. దశల వారీగా జిల్లాలో ఇప్పటివరకు మూడు లక్షల 50 వేల కోట్లు పెట్టుబడులు తో పరిశ్రమలో స్థాపించామని తెలిపారు. చోడవరం మాడుగుల నియోజకవర్గలలో ఇంతవరకు వ్యవసాయం, పాడి పరిశ్రమపైనే ఉపాధి కి అవకాశం ఉందిని గుర్తించమన్నారు.. ఈ రెండు నియోజకవర్గాల్లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామని అతి త్వరలో వీటికి శ్రీకరం చుద్దామని ఆశాభాగం వ్యక్తం చేశారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో ఎన్నికల హామీల భాగంగా అన్ని సంక్షేమ పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయన్నారు.. చోడవరం నియోజకవర్గ పరిధిలోని బియన్ రోడ్డు దుస్థితిపై ముఖ్యమంత్రి కీ వివరించమని వర్షాలు తగ్గిన వెంటనే ఈ రహదారి అభివృద్ధి చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని చెప్పారు. సభాధ్యక్షుడు విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ సూచన మేరకు టి. అర్జాపురం, మేడివాడ లో అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపాలు నిర్మాణానికి ఒక్కొక్కదానికి 20 లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేయనున్నమని ప్రకటించారు. అంతకుముందు ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు మాట్లాడుతూ తాను చోడవరం నియోజవర్గ ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు విశాఖ డైరీ చైర్మన్ స్వర్గీయ తులసి రావు చోడవరం నియోజకవర్గం లో రోడ్లు చెరువులు పాఠశాల భవనాలు కళ్యాణ మండపాలు నిర్మాణానికి విరివిగా నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. విశాఖ డైరీ చైర్మన్ ఆనంద్ బాబు మాట్లాడుతూ తమ డైరీ రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని చెప్పారు. దీనిలో భాగంగా పాలుకు అత్యధిక ధర రైతులకు ఇస్తున్నామన్నారు..



సభ్య రైతుల సంతానానికి మాత్రమే డైరీలో ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు సభ్యరైతుల ఆరోగ్య పరిరక్షణకు కార్పోరేట్ స్థాయికీ మించిన కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ లో ఉచితంగా వైద్య చికిత్సలు అందజేస్తున్నామని వివరించారు. ఈ దీపావళికి డైరీ కి పాలు సరఫరా చేసిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామన్నారు. విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, తాజా మాజీ అధ్యక్షుడు రాజన్న కొండ నాయుడు, యలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమాకుమారి, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మండల బిజెపి అధ్యక్షుడు గూటాల చిన్న , తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ రాయవరం మండలంలో పర్యటించిన రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు

**ఎస్ రాయవరం, అక్టోబర్ 10, మేజర్న్యూస్:** జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలులో భాగంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి కాంతారావు అనకాపల్లి జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా ఎస్ రాయవరం ప్రాంతంలో పలు రేషన్ డిపోలను మరియు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించడం జరిగింది. ముందుగా డిపో నెంబర్ 0340004 ను పరిశీలించి డిపో లోపల పరిసరాలు నాణ్యంగా లేని కారణంగా సదర్ డిపో పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిపో నెంబర్ 0340027 ను బియ్యం మొత్తంగా కింద పారవేయడం చూసి సదర్ డిపో పై మేము ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఉప్పాకలోని డిపో నెంబర్ 0339048 ను సందర్శించి సరైన సమయంలో లబ్ధిదారులకు బియ్యం సరఫరా సక్రమంగా జరగాలని సూచనలు చేశారు. వేవర్స్ కాలనీ నందు గల అంగన్వాడిని సందర్శించి చిన్నపిల్లలతో ముచ్చటించి పోషకాహారం సూచనలను చేశారు. కొత్తపేట నక్కపల్లి వద్ద ఉన్నటువంటి అంగన్వాడిని సందర్శించి 200 గుడ్లు రికార్డుల్లో తేడా రావడం వల్ల సదర అంగన్వాడి వర్కర్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఐసిడిఎస్ అధికారులు ఆదేశించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ గర్ల్స్ హై స్కూల్ సందర్శించి పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వాళ్ళ ప్రగతికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారులు డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ అధికారులు ఫుడ్ సేఫ్టీ అధికారులు లీగల్ మెట్రాలజీ అధికారులు వెల్ఫేర్ హాస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రౌడీ షీటర్ దారుణ హత్య..!!

**- మర్రి బంద పోలవరం కాలువలో మృతదేహం**

**- పాత కక్షలే హత్యకు కారణమని అనుమానం**

**క్రైం బ్యూరో, అక్టోబర్ 10, మేజర్న్యూస్:** ఓ రౌడీ షీటర్ అనుమానాస్పద స్థితిలో హత్యకు గురయ్యాడు!! పాత కక్షలే ఈ హత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. అనకాపల్లి జిల్లా మర్రి బంధ పోలవరం కాలువలో మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితులను పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు గురైంది విజయవాడ రౌడీ షీటర్ కసింకోట శ్రీధర్ గా పోలీసులు గుర్తించారు. కసింకోట శ్రీధర్ కు గౌరీ శంకర్ అనే వ్యక్తి బజ్జ పాత కక్షలు ఉన్నట్లు తెలుస్తుంది. కొద్ది రోజుల క్రితం విశాఖలో ఇద్దరి మధ్య వాగ్వాదం, పరస్పర దాడులు జరిగినట్లు తెలుస్తుంది. అనంతరం పోలవరం కాలవలో కసింకోట శ్రీధర్ శవమై కనిపించాడు. గతంలో కూడా ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు వచ్చినట్లు తెలుస్తుంది. ఆర్థిక లావాదేవీలు అలాగే వ్యక్తిగత కక్షలు నేపథ్యంలో ఇద్దరు మధ్య పరస్పరం గొడవలు జరుగుతూ ఉండేవి. చివరకు ఈ గొడవలే ఈ హత్యకు దారి తీసాయి.కేసు నమోదు చేసిన స్థానిక పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.ప్రస్తుతం ఈ కేసు విశాఖ ఖాతా లోకి వస్తుందో.. లేక అనకాపల్లి జిల్లా లోకి చేరుతుందో వేచిచూడాలి..!



# న్యాయ సహాయకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**నర్సీపట్నం, అక్టోబర్ 10, మేజర్న్యూస్:** జిల్లాలోని ప్రజలకు న్యాయపరమైన సలహాలతో పాటు, తగు న్యాయం సహాయం చేయాలని ఆలోచన ఉండి, స్వచ్ఛందంగా పనిచేసే పారా లీగల్ వాలంటీర్లు ( న్యాయ సహాయకులు) గా పనిచేయడానికి ఆసక్తి కలిగి ఉన్న యువతి యువకులు మరియు ఇతరులు ఈనెల 14 లోగా మండల న్యాయ సేవాధికార సంస్థకు దరఖాస్తు చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పి షియాజ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి పదవ తరగతి కనీస విద్యార్హతగా పేర్కొంటూ, వివిధ సేవా సంస్థలలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపిక అయిన అభ్యర్థులకు ఎటువంటి జీతం గాని పారితోషం కానీ ఉండదని, కేవలం సేవాభావం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన స్పష్టం చేశారు.




## మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాలకొండ ఏరియా ఆసుపత్రి సౌజన్యంతో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షలు అంటే భయం, ఒంటరితనము తో జీవించకూడదని, లేనిపోని ఆలోచనలు మనసులోకి రానివ్వకూడదని, చెడు వ్యసనాలకు బానిసయి మానసికంగా కృంగిపోకూడదని, విద్యార్థులు అన్ని విషయాలలో దృఢంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఎవరికైనా మానసిక ఆరోగ్య సమస్యలు ఉంటే 14 416 టోల్ ఫ్రీ నెంబర్‌కు సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెలమల అప్పారావు, ఏ.జీ.ఎం.ఓ ఇన్చార్జ్ పైల శంకరరావు, సీనియర్ ఆధ్యాపకులు గేదెల గోవిందరావు, స్థానిక ఏరియా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### అధిక ధరలకు మద్యం అమ్మితే

## చట్టపరమైన చర్యలు తప్పు : ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.పద్మావతి



**సీతానగరం అక్టోబర్ 10 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిర్దేశించిన ధరలకు మద్యం అమ్మకాలు జరపాలని లేనిపక్షంలో అధిక ధరలకు అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని సీతానగరం ప్రొహిబిషన్&ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి తెలిపారు. ఈ మేరకు ఆమె ఆధ్వర్యంలో మండలంలోని ప్రైవేట్ మద్యం దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అన్ని ప్రైవేటు మధ్యమ దుకాణాలను తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ నిబంధనను పాటిస్తున్నారా లేదా ప్రభుత్వ నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకు మద్యం అమ్మకాలు చేస్తున్నారో లేదని తెలుసుకుంటున్నమన్నారు అలాగే పోరుగు రాష్ట్రాలకు చెందిన అక్రమ మద్యం . నాటు సారాయి గాని ఎవరైనా తెచ్చి అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే మురళి ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు గొప్ప వరం

### - నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ సంస్కరణలు సామాన్య, పేదప్రజలకు గొప్ప వరమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. పార్వతీపురం ఆర్యవైశ్య కళ్యాణమండపంలోనిర్వహించిన జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వ్యాట్, సేల్స్, సెంట్రల్ సహా అనేక రకాల పన్నులు ఉండేవని, వాటిని రెండు



విభాగాలుగా విభజించి పన్నుల భారాన్ని ప్రదాని నరేంద్రమోదీ, ఆర్దిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ తగ్గించారని వెల్లడించారు. ఈ బ్రుహత్తర కార్యక్రమం తెలుగుదేశం పార్టీ భాగస్వామ్యం గల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని తెలిపారు. గతంలో ఉన్న 28 శాతం, 18 శాతం పన్నులను 5 శాతానికి తగ్గించారని, కొన్ని వస్తువులపై పన్నులను పూర్తిగా తొలగించారని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా పేదలకు ఎంతో మేలు చేకూరిందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, జీఎస్టి అధికారులు, వ్యాపారస్తులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి పసి బాలుడు బలి

- రక్షిత మంచినీటి పథకం ప్యానల్ బోర్డుకి తగిలి నాలుగేళ్ల చిన్నారి మృతి - శీబిల్లి పెద్ద వలస లో ఘటన - విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికే తమ కుమారుడు మృతి చెందాడని కుటుంబ సభ్యుల ఆరోపణ - కన్నీరు మున్నీరైన బాలుడు తల్లిదండ్రులు





**మక్కువ , అక్టోబర్ 11, (మేజర్ న్యూస్) :** విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి అభం.. శుభం తెలియని ఓ పసి బాలుడు మృతి చెందాడు. ఆడుకొని వస్తానని చెప్పిన ఇంటి నుంచి వెళ్లిన కుమారుడు సుమారు రెండు గంటలు సమయం గడుస్తున్న ఇంటికి చేరుకోలేదు. దీంతో కన్న తల్లి వెతికెందుకు గ్రామంలోకి వెళ్ళి చూడగా కన్న బిడ్డ అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని చూసి ఆ తల్లి కన్నీరు మున్నీరయింది.వివరాల్లోకెళ్తే..... పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, శీబిల్లి పెద్ద వలస గ్రామానికి చెందిన కల్లు కోట అఖిరా(4) అనే బాలుడు విద్యుత్ షాక్ కు గురై శుక్రవారం మృతి చెందాడు. అఖిరా గ్రామంలోకి ఆడుకోవడానికి వెళ్ళాడు. గ్రామ పాఠశాల ప్రహరీ వద్ద ఓ జామి చెట్టు ఉంది. అలాగే అదే ప్రహరీకి రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ నుండి, కుళాయిలకు తాగునీరు సరఫరా చేసేందుకు విద్యుత్ ప్యానెల్ బోర్డును ఏర్పాటు చేశారు. గత కొన్ని నెలల నుండి ఎస్సీ కాలనీవాసులు, విద్యుత్ ప్యానల్ బోర్డు స్విచ్ ఆన్, ఆఫ్ ను కర్రతో చేస్తూ వస్తున్నారు. ప్యానల్ బోర్డుకు విద్యుత్ సరఫరా అవుతున్న విషయాన్ని పంచాయతీ, విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేసినప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకోలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఆటలాడుకోవడానికి వెళ్లిన బాలుడు అఖిరా పాఠశాల ప్రహరీ గోడకి



ఆనుకొని ఉన్న విద్యుత్ ప్యానెల్ బోర్డు కిందన పసి బాలుడు అఖిరా పడి ఉండడాన్ని తల్లి రమ్య చూసింది. తమ కొడుకును పట్టుకునేందుకు వెళ్ళగా ఆ తల్లికి కూడా విద్యుత్ షాక్ తగలడంతో, స్థానికులు గమనించి ఆమెను ఆ ప్రమాదం నుండి రక్షించారు. లేనిపక్షంలో తల్లి బిడ్డలు ఇద్దరు మృతి చెందే వారిని ఎస్సీ కాలనీవాసులు తెలిపారు. పంచాయతీ, విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి బాలుడు మృతి చెందాడని కాలనీవాసులు , బంధువులు ఆరోపించారు. అఖీరా తండ్రి విశాఖ పట్నంలో పనులు చేస్తూ జీవిస్తున్నాడు. కొడుకు మృతి చెందాడన్న విషయం తెలుసుకొని, మృతిని తండ్రి హుటాహుటిన గ్రామానికి చేరుకుని కొడుకు మృత దేహం వద్ద కన్నీరు మున్నీరయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం సాలూరు సిహెచ్‌కు బాలుడు మృతదేహాన్ని తరలించారు.

## మౌలిక సదుపాయాలకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది

### నియోజకవర్గానికి 8.5కోట్లు మంజూరు : ఎమ్మెల్యే జయకృష్ణ





**సీతంపేట అక్టోబర్ 10మేజర్ :** కూటమి ప్రభుత్వం మంజూచేసి న 8.50 కోట్ల రూపాయల పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారుసీతంపేట ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ నందు మౌలిక వసతులు కల్పన నిమిత్తం రూ.167.50 లక్షలు, సీతంపేట గ్రామ పంచాయితీ పరిధిలో గల తురాయిపువలస గ్రామం వద్ద గల హెచ్.ఎన్.టి.సి. ఫారం దగ్గర రూ.100.00 లక్షలతో నిర్మించబోయే గిరిజన బహుళార్ధ సాధక మార్కెట్ సెంటర్ను శుక్రవారం జయకృష్ణ శంకుస్థాపన చేశారు రూ.120.00 లక్షలతో దబర మీదుగా గుడ్డిమీదగూడ నుండి కుమ్మరగండి వరకు నిర్మించిన సి.సి. రోడ్డు కుమ్మరిగండి గ్రామం లో ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నేత తేజావతి, ఏ ఎం సి చైర్మన్ సంధ్యా రాణి, ఐటీడిటి కోర్డినేటర్ ఐ పవన్, ప్రసాద్, టీడీపీ అధ్యక్షులు కే ముఖలింగం, ఎస్ టి అడ్వైజర్ కమిటీ సభ్యులు ఎస్ మాలయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ పి రామాదేవి, డి ఈ ఈ నాగభూషణం, ఏ లు, గుతే దార్ అర్జున్ తదితర టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

## కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో వెలమల మన్మధరావు, కణపాక సూర్య ప్రకాష్, ఎద్దు లిల్లీ పుష్పనాథం, దుప్పాడ పాపినాయుడు, తుమ్మగుంట శంకర రావు, పల్లా భాను, తూముల లక్ష్మణ, తిర్లింగి ఉపేంద్ర, వైశ్యరాజు గోవిందరాజు, లోలుగు విశ్వేశ్వరరావు, శివ్వల శ్రీనివాసరావు, బలగ మన్మథరావు, యస్.గురివినాయుడు, వంజరాపు కొండలరావు, జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## బోధనేతర మరియు విద్యాశక్తి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వల్ల బోధనా సమయం హరించుకు పోతున్నదని,వీటివల్ల ఉపాధ్యాయులకు బోధనపై ఆసక్తి తగ్గిపోతున్నదని, ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితమై మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 10వ తేదీనుండి బోధనేతర మరియు విద్య శక్తి కార్యక్రమాలను భహిష్కరిస్తున్నట్లు రాష్ట్ర ఫ్యాప్టో నాయకులు జెసి రాజు తెలియచేశారు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఫ్యాప్టో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కోరారు. బోధనేతర పనులు బహిష్కరణ కు సంబంధించి శుక్రవారం ఫ్యాప్టో నాయకులు జెసి రాజు, బొప్పే రవికుమార్ ,ప్రసన్న కుమార్ శంకర రావు, భక్త దర్శనం మరియు ఉపాధ్యాయులు మండల విద్యాశాఖాధికారి 2 పెంటయ్యకు మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు,మధ్యాహ్నం భోజన పదకమునకు సంభందించిన పనులు మాత్రమే మండల ఉపాధ్యాయులు చేపడతారని,మూల్యాంకనం నకు సంభందించి పరీక్షల నిర్వహణ తప్ప ఏ ఇతర బోధనేతర పనులు గాని అనవసరమైన గూగుల్ పత్రాలు నింపటం గాని, విద్యాశక్తి, జివిఎస్‌టి 2.0 లాంటి, విద్యేతర కార్యక్రమాలను నిర్వహించ బోమని మండల విద్యా శాఖాదికారికి తెలియచేసారు.ఉపాధ్యాయులు జిసిహెచ్‌జి శర్మ, గణేష్, అప్పారావు, కర్రి శ్రీనివాసరావు,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పీయం ఫసల్ భీమా యోజనపై శిక్షణ

**పంట కోతపై అవగాహన ఉండాలి : ఏఓ శ్రావణి తేజ**



**మెరకముడిదాం అక్టోబరు 10 మేజర్ న్యూస్ :** మండలంలోని వ్యవసాయ అధికారు లకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద శుక్రవారం ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏవో శ్రావణి తేజ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వారి కార్యాలయం లో మండలం లోని 18 రైతు భరోసా కేంద్రాల పరిధిలో గల విఏఎలు, విహెచ్‌యస్‌లు, ఎంపీ ఈఓలు, ఏఈఓకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన క్రింద పంట కోత ప్రయోగాలు పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ శిక్షణలో భాగంగా ఖరీఫ్ 2025-26 సీజన్ కు గానూ మండలంలో అన్ని ఆర్‌యస్‌కె పరిధిలో వరి పంటలో 58 పంట కోత ప్రయోగాలు నిర్వహించటం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. శ్రావణి తేజ ఎయస్ఓ సంతోష్ కుమార్, ఎఐసి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ యస్ .గోపి రాజు మరియు మండలం లో అందరు విఏఎలు, విహెచ్ఎలు, ఎంపీఈఓలు, ఏఈఓ పాల్గొన్నారు.

# 'గర్భాం రోడ్డు' పై రాష్ట్రవ్యాప్త చర్చ

**– సంచలనం సృష్టించిన 'సూర్య' కథనం – సామాజిక మాధ్యమాల్లో వైరల్ – తక్షణమే దుస్థితి మార్చాలని డిమాండ్**



**మెరకముడిదాం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిలిచిన, మహా, మహా గొప్ప నాయకులు ఏలిన, ఏలుతున్న చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గర్భాం-గరివిడి ఆర్ అండ్ బీ రహదారిని వెన్నాడుతున్న నిర్లక్ష్య గ్రహణంపై ఈనెల 9న మేజర్ న్యూస్ సూర్య దినపత్రికలో "చెరువు కాదండీ.. గర్భాం-గరివిడి రోడ్డే" శీర్షికతో ప్రచురితమైన సమగ్ర కథనానికి జిల్లావ్యాప్తంగా వేలాదిమంది పాఠకదేవుళ్ళ గొంతులు ఒక్కటిగా నినదిస్తున్నాయి. దశాబ్ద కాలంగా మృత్యుఘోష నుంచి ఇప్పటికైనా మోక్షం కల్పించాలని సామాజిక మాధ్యమాల వేదికగా ప్రతిధ్వనిస్తున్నాయి. సాధారణంగా స్థానిక సమస్యపై జిల్లాస్థాయిలోనే చర్చ జరుగుతుంది. కానీ, ఈ రహదారిపై కథనం జిల్లా సరిహద్దులుదాటి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత రెండు దశాబ్దాల కాలంలో చీపురుపల్లిలో ఎమ్మెల్యేలుగా రాష్ట్రం లోనే పేరు గాంచిన నేతలు ఎందరో ప్రాతినిధ్యం వహించారు. ఇప్పటికీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారూ ఉన్నారు.వీరిలో ఒకరు ప్రభుత్వ విప్ గా పనిచేశారు. మరొకరు మూడు పర్యాయాలు మంత్రిగా సేవలందించారు. జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. మధ్యలో మరొకరు కూడా అమాత్య బాధ్యతలను నిర్వర్తించారు. ఇంకోవైపు, ప్రస్తుత జెడ్పీ ఛైర్మన్ ఈ నియోజకవర్గ పరిధిలోని మెరకముడిదాం జెడ్పీటీసీగా ఎన్నికైనవారే. ఇంతటి ప్రముఖులు, హేమాహేమీలు కూడా ఈ రహదారి ఇక్కట్లకు గురయినవారే. ఎన్నికల సమయంలో ఈరోడ్డు కూడా నేతల హామీల జాబితాలో చేరుతుంది. ఐనా, ఎలక్షన్లు వస్తున్నాయి వెళ్తున్నాయి. కానీ, రోడ్డు దుర్గతి మారలేదు సరికదా, చూస్తుండగానే మరింత ఛిద్రమై పూర్తిగా రూపురేఖలు కోల్పోయి ఇది రహదారి అంటే నమ్మలేని దుస్థితికి చేరింది. నిధుల సమస్య అని చెప్పి తప్పించుకోడానికి ఇదేమి అంతర్జాతీయ రోడ్డు కానే కాదు. ఆరు వరసల హైవే అంతకన్నా కాదు. మామూలు ఆర్ అండ్ బీ రహదారి. మూడునాలుగు కోట్ల రూపాయలు కేటాయించి నిజాయితీగా పనులు జరిపిస్తే ఇప్పుడున్న స్వరూపమే మారిపోయి ఎన్నోఏళ్ల అగచాట్లకు ముగింపు పలకొచ్చు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవేముంటుంది. నాయకులు దృష్టి పెడితే నిధులకు కరవు ఏముంటుంది? ఈ నియోజకవర్గం నుంచి ఎన్నికైన వారంతా ఈ ప్రాంత అభివృద్ధికి యధాశక్తి పాటుపడుతున్నవారే. పెద్దఎత్తున నిధులతో అభివృద్ధి పనులు చేయిస్తున్నవారే. వారు దృష్టి పెడితే మూడు నాలుగు కోట్లు మంజూరు ఎంతసేపు? సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం ఇదే అభిప్రాయం వైరల్ అవుతోంది. 9వ తేదీ నాటి కథనాన్ని సామాజిక మాధ్యమాల్లో చూసిన మండల పాఠకులు సామాజిక స్పృహతో వాట్సాప్ గ్రూపుల్లో పెడితే అవతలివారు కూడా ఈ సమస్యను అందరి సమస్యగా భావించి వైరల్ చేశారు. అలాగే, వైసీపీ శ్రేణులు, నాయకులు విపక్షపార్టీగా తమవంతు బాధ్యతతో ఈ కథనాన్ని పార్టీ గ్రూపుల్లో పోస్ట్ చేయడంతో రోడ్డు సమస్య ఆపార్టీ అగ్రనేతలవరకూ చేరింది. అంతేకాదు, ఈ రోడ్డు మూలంగా ప్రమాదానికి గురై మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు, అంగవైకల్యానికి గురైన వారు కూడా సూర్య కథనానికి విస్తృత ప్రచారం కల్పించారు. మాకు జరిగిన నష్టం, కలిగిన కష్టం వేరొకరికి రాకూడదంటూ ఎలుగెత్తారు. దీన్ని మంచి పరిణామంగా అభివృద్ధి ప్రియులు అభివర్ణిస్తున్నారు. ఇప్పటికైనా, దీర్ఘకాల దుస్థితికి ముగింపు లభిస్తే సంతోషించని వారుండరు. ఆరోజు త్వరలోనే వస్తుందని ఆశిద్దాం.

# మెడికల్ కళాశాలలు ప్రయివేటీకరణతో పేదలకు ఖరీదైన వైద్యం దూరం



**నెల్లిమర్ల, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాలలు ప్రయివేటీకరణతో పేదలకు ఖరీదైన వైద్యం దూరమవుతోందని నెల్లిమర్ల నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు పేర్కొన్నారు. మెడికల్ కళాశాలలు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా మండలం రామతీర్థంలో శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు వైసీపీ హయాంలో ప్రారంభించిన మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని నిర్ణయించారని..అదే జరిగితే పేదలకు ఖరీదైన వైద్యం దూరమవుతోందని చెప్పారు. అలాగే మెడికల్ విద్యార్థులు ఆ మేరకు సీట్లు నష్టపోతారని చెప్పారు. 5వేల కోట్లు ఖర్చు చేస్తే మెడికల్ కాలేజీలు నడుస్తాయని..అలా చేయకుండా ప్రైవేట్ పరం చేయడానికి కూటమి సర్కార్ పూనుకుందని చెప్పారు. ఈ ఉద్యమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సంతకాల సేకరణ నిర్వహిస్తున్నారు.

పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుడితే ప్రయివేటీకరణ పేరిట సిఎం చంద్రబాబు పేదలకు దూరం చేస్తున్నారని చెప్పారు. అనంతరం కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, వైసిపి మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, వైసిపి యువజన విభాగం నియోజకవర్గ నాయకులు బడ్డుకొండ ప్రదీప్ నాయుడు, నెల్లిమర్ల నగరపంచాయతీ వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, వైస్ ఛైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాస రావు, నాయకులు దంతులూరు గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం



**తెర్లాం, అక్టోబర్ 10 మేజర్ న్యూస్ :** వరి పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద వరి పంట కోత ప్రయోగాలు పై గ్రామ రెవెన్యూ అధికారులకు మరియు గ్రామ వ్యవ సాయ సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం తాసిల్దార్ జి హేమంత్ కుమార్ అధ్యక్షతన సహాయ గణాంక అధికారి యు సురేష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ హేమంత్ కుమార్ వ్యవసాయ పంటలపై పంట కోత ప్రయోగాలు పై పలు రకాల సూచనలు సలహాలు అందించారు అదేవిధంగా పంట కోత ప్రయోగాలు చేసేటప్పుడు రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులకు సహాయ సహకారాలు అందించాలని మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పంటల బీమాకు సంబంధించి మన మండలంలో 88 రకాల పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు అదే విధంగా ఈ క్రాఫ్ గ్రామ రెవెన్యూ అధికారులకు గ్రామ వ్యవసాయ సహాయకులకు గ్రామ సర్వే లతో అక్టోబర్ 25 నాటికి పూర్తి చేయాల్సిన అవసరం ఉందనీ తాసిల్దార్ హేమంత్ కుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ అప్పలనాయుడు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం కృష్ణమూర్తి నాయుడు గ్రామ రెవెన్యూ అధికారులు వ్యవసాయ సహాయకులు గ్రామ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠినచర్యలు

**– బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి**



**బాడంగి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయించవద్దని, అలా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆమె బాడంగి పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ బాణాసంచా విక్రయాలకు సంబంధించిన అనుమతులు తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు. హెూటల్స్, షాపులు, అనుమానించదగ్గ అన్నింటినీ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్, ఫైర్ రెవెన్యూ అధికారులు సమన్వయంతో తనిఖీలుచేపట్టనున్నట్లు ఆమె తెలిపారు బాడంగి పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని ఆమె పరిశీలన చేసి ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు మొక్కలు పెంపకమును చూసి ఆమె ఎస్సై జె.తారకేశ్వరరావును పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణరావు బాడంగి ఎస్సై జె.తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయునిగా అప్పారావు మాస్టర్ సేవలు ప్రశంసనీయం

## పదవీ విరమణ చేసిన స్కూల్ అసిస్టెంట్ ఎం.వి.అప్పారావుకుకు ఘన సత్కారం

## పౌర సంబంధాల శాఖ డిడి రమేష్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ గౌరీలు హాజరు



**తెర్లాం, అక్టోబర్ 10 మేజర్ న్యూస్ :** గత మూడున్నర దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ తెర్లా మండలం నందిగా జిల్లా పరిషత్ హై స్కూల్లో మ్యాథ్స్ అసిస్టెంట్ గా పనిచేసి ఇటీవల పదవి విరమణ చేసిన మాడుగుల వెంకట అప్పారావును పాఠశాల విద్యార్థులు సహచర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పౌర సంబంధాల శాఖ డిడి రమేష్ మాట్లాడుతూ మాడుగుల వెంకట అప్పారావు ఉపాధ్యాయునిగా గత 36 సంవత్సరాల నుంచి సర్వీసులో ఉంటూ విద్యార్థులకు చిత్తశుద్ధి అంకితభావంతో అందించిన సేవలను కొని యాడారు. అలాగే యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే విజయ్ గౌరీ మాట్లాడుతూ వెంకట అప్పారావు మాస్టారు తన వృత్తిలో అంకితభావంతో పనిచేయడమే కాకుండా విద్యార్థులతో మమేకమై తమ బోధన శైలని విద్యార్థులకు పునికి పుచ్చుకునే విధంగా బోధన చేసి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దున ఘనత ఆయనకు దక్కుతుందని ఆమె స్వాగించారు అలాగే పలువురు వక్తలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ ఎస్.ఎం. పురం రెసిడెన్షియల్ స్కూల్ విశ్రాంతి ప్రిన్సిపాల్ పాలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు అప్పారావు సేవలను కొనియాడారు. వేపాడ జామి అన్నం రాజుపేట బొబ్బిలి గాదే ల వలస నరసింహ పేట కృష్ణాపురం గద బ వలస నందిగాం పాఠశాలల్లో 36 ఏళ్ల పాటు ఎస్జీటీగా స్కూల్ అసిస్టెంట్ గా ఎనలేని సేవలు అందించి ఈ ఏడాది సెప్టెంబర్ 30న నందిగాం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవి విరమణ చేశారు. అలా అతని సేవలను గుర్తించిన పలువురు ఉపాధ్యాయులు తన సహచరులు పెద్ద ఎత్తున తరలివచ్చి వెంకట అప్పారావును ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల మండలం బోంతల కోడూరు మాజీ సర్పంచ్ మాడుగుల వీరభద్ర స్వామి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు పాఠశాల విద్యార్థులు పలు రకాల సాంస్కృత కార్యక్రమాలను ప్రదర్శించారు.

# జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు వరం

## – మండల పరిషత్ ఆవరణలో ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రదర్శన





**పూసపాటిరేగ, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** జీఎస్టీ (వస్తు సేవల పన్ను) భారీగా తగ్గడంతో సామాన్య నిరుపేద కుటుంబాలకు ఓ వరమని ఎంపీడీవో వైయస్సార్ నాయుడు అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు ధరలపై మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వివిధ ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ ప్రదర్శన కార్యక్రమంలో కోనాడ కూడలి సమీపంలో ఉన్న హీరో షోరూం యాజమాన్య నిర్వాహకులు కందికుప్పల చినబాబుతో పాటు పలు ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వైయస్సార్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ని భారీగా తగ్గించడంతో సామాన్య, మధ్యతరగతి వర్గాలకు కొనుగోలు శక్తికి ఊతం ఇచ్చినట్లు అయిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కేంద్రం తగ్గించే జిఎస్టి పన్నులను సామాన్యులకు మరింత అవగాహన కలిగించే ఉద్దేశంతోనే ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యవసర వస్తువులు వంటి వాటిపై అవగాహన కల్పించేందుకు భారీగా ర్యాలీలు, ప్రదర్శనలను ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎంపీడీవో వైయస్సార్ నాయుడు అవగాహన కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమానికి హీరో షోరూం నిర్వాహకులు చినబాబు మాట్లాడుతూ గతంలో జీఎస్టీ అత్యధికంగా ఉన్నందువల్ల ద్విచక్ర వాహనాలు కొనుగోలు ఆశించినంతగా ఉండేది కాదని తాజాగా జిఎస్టి పన్ను తగ్గించడం వలన వాహనాల కొనుగోలు పెరిగిన విషయాన్ని వివరించారు. అంతేకాకుండా కూలర్లు, కంప్యూటర్లు, ఫ్రిడ్జ్ వంటి వస్తువులను ప్రదర్శనగా నిర్వహించి వస్తువులు ఏ మేరకు తగ్గాయి అన్నదానిపై జీఎస్టీవో కే సత్యనారాయణ, జీఎస్టీ అధికారి వంశీకృష్ణ, ఏ ఈ ఓ ప్రభాకర్ రావు, మండల పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్ రావు , వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన యువకుడు నేలబావిలో శవమై తేలాడు



## హత్య?...ఆత్మహత్య అనేది తేలాల్సివుంది

**చీపురుపల్లి అక్టోబర్ 10 మేజర్ న్యూస్ :** గత రెండురోజుల క్రితం నుంచి మృతుడు రాము కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేసిన తరువాత నేలబావిలో శవమై తేలిన సంఘటన చీపురుపల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని పుర్రేయవలస ప్రధాన రహదారికి సమీపంలో అనుమానస్పద స్థితిలో ఎలక రాము (26) యువకుని మృతదేహం శుక్రవారం నేలబావిలో స్థానికులకు కనిపించింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం మృతుడి తండ్రి ఎలకల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పత్తికాయవలస గ్రామానికి చెందిన మృతుడు రాము పుర్రేయవలస సమీపంలోని ఇటికలు తయారీ కేంద్రంలో వండాన సన్యాసిరావు అనే యజమాని వద్ద ప్రోక్లైన్ ఆపరేటర్ గా కొన్నేళ్ల నుంచి పనిచేస్తున్నాడు. కుటుంబంలో వ్యక్తులు అంగవైకల్యం కలిగి ఉండడంతో కుటుంబ పోషణ భారం కూడా రాము పైనే ఉందని పోలీసులు తెలిపారు. కుటుంబ భారం, బాధ్యతలు కారణంగా ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నప్పటికీ గ్రామానికి చెందిన కొంతమంది రాము మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వివాదం రహితుడుగా మంచి పేరు సంపాదించిన రాము ఈ విధంగా చేసుకుంటాడని భావించడంలేదని వారు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పెద్దింటి కృష్ణ అనే రైతు పొలం పనుల్లో భాగంగా సమీప పొలాల్లో తిరుగుతుండగా మృతదేహం నీటి పై తేలడం చూసి గ్రామస్తులకు సమాచారం అందజేశారు. ఈ మేరకు చీపురుపల్లి ఎస్ఐ ఎల్ దామోదర్ రావు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా నందెన్న సంబరాలు



**బొబ్బిలి, అక్టోబర్ 10: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణం చిక్కాల రెల్లివీధిలో నందెన్న సంబరాల్లో భాగంగా శుక్రవారం సామూహికంగా మహాదేవునికి రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మరియు వారి పిల్లలు భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ వస్త్రాలంకరణతో పూజలు చేశారు. సమరసతసేవాఫౌండేషన్ డివిజన్ స్థాయి ధర్మప్రచారకులు ధూపంవాసు అభిషేకం యొక్క వృత్తాంతాన్ని వివరించారు. బంగారు చిన్నికృష్ణ మరియు వారి కుటుంబ సభ్యులు అధికంగా పాల్గొన్నారు.

## బాడంగిలో ఘనంగా ప్రపంచ బాలిక దినోత్సవం వేడుకలు



**బాడంగి, అక్టోబర్ 10 (మేజర్ న్యూస్) :** ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం బాడంగి మండలంలోని ప్రభుత్వ హైస్కూల్, కేజీబీవీ మరియు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలను సీడీపీఓ శ్రీమతి వరహాలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల హక్కులు, బాల్య వివాహాల నివారణ, లింగ సమానత్వం, బాలికల భద్రత, పరిశుభ్రత వంటి అంశాలపై విద్యార్థులకు ఆమె అవగాహన కల్పించారు. విద్యార్థులు సక్రియంగా పాల్గొని చర్చించారు. కేజీబీవీలో వ్యాసరచన పోటీలు, హైస్కూల్‌లో వక్తృత్వ పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. బాలికల శ్రేయస్సు, విద్య, సమాన అవకాశాలపై సమాజంలో చైతన్యం పెంపొందించుకోవాలని సీడీపీఓ వరహాలమ్మ పిలుపునిచ్చారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ పిఓ 2 డి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో దీనిపై ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సూపర్వైజర్లు వైవి నాగమణి ఎస్.కె గౌరమ్మ శ్రీదేవి జూనియర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ పిఓ2 డి.సూర్యనారాయణ కేజీబీవీ ప్రిన్సిపాల్ జి హరిత తదితరులు పాల్గొన్నారు.

## తూటి కాడ కషాయంతో దోమపోటు నివారణ



**బాడంగి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** మండలంలోని ముగడ యూనిట్ పరిధి లో భీమవరం గ్రామంలో రైతు టి. సత్యారావు వరి పంట పొలాల్లో దోమపోటు కనిపించడంతో, దానికి నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎం.ఏ.ఓ జి.సూర్యప్రకాశ్, ఆధ్వర్యంలో ఎన్ఎఫ్ఏ రమేష్, ఎం.టి తులసి సమక్షంలో తూటి కాడ కషాయం తయారు చేయడం జరిగింది. ఈ కషాయం తయారీలో 10 కిలోల తూటాకు 15 లీటర్ల నీరు కలిపి ఐదు పొంగులు వచ్చే వరకు మరిగించాలి. సిద్ధమైన ద్రావణాన్ని ఒక ఎకరాకు 10 ట్యాంకులు పిచికారీ చేయాలి. ఈ కషాయంతో దోమపోటు పూర్తిగా నివారణ అవుతుందని ఎంఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్-1 వై.ఈశ్వరరావు, ఐసీఆర్పి టీ. కుమారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పాఠశాలలో, ఉపాధ్యాయులు
# అన్ని బోధనేతర కార్యక్రమాలు బహిష్కరణ

**– ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాలు పిలుపు**

**బొబ్బిలి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వం పిలుపు మేరకు ఈ నెల 7న విజయవాడలో జరిగిన ధర్నా కార్యక్రమవంలో ఉపాధ్యాయుల, విద్యార్థులు హాజరు తప్ప,పాఠ శాలలో అన్ని,బోధనేతర కార్యక్రమాలు బహిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర నాయకులు పిలుపు ఇచ్చి నందున,నేటి నుండి(10వ తేదీ) జిల్లాలో గల అన్ని పాఠ శాలలోని,విద్యార్థుల,ఉపాధ్యాయులు,హాజరు తప్ప, అన్ని బోధనేతర కార్య క్రమాలు బహిష్కరిస్తున్నట్లు ఎస్టియు జిల్లా అధ్యక్షులు జిల్లా నాయికలు కె.జోగారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మితి మీరిన బోధనేతర కార్యక్రమాలు వలన, ఉపాధ్యాయులుకు బోధనా సమయం హరించికి పోతున్నదని,భోధన పై ఆసక్తి తగ్గు తుందని,పలుమార్లు ప్రభుత్వాలకు,విన్న వించి కున్నను,అసలు పట్టించి కో నందున,బహిష్కరణ నిర్ణయం తీసి కోవడం జరిగింది.ఈ కార్య క్రమంలో మండల నాయికలు వి.రాజేష్,వై.పైడి రాజు, ఆర్.పోలి నాయుడు నాయుడు, సి.హెచ్.సూర్య నారాయణలు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు వరం



**బాడంగి, అక్టోబర్ 10 (మేజర్ న్యూస్) :** జీఎస్టీ (వస్తు సేవల పన్ను) తగ్గింపుతో సామాన్యులు, మధ్యతరగతి వర్గాలకు నిజమైన వరమని ఎంపీడీవో ఎస్.రామకృష్ణ పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు ధరలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో మండల పరిషత్ కార్యాలయ ఆవరణ నుంచి శుక్రవారం మెయిన్ రోడ్ మీద గా బారీ ర్యాలీ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు షాప్ లో ప్రజలు కు ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ"జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు ఇప్పుడు తక్కువ ధరల్లో నిత్యవసరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు సులభంగా కొనుగోలు చేయగలుగుతున్నారు," అన్నారు.అలాగే ప్రభుత్వం సూచనల మేరకు ప్రజల్లో జీఎస్టీ అవగాహన పెంచేందుకు ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు మాట్లాడుతూ"గతంలో అధిక జీఎస్టీ కారణంగా ద్విచక్ర వాహనాల అమ్మకాలు తగ్గిపోయాయి. ఇప్పుడు పన్ను తగ్గడంతో కొనుగోలు భారీగా పెరిగింది," అని వివరించారు. వాటితో పాటు కూలర్లు, కంప్యూటర్లు, ఫ్రిడ్జ్‌లు వంటి వస్తువులధరలు కూడా కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో ధరలన్నీ తగ్గాయని సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉన్నాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గ్రామ సర్పంచ్ కండి రమేష్, అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడిని ఖండించిన సిపిఎం పార్టీ




**లక్కవరపుకోట అక్టోబర్ 10 మేజర్ న్యూస్) :** దేశ రాజధాని ఢిల్లీలోని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై మతోన్మాద శక్తులు అండతో జరిగిన దాడిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం పార్టీ నాయకులు గాడి అప్పారావు అన్నారు శుక్రవారం ఎల్ కోట మండల కేంద్రం లోని గాంధీ విగ్రహం వద్ద వారు దాడి ని ఖండిస్తూ నిరసన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గాడి అప్పారావు మాట్లాడుతు దేశం లోని అర్ ఎస్ ఎస్ బి జెపి పార్టీలు మతోన్మాధ ద్రుష్టి తో వ్యవహారిస్తూ ఇలాంటి దాడులకు ప్రోత్సాహం అందిస్తున్న కారణం వలన దేశ ప్రధాన న్యాయమూర్తిపై ఇంత ధైర్యంగా దాడికి ఒడి గట్టారు అని ఇది ప్రజాస్వామ్యం పైన భరత రాజ్యాంగం పైన జరిగిన దాడి గా పరిగనించి ప్రజలు దీనిని ఖండించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో మండల సిఐటియూ నాయకులు తరిని వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరు వారి భూములు అ"మ్మేశారు"

**– భోగాపురం రెవిన్యూ కార్యాలయంలో కాళ్ల బేరాలు.. – గేటు బయటే గజానికో రేటు.. – రెవిన్యూ అధికారుల తీరుపై మండిపాటు..**





**భోగాపురం, అక్టోబర్ 10: మేజర్ న్యూస్ :** సొమ్మొకరిది సోకొకరిదిలా భోగాపురం లో పేరుగాంచిన కొమ్మూరు అప్పుడుదొర గారి భూములు అన్యాక్రాంతవుతున్నాయి. భూ రికార్డుల్లో మాత్రం దొరగారి పేరు అక్షరాలా కనిపిస్తున్నా ఆ భూములన్ని గెద్దల్లా వాలి కొందరు కళ్లెదుటే తన్నుకెళ్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రావడంతో సెంటు భూమి కూడా లక్షల్లో పలకడం అందరికీ తెలిసిందే. ఇదే అదును చూసి కొందరు జిరాయితి భూములు నైనా సరే రాత్రికి రాత్రే పేర్లు మార్చి పక్కోడికి అమ్మే పరిస్థితికి వచ్చింది. వివరాల్లోకి వస్తే భోగాపురం తూర్పు ఖండానికి సంబంధించి 280–1 సర్వే నంబరు ఎఫ్‌సిఓలో కొమ్మూరు అప్పలస్వామి పేరు మీద ఉంది. గత కొన్నేళ్లుగా ఈ సర్వే నంబర్ లో ఉన్న 3.54 ఎకరాల భూమిని ముగ్గురు రైతులు సాగు చేసుకుంటు వారి అనుభవంలో ఉందన్న వాదన వినిపిస్తోంది. దీంట్లో కొయ్య సూరప్పయ్య, మునకల రమణ, కొయ్య అప్పలనరసమ్మ వీరు భూమిని సాగు చేసుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. అయితే కొయ్య సూరప్పయ్య, కొయ్య రమణ పేర్లు మీదకి ఆన్లైన్ చేసి మరో వ్యక్తి అప్పలనరసమ్మ పేరును పక్కన పెట్టారు. అయితే ఈ భూములకు సంబంధించి హక్కుదారులు ఎవరు, అనుభవదారులు ఎవరనే సమాచారం లేకుండా ఫీల్డ్ విజిట్ చేయకుండా రెవెన్యూ కార్యాలయంలో లంచాల ముసుగులో ఆన్లైన్ చేయడంపై ఒక్క సారిగా ఉలిక్కిపడింది. ఎవరెవరికి ఎంత అందిందనే విషయాన్ని గోప్యంగా ఉంచి చల్లగా సరి పెట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. విషయం బయటికి పొక్కడంతో ఎవరికి వారు యమునా తీరులా ప్రవర్తిస్తూ కాళ్ల బేరానికి రావడం విశేషం. ఈ తంతులో కూటమి కార్యకర్తల చేతులు ఉన్నట్లు సమాచారం. అయితే ఈ కథంతా సుఖాంతం చేసేలా అధికారుల నుంచి నాయకులు వరకు ఆన్లైన్ అయిన వ్యక్తులు రూ.20 లక్షలు ఇచ్చినట్లు బోగట్ట. ఇప్పటికే కొమ్మూరు వారసత్వ భూములపై కొందరు దౌర్జన్యానికి ఎగబడి.. మరికొందరు పక్కనున్న బల్లెపు పోటులా.. మరికొందరు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కొమ్మూరు వారి భూములన్నీ అమ్మేస్తున్నారనే వాదనలు బయటకు కోకొల్లాలుగా వినిపిస్తున్నాయి. ఇక వారి భూముల రక్షణకు భవిష్యత్తు చర్యలపై తీసుకుంటున్న నిర్ణయంపై చూడాల్సిందే.

# సుజలధార ప్రాజెక్టు అధికారులపై ప్రజా ప్రతినిధుల ఆగ్రహం

**– మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో వాడివేడిగా చర్చ**



**చీపురుపల్లి అక్టోబర్ 10 మేజర్ న్యూస్ :** మండల ప్రజల త్రాగునీటి కష్టాలుపై ప్రజాప్రతినిధుల ఫిర్యాదులు కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటు సుజుల ధార ప్రాజెక్టు అధికారుల పై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సర్పంచులు ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు ప్రాజెక్ట్ అధికారుల పనితీరుపై నిరసన వ్యక్తం చేశారు.

గడిచిన ఐదు సర్వసభ్య సమావేశాల్లో కూడా ప్రాజెక్ట్ అధికారులు పనితీరుపై ప్రజాప్రతినిధులు మొరపెట్టుకున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమంటూ మండలంలోని గొల్లల ములగాం, ఇటకర్లపల్లి, మెట్టపల్లి తదితర పంచాయతీల ఎంపీటీసీలు, సర్పంచులు అధికారుల పనితీరును ఎండగట్టారు. మండలంలో రహదారులు భవనాల శాఖ, విద్యుత్ శాఖ, తదితర శాఖల పనితీరు అద్వానంగా ఉన్నప్పటికీ కనీస చర్య ఎందుకు చేపట్టడం లేదంటూ ప్రశ్నించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి రైతులు ఎదుర్కొన్న ఎరువుల కష్టాలను కూడా కనీసం పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. మండలం గొల్లలములగాంలో అధికార పార్టీ కార్యకర్త డీలర్ గా వ్యవహరిస్తూ వైసిపి పార్టీకి చెందిన సుమారు 30 మందికి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా వారు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఈ విషయమై ఫిర్యాదు చేస్తున్నప్పటికీ కనీస చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కరిమజ్జి రమణమ్మ, జడ్పిటిసి వలిరెడ్డి శిరీష, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, ఎంపీడీవో ఇప్పలవలస సురేష్, తహసిల్దార్ ధర్మరాజు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ సెమినార్‌లో గౌరినాయుడుకు అరుదైన గౌరవం

**– ప్రమాణ పత్రంతో సత్కరించిన రైటర్స్ అకాడమీ చైర్మన్ రమణమూర్తి**



**లక్క వరపు కోట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ :** భారత్ రైటర్స్ అండ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సౌజన్యంతో విశాఖపట్నం సెయింట్ జోసెఫ్ ప్రభుత్వ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 8 ,9 తేదీలలో నిర్వహించిన జాతీయ సదస్సులో రాచ కొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కన్వీనర్, పిఠాపురం రాజా కళాశాల అధ్యాపకుడు, ఆంధ్రప్రదేశ్ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ లీడర్, గ్రంథాలయ సేవా సంస్థ కన్వీనర్ కిత్తన్నపేట యువ సాహితీవేత్త డాక్టర్ కిలారి గౌరీ నాయుడు అతిథిగా పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో "స్వాతంత్ర్య అనంతర మహిళా రచయితల సాహిత్య కృషి" అనే అంశంపై అతిథి ప్రసంగం చేసి పత్ర సమర్పణ చేశారు. మహిళా రచయితల రచనల వైశిష్యం, రచన శైలి, సాహిత్య ప్రక్రియల వైభవం వంటి అంశాలపై ప్రసంగించారు. గురువారం సాయంత్రం నిర్వహించిన ముగింపు సభలో రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి రమణమూర్తి, నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య బాల మోహన్ దాస్ ,ఆంధ్ర విశ్వ కళాపరిషత్ హిందీ విభాగాధిపతి సత్యనారాయణ, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షై జీ,సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ పీకే జయలక్ష్మి, ద్వితీయ భాషల శాఖ అధ్యక్షులు డాక్టర్ నిర్మల తదితరులు గౌరీనాయుని ప్రత్యేకంగా అభినందించి ప్రమాణ పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా గౌరీ కథ నాయుడు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ఆంధ్ర పునర్వికాస పితామహుడు కందుకూరి వీరేశలింగం, నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు, సంఘసంస్కర్త, ప్రగతిశీల సాహితీవేత్త గుడిపాటి వెంకటాచలం వంటి గొప్ప రచయితలు మహిళా అభ్యుదయాన్ని, మహిళల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి శక్తివంతమైన చైతన్య రచనలు చేశారని గౌరీ నాయుడు పేర్కొన్నారు. ఇప్పటివరకు వివిధ విశ్వవిద్యాలయాల్లో, కళాశాలలో నిర్వహించిన నలబై జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పత్ర సమర్పణ చేసినట్లు గౌరీ నాయుడు తెలిపారు. జాతీయ సదస్సులో గౌరీ నాయుడు కి ప్రత్యేక గుర్తింపు రావడం పట్ల సాహితీ ప్రముఖులు, కవులు, కళాకారులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాహితీ సంస్థల కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలు పోటీలు

**ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి వెల్లడి**

**నాగూరు జడ్పీహైస్కూల్లో విద్యార్థులకు ఆటలు పోటీలు**



**గరుగుబిల్లి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్** : కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన మరియు ఆటల పోటీలను శుక్రవారం నిర్వ హించారు. ఈసందర్భంగా కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రావివలస సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మీ మాట్లాడుతూ కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 మరియు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వ్యాస రచన పోటీలతో పాటు ఆటల పోటీలను నిర్వ హించడం జరిగిందన్నారు. రక్తహీనత నివారణే ధ్యేయంగా కిషోర్ బాలికలకు అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికాహార మును అంద జేయడం జరుగుతుందన్నారు.11 నుంచి 18 సంవత్సరాల లోపు బాలికలకు విద్య,ఆరోగ్యము, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచ డమే ఈకార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని సూపర్వైజర్ లక్ష్మీ పేర్కొన్నారు.అదే విధంగా కిశోరీ వికాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కె.అచ్చియమ్మ,పి పద్మావతి, వి.పాప, ఆర్.పద్మావతి అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ బాబూ రావు మృతి

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డీఎస్పి, సిఐ, ఎస్ఐలు రాంబాబు, ప్రసాద్ రావు అమ్మన్న రావు ప్రయాగమూర్తి**



**సీతంపేట అక్టోబర్ 10మేజర్ న్యూస్** : సీతంపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పాడి బాబురావు శుక్రవారం తుది శ్వాస విడిచారు. గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడు తున్న బాబూరావు పాలకొండ పట్టణం నక్కలపేట గృహంలో నేడు తుది శ్వాస విడిచచారు. బాబూరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పాలకొండ డిఎస్పి రాంబాబు సీఐ ప్రసాదరావు సబ్ ఇన్స్పెక్టర్లు అమ్మజీరావు ప్రయోగమూర్తి ఇంటిలిజెన్స్ స్పెషల్ బ్రాంచ్ సహచర తోటి సిబ్బంది మరియు స్నేహితులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా విద్యనభ్యసించాలి

**– రామభద్రపురం పాఠశాల హెచ్ఎం వంగపండు గోపాలనాయుడు**



**రామభద్రపురం, అక్టోబరు 10 (మేజర్ న్యూస్)** : విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసించాలని స్థానిక జిల్లాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంగపండు గోపాలనాయుడు సూచించారు. మండల కేంద్రంలోని చొక్కాపువిధి, కనిమెరక వీధి, పూడివిధుల్లో శుక్రవారం రాత్రి విద్యార్థుల ఇంటికి వెళ్లి వారు ఎలా చదువుతున్నది పరిశీలించి తల్లిదండ్రులతో కూడి మాట్లాడారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే క్రమశిక్షణతో ఏకాగ్రతతో చదవాలని అన్నారు. పాఠశాలల చెప్పిన బోధనతోపాటు ఇంటి వద్ద కూడా ఎక్కువ సమయం కేటాయించి చదవాలని సూచించారు. అలాగే విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది తల్లిదండ్రులు గమనించాలని కోరారు. హోంవర్కులు ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని అన్నారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా తనవద్దకు రావాలని, జిల్లాలోనే రామభద్రపురం పాఠశాలను ఫలితాల్లో ముందుంచడానికి అందరూ సహకారం అందివ్వాలని కోరారు.

# ఆర్ఎంపిలకు జనరల్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సు




**పాలకొండ, మేజర్ న్యూస్** : జాతీయ గ్రామీణ వైద్య సంక్షేమ సంఘం పాలకొండ డివిజన్ ఆధ్వర్యంలో ఒక్క ప్రైవేట్ కళ్యాణ మండపంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్& రీసేర్చ్ ఇనిస్టిట్యూట్ విశాఖపట్నం సహకారంతో జనరల్ క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ సత్య విజయ్ (సర్జికల్ ఆంకాలజిస్ట్ మరియు రోబోటిక్ సర్జన్) క్యాన్సర్ గుర్తించటం ఎలా క్షుణ్ణంగా వివరించి ఏఏ స్టేజీలో ఉందో గుర్తించటానికి కొన్ని పరీక్షలు ద్వారా తెలుస్తుందని వివరించారు. ఆ స్టేజిని బట్టి ఎలాంటి వైద్యం చేయాలో గ్రామీణ వైద్యులు (ఆర్.ఎం.పీ, పి.ఎం.పి) లకు క్షుణ్ణంగా తెలియజేశారు. డాక్టర్ పి.సతీష్ కుమార్ (ఆర్థోపెడిక్) మాట్లాడుతూ క్యాన్సర్ గుర్తింపు, కీళ్ల వెన్నుపూస నొప్పులు ఎముకలు విరిగిన గుర్తించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్ కి పంపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి జాతీయ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పాలవలస రామినాయుడు, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ పిఆర్ఓ లక్ష్మణరావు, కొత్తూరు డివిజన్ అధ్యక్షులు దారపు బాలరాజు, పాలకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దండా గణపతి, వండాన కూర్మారావు, దుప్పాడ ఈశ్వరుడు, ద్వారపూడి అప్పలనాయుడు, పీతల సింహాచలం, సుగంధం సంగీతరావు, అల్లిన కైలాసరావ, కమిటీ సభ్యులు, గ్రామీణ వైద్యులు, ఒరిస్సా నుంచి భోగా పరపు వెంకట్రావు, సుమారు 50 మంది గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు సహకారంతో గర్భిణీలకు అన్నప్రసాద వితరణ

**భోజనాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన శ్రీహరిరావు, ఇంద్రాణి దంపతులు – శ్రీషిరిడిసాయి దేవసంస్థానం ఆధ్వర్యంలో కార్యక్రమం**



**గరుగుబిల్లి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్** : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతినెల తనిఖీలు నిమిత్తం ఆయా గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు బురద వెంకటాపురం (బివిపురం)గ్రామానికి చెందిన బొత్స శ్రీహరిరావు ,ఇంద్రాణి దంపతులు సహకారంతో శనివారం అన్న ప్రసాదమును ఏర్పాటు చేశారు.పి ఎంఎస్ఎంఎ పథకం కింద ప్రతినెల మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి తనిఖీలు నిమిత్తం ఆశ వర్కర్లు, గర్భిణీలను తీసుకు వస్తుంటారు.

తనిఖీలు నిమిత్తం వచ్చిన గర్భిణీలు తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సుమారు మధ్యాహ్నం మూడు గంటలు అవుతోంది.ఈ విషయం తెలుసుకున్న మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామానికి చెందిన బొత్స శివు న్నాయుడు, గౌరమ్మ మరియు బొత్స శ్రీహరి రావు,ఇంద్రాణి దంపతులు ఆయా గ్రామాలనుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే గర్భిణీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. ఈమేరకు మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయి దేవసంస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తనిఖీలు నిమిత్తం పలు గ్రామాల నుంచి వస్తు న్న గర్భిణీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించేందుకు దాత బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంప తులు ముందుకు రావడం అభినంద నీయమని వైద్య సిబ్బంది పేర్కొన్నారు.అదే విధంగా దాత బొత్స శ్రీహరి రావు,ఇంద్రాణి దంపతుల సహకారంతో శ్రీషిరిడి సాయిదేవ సంస్థానం ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించడం పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎన్ జగదీశ్వరి, చింతాడ ఉదయకుమారి అభినందనలు తెలియజేశారు.

# సూపర్ జిఎస్‌టి... సూపర్ సేవింగ్స్‌పై పోస్టర్ల ఆవిష్కరణ

**జిఎస్‌టితో కలిగే లబ్దిని ప్రజలకు వివరించిన మండల పరిషత్ ఏవో సిహెచ్‌వికే వెంకటరావు**



**సీతానగరం, అక్టోబర్10, మేజర్ న్యూస్** : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తు సేవల పన్ను (జి ఎస్ టి) తగ్గింపుపై మండల గ్రామ పంచాయతీల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతోందని మండల పరిషత్ ఏవో సిహెచ్ వి కే వెంకటరావు అన్నారు.మండల పరిధిలోని సీతానగరంలో సూపర్ జీఎస్ టి...సూపర్ సేవింగ్స్ కు సంబంధించిన పోస్టర్ లను ఆయన ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అదేవిధంగా జిఎస్‌టి తగ్గింపుపై ప్రతీ కుటుంబానికి కలిగే లబ్దిపై ప్రజలకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 19వ తేదీ వరకు మండలంలో సూపర్ జీఎస్టీ...సూపర్ సేవింగ్స్ పేరుతో విస్తృత స్థాయిలో అవగాహన సద స్సులు నిర్వహించడం జరుగు తుందని వెల్లడించారు. అవగాహన సదస్సులను పగడ్బందీగా నిర్వ హించేందుకు ప్రత్యేకంగా నియమిం చిన మండల స్థాయి అధికారులు కార్య క్రమం విజయవంతంకు తగు చర్య లు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు.

జీఎస్‌టి 2.0 కింద ప్రజలకు కలిగే ప్రయోజనాల అవగాహన కార్యక్ర మాల నిర్వహణపై ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకులపై జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఏమేర లబ్ది చేకూరనుందో ప్రతీ కుటుంబానికి తెలియజేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికీ సంక్షేమ ఫలాలు పేరుతో నిత్యావసర సరుకులు, మందులు, విద్య, స్టేషనరి, వస్త్రాలు, క్రీడా సామాగ్రి, రవాణా కొనుగోళ్ల ద్వారా కలిగే లబ్దిని గ్రామస్థాయిలో ఎస్.హెచ్.జి మహిళలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితర అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు.16న రవాణా, లాజిస్టిక్స్ రంగంలో కలిగే లబ్దిని కంపెనీల ద్వారా చిన్న వాహనాలతో ర్యాలీలు, వీధుల్లో సభలు ఏర్పాటుచేయాలని అవకాశం మేరకు మండల స్థాయిలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మమ్ముల సోమేశ్వరరావు . గ్రామ పెద్దలు గరికయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు

## ఏ ఒక్క ప్రత్తి రైతూ నష్టపోకుండా చూడాలి : జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్

**విజయనగరం, అక్టోబర్10, మేజర్ న్యూస్** : ఏ ఒక్క ప్రత్తి రైతు నష్టపోకుండా చూడాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాదవన్ ఆదేశించారు. ప్రత్తి కొనుగోళ్లపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జేసీ చాంబర్ లో శుక్రవారం జరిగింది . ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రతి రైతు నష్టపోకుండా గిట్టుబాటుధరను అందించేలా చూడాలని ఆదేశించారు. ప్రతి ప్రత్తి రైతు ఈక్రాప్ కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం పత్తికి మద్దతుధర క్వింటా రూ. 8,110గా నిర్ణయించిందని, ఈ విషయాన్ని సేవ కేంద్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని వ్యవసాయశాఖను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రత్తి పంటను క్వింటా ఒక్కింటికి రూ.8,110 చొప్పున కొనుగోలు చేయడానికి, త్వరలోనే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాటన్ కార్పొరేషన్ రూపొందించిన 'కాపాస్ కిసాన్' మొబైల్ యాప్ ను రైతులు ముందుగా డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఎమ్మెల్యే విజయచంద్ర తెలిపారు. పార్వతీపురం పట్టణంలోని శుభమస్తు కల్యాణ మండపంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, క్రీడ మైదానం డెవలప్మెంట్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలియజేశారు. కూ టమి ప్రభుత్వం ప్రతి ఒక్కరూ తమ సొంత కాళ్లపై నిలబడేలా పరిశ్రమల స్థాపన, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల తయారు, సంఘాలకు ఆర్థిక పరిపుష్టి తదితరాంశాలకు ప్రాధానిధిస్తుందని నియోజకవర్గంలోనూ వాటి ఫలాలు అందేలా ప్రభుత్వం సహకారంతో అడుగులు వేస్తున్నామన్నారు. జిల్లాకు విశ్వవిద్యాలయం అవసరాన్ని మంత్రి లోకేష్ గారిదృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అని ఎమ్మెల్యే తెలిపారు. అందుకు తగ్గ విధంగా విద్యార్థులు సంఖ్య ఇతర అంశాలు ఉండాల్సిన అవసరం ఉందని మంత్రిగారి వివరించారని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామీణ, అంతర్ జిల్లా రహదారుల అభివృద్ధికి ప్రత్యక్షత చూపుతున్నామని ఎక్కడెక్కడ అభివృద్ధి చేయాలో ప్రణాళికలు సంబంధిత మినిస్టర్, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వివరించారు. మండలం లో పెదబొండపల్లి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటు కు చర్యలు చెప్పడతామన్నారు. జిల్లా కేంద్రంలో వైద్యాభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలియజేశారు డంపింగ్ యార్డ్ మార్పు చేసి తీరుతామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఏమేం చేయాలో ఆలోచించేసినట్లు తెలియజేశారు. అన్నింటినీ దశలవారీగా అమల య్యేలా ప్రభుత్వ పెద్ద సహకారంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పట్నంలో ఇప్పటికే పలువురు వ్యాపార ప్రముఖులను కలిసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వ్యాప్తంగా తయారుచేసి నియోజకవర్గం లో యువత కు ఉద్యోగ అవకాశాలు ఉండేలా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజవర్గ ప్రజలు, పెద్దలు అన్ని వర్గాల ఆశీస్సులతో ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి అజెండాగాముందుకు వెళ్తున్నామన్నారు.

# విజయవంతమైన ఉచిత నేత్ర వైద్య శిబిరం

**– తోటపల్లి,గిజబలో వైద్య శిబిరం నిర్వహణ – సర్పంచులు సింహాచలమమ్మ, భాగ్యలక్ష్మి – తనిఖీలు నిర్వహించిన పుష్పగిరి కంటి వైద్యులు**





**గరుగుబిల్లి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తోట పల్లి,గిజబ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంత మైంది.గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ఆవాల సింహాచలమమ్మ ,మండల భాగ్య లక్ష్మిల ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ పార్వతీపురం మన్యం జిల్లా మరియు విజయన గరం శ్రీవెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరమును నిర్వహిం చారు.ఉచిత నేత్ర వైద్య శిబిరంలో విజయనగరం శ్రీవెంకటేశ్వర పుష్ప గిరి కంటి ఆసుపత్రికి చెందిన కంటి వైద్య నిపుణులు డాక్టర్ నిఖిల్ పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహించ డం జరిగింది.అదే విధముగా ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్ లకు గుర్తించిన మేరకు విజయన గరం శ్రీవెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్‌లు నిమిత్తం బస్సులో తీసుకువెళ్లారు.ఉచిత నేత్ర వైద్య శిబిరములో తోటపల్లి, నంది వానివలస, ఖడ్గవలస సంతోష పురం, గౌరీపురం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసు కోవడం జరిగిందని తోటపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఆవాల రామకృష్ణ, గిజబ గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మండల శంకరరావులు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహణ అనంతరం శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి ఏరియా మేనేజర్ ఏఎం భీమశంకరరావును తోటపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఆవాల రామకృష్ణ తదితరులు శాలు వ కప్పి ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ

**గోపాలపురం అడ్డాపుసీల గ్రామాల నుంచి కోటి సంతకాల ప్రజా ఉద్యమం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు**



**పార్వతీపురం, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గం గోపాలపురం గ్రామము, అడ్డాపుసీల గ్రామాల నుండి రచ్చబండ కార్యక్రమం ద్వారా కోటి సంతకాల సేకరణ పార్టీ కమిటీల ఏర్పాటు మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు కార్యక్రమం ప్రారంభించారు.గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం ద్వారా పార్టీ అనుబంధ విభాగాల కమిటీలు నియామకం, గ్రామ వార్డు స్థాయిలో పార్టీ బలోపేతం చేసే కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు శ్రీకారం చేపట్టారు.పార్వతీపురం రూరల్: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో సుమారు 600 కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయడానికి నిరసిస్తూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణలో భాగంగా పార్వతీపురం నియోజకవర్గం నుంచి 50 వేల సంతకాలు సేకరణ కార్యక్రమం ఈరోజు ముందుగా గోపాలపురం మరియు అడ్డాపుసీల గ్రామాల నుండి రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రారంభించడం జరుగుతుంది అని కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆయా గ్రామాల ప్రజలకు తెలియచేస్తూ వారి మద్దతు కోరడం జరిగినది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత సూపర్ సిక్స్ హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయకుండా అరకొర పథకాలు అందించి రాష్ట్ర ప్రజలను నిలువ మోసం చేస్తూ తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న విషయం ఇప్పటికే ప్రజలు గ్రహించారు అని తెలిపారు.ప్రభుత్వ వైద్య, విద్యలను రాష్ట్ర పేద ప్రజలకు దూరం చేయాలని, వారి బ్రతుకులతో చెలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వం ఆలోచన మారేలా రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ఆధ్వర్యంలో ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని అందులో బాగంగా ఈరోజు అక్టోబర్ 10 నుంచి నవంబర్ 22 వరకు రచ్చబండ సంతకాల సేకరణ చేశారు.ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచులు పెండా స్రవంతి రమణ, రామోలు పోలమ్మ రామకృష్ణ, సుర్ల కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, అధికారి ప్రతినిధి మువ్వల సత్యం నాయుడు, వైఎంపీపీ బంకురి రవికుమార్, జడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది స్మార్ట్ ప్రభుత్వం..

**– శాసనసభ్యులు బోనెల విజయచంద్ర**





**పార్వతీపురం, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం స్మార్ట్ గా ఆలోచించి పనులు కూడా స్మార్ట్ గానే ఉన్నాయని, అందుకే మీకిచ్చే పథకాలు కూడా స్మార్ట్ గానే ఉన్నాయని శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర తెలిపారు. పార్వతీపురం నియోజకవర్గానికి సంబంధించి క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. స్మార్టెస్ట్ ఆంధ్రప్రదేశ్ కి ఒక స్మార్టెస్ట్ ఆలోచనలు ఉండే విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు అని, ఆ విజన్ ను ముందుకు తీసుకెళ్తున్న డిప్యూటీ సీఎం, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఉద్దేశం ఒకటేనన్నారు. ఈ రాష్ట్రాన్ని దేశంలో కల్లా ఒక అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తున్నారుని తెలిపారు. అందులో భాగంగానే ప్రతి స్మార్ట్ మూవ్స్ అనే విషయాన్ని గుర్తు చేస్తూ, ఈరోజు మన జిల్లాలో దాదాపుగా 2,73,000 మంది స్మార్ట్ కార్డులు తీసుకుంటున్నారని అన్నారు. పార్వతీపురం జిల్లా కేంద్రంలో దాదాపుగా 67 వేల మంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. ఈ స్మార్ట్ కార్డుతో మొత్తంగా అరికట్టే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. గిరిజన శివారు ప్రాంతాల్లో రేషన్ షాప్ కి వెళ్లడానికి దాదాపుగా ఐదు, ఆరు కిలోమీటర్లు దూరం వెళ్లాల్సి ఉంటుందని, అటువంటి వారి ఇళ్లకు ఇవ్వడానికి ఆలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రజల కోసమేనని, ఒక మంచి పాలన అందించాలని నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రిని మనమందరం అభినందించాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మన జిల్లా లాంటి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాలు ఎక్కువగా మైగ్రేషన్‌కు వెళ్తుంటారని, వాళ్ళు రేషన్ కోసమే అదే పనిగా ఒకటో తారీఖునో రెండో తారీఖునో రావాల్సి వస్తుండేదని అన్నారు. ఇది కూడా ప్రజలకి ఇబ్బంది కలిగించకూడదని కూటమి ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ స్మార్ట్ కార్డును అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. దీన్ని గుర్తింపు కార్డుగా వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, కొప్పుల వెలమ డైరక్టర్ జి.వెంకటనాయుడు, తహసీల్దార్ సురేష్, డి.ఎస్.ఓ బాలసరస్వతి, ఎ.ఎస్.ఓ ప్రదీప్ చంద్ర, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రామభద్రపురం విద్యార్థి ప్రతిభ.. రన్నింగ్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**రామభద్రపురం, అక్టోబరు 10 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఒమ్మి మణికంఠ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ బి.శ్రీదేవి తెలిపారు. ఇటీవల విజయనగరం విజ్జి స్టేడియంలో జరిగిన 200 మీటర్ల పరుగుపందెంలో ఇతను అద్భుతంగా ప్రదర్శన ఇవ్వడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. బాలుడు రామభద్రపుం పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. గతంలో కూడా ఈ బాలుడు అథ్లెటిక్స్లో మంచి ప్రతిభ కనబరిచాడు. విద్యార్థి ఎంపికపట్ల ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయులు వంగపండు గోపాలనాయుడు, పిఈటీ బెవర రామారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## రాజా కళాశాలలో "అంతరిక్ష వారోత్సవాలు"(స్పేస్ వీక్ 2025) ముగింపు వేడుకలు

– పాల్గొన్న మాజీ మంత్రి, రాజా కళాశాల చైర్మన్ సుజయ్ నాయన







**బొబ్బిలి, అక్టోబర్ 10: మేజర్ న్యూస్ :** బొబ్బిలి రాజా కళాశాలలో గత మూడు (8,9,10) రోజులుగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను కళాశాల సహాయ కార్యదర్శి శ్రీ రావు బద్రి, కళాశాల ప్రిన్సిపల్, శ్రీ సి. హెచ్. వీరేందర్ కుమార్, ప్రపంచ అంతరిక్ష కమిటీ చైర్మన్, టి. హరికృష్ణ, కార్యదర్శి, ఇ. ప్రదీప్ నాయుడు వారి ఆధ్వర్యంలో అంతరిక్ష వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అంతరిక్ష వారోత్సవాల ముగింపు సందర్భంగా ముఖ్య అతిథులుగా, షార్ నుంచి మూడవ లాంచ్ ప్యాడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, శ్రీ పి. శ్రీనివాసరావు, రాజా కళాశాల చైర్మన్, మాజీ మంత్రివర్యులు, అటవీశాఖ కార్పొరేషన్ మరియు రాజా కళాశాల చైర్మన్ శ్రీ రావు వెంకట సుజయ కృష్ణ రంగారావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అంతరిక్ష అనుభవాలను తెలియజేసే విధంగా ఈ మూడు రోజులు బొబ్బిలి రాజా కళాశాలలో నిర్వహించిన వివిధ అంతరిక్ష, ప్రాజెక్టులలో వివిధ పాఠశాలల నుండి, కళాశాల నుండి ఎంతోమంది విద్యార్థులు హాజరై వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రజలకు తెలియజేసే విధంగా సైన్స్ ఎగ్జిబిషన్, అంతరిక్ష ప్రవేశం, ఇస్రో వారు నిర్వహించిన ప్రయోగాత్మక ప్రాజెక్టులను విద్యార్థులు ఉపాధ్యాయులు సహాయంతో తయారుచేసి ప్రదర్శన నిర్వహించారు. ఇంతటి సృజనాత్మక కార్యక్రమాన్ని మన బొబ్బిలి లో నిర్వహించటానికి ముందుకు వచ్చిన రాజా కళాశాల యాజమాన్యానికి, కళాశాల సిబ్బందికి ఈ అంతరిక్ష వారోత్సవాల్లో పాల్గొన్న వివిధ పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు షార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి దశ కీలకం రాజా కళాశాలలో అంతరిక్ష వారోత్సవాలు(స్పేస్ వీక్) ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వీరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనధికార బాణసంచా విక్రయాలు చేపడితే చర్యలు : తాసిల్దార్ అజు రఫీ జాన్



**రామభద్రపురం, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** మండలంలో అనధికారికంగా బాణాసంచా విక్రయాలు చేపట్ట రాదని తాసిల్దార్ అజూ రఫీజాన్ స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనధికారికంగా బాణాసంచా తయారీ గాని విక్రయాలు గాని చేపట్టడం నిషేధమని అన్నారు. రామభద్రపురం తాసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు లైసెన్స్ మంజూరైన హోల్సేల్ దుకాణాలు తప్పా మిగిలిన చిన్న చిన్న దుకాణాలు రిటైల్ షాపులు ఏర్పాటు చేయరాదన్నారు.

రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తాయని చెప్పారు. అలాగే రోడ్డు ఎదురుగా ఉన్న గ్రౌండ్స్ వద్ద తాత్కాలిక బాణాసంచా రిటైల్ విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారని అన్నారు.

అక్కడ దుకాణాలు ఏర్పాటయితే వాటికి అవసరమైన తాత్కాలిక ట్రేడ్ లైసెన్సులను అధికారులు మంజూరు చేస్తారన్నారు. చిరు వ్యాపారులు తోపుడుబండ్లపై బాణాసంచా విక్రయించే వారిని ఈసారి అటువంటి వ్యాపారాలను నిషేధిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే విక్రయాలు చేపట్టాలని లేదంటే ముందుగా కొనుగోలు చేసిన బాణాసంచా డబ్బులు అన్నీ సదరు వ్యాపారులకు వృధాగా అవుతాయని ముందుగానే స్పష్టం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఎస్సై వెలమల ప్రసాద రావు ఫైర్ స్టేషన్ ఎస్ఐ రామ సూర్య నారాయణ హెచ్‌డిటి గిరిధర్ మరియు పంచాయతీ కార్యదర్శి లు వీఆర్వోలు పాల్గొన్నారు

## బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

– ఎస్ఐ వెలమల ప్రసాదరావు



**రామభద్రపురం, అక్టోబరు 10 (మేజర్ న్యూస్) :** బాణాసంచా విక్రయానికి పోలీసుల అను మతులు తప్పని సరిగా తీసుకోవా లని ఎస్ఐ వెలమల ప్రసాదరావు సూచించారు. స్థానిక పోలీసు స్టేషన్లో శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విక్రయాలు ఇళ్లల్లో పెట్టవద్దని సూచించారు. తాత్కాలిక లైసెన్సు తీసుకున్నప్పటికీ మూడు రోజుల ము oదు మాత్రమే బాణాసంచా విక్రయించాలని, అక్రమంగా బాణా సంచా తయారు చేసినా, నిల్వ ఉంచినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనిపై ఇప్పటికే మహిళా పోలీసుల ద్వారా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అలాగే గ్రామాల్లోగానీ, పట్టణాల్లో గానీ రౌడీ యాక్టివిటీస్ చేపట్టిన వారికి కఠినమైన శిక్షలు వేస్తామని తెలిపారు. అటువంటి వారిపై రౌడీషీట్లు కూడా ఓపెన్ చేస్తామని తెలిపారు. అలాగే రెచ్చగొట్టే విధంగా ఎవరూ ఫ్లెక్సీలు వేయవద్దని తెలిపారు. ఎవరు మనోభావాలు కించపరచకుండా ప్రతీ ఒక్కరూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రవర్తించాలని తెలిపారు.

### సూపర్ జి. ఎస్.టి సూపర్ సేవింగ్స్‌లో భాగంగా రెండు రోజుల పాటు


## ఎలక్ట్రానిక్ పరికరాల ఎక్సిబిషన్ నిర్వహించాలి



**విజయనగరం, అక్టోబరు 10 (మేజర్ న్యూస్) :** సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ క్యాంపెన్‌లో భాగంగా ఈ నెల 10, 11 తేదీలలో రెండు రోజుల పాటు ఎలక్ట్రానిక్ పరికరాల ఎక్సిబిషన్ కం సేల్ ప్రదర్శన లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ ఎక్సిబిషన్లను మండల స్థాయి, నియోజకవర్గం మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. శుక్రవారం కలెక్టర్ టేలికాన్ఫరెన్సు ద్వారా అధికారులతో జిఎస్టి కాంపెయిన్, రక్షిత తాగు నీటి సరఫరా, ఈ క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై మాట్లాడారు. రక్షిత తాగు నీటి సరఫరాపై పనిచేస్తున్న అన్ని స్కీంలపై ఎస్.ఓ.పిని తయారు చేసి వెంటనే సమర్పించాలని ఆర్ డబ్ల్యు ఎస్.ఈ కవితకు సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాల్లో ఎటువంటి వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రాప్ నమోదు ఈ నెల 25 లోపల పూర్తి చేయాలని, అందుకోసం వ్యవసాయ అధికారులకు మండల రెవిన్యూ అధికారులు, సర్వేయర్లు సహకరించాలని తెలిపారు. వ్యవసాయేతర, ప్రభుత్వ భూములన్నింటిని నమోదు చేయవలసి ఉందన్నారు.

## ముఖ్యమంత్రితో.. మార్క్ ఫెడ్ చైర్మన్

– అధినేత ముందు నియోజకవర్గ సమస్యలు



**భోగాపురం, అక్టోబర్ 10: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని నేరుగా కలసి నియోజకవర్గ పరిస్థితులతో పాటు పలు అంశాలను ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు వివరించారు. శుక్రవారం సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయం నందు చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులతో పాటు, రైతులకు అవసరమైన ఉత్పత్తులు, మార్క్‌ఫెడ్ కు సంబంధించిన వివిధ అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. కూటమి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని, సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిస్థితులపై కూడా మాట్లాడడం జరిగింది.

### ఓటర్ల సవరణకు వచ్చిన దరఖాస్తులు

## ఏడు రోజుల్లోగా పరిష్కారం కావాలి

– జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి




**విజయనగరం, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితాలో సవరణ కు వచ్చిన దరఖాస్తులు 7 రోజుల్లోగా పరిష్కారం కావాలని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి తెలిపారు. శుక్రవారం డి.ఆర్.ఓ ఛాంబర్ లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో క్లెయిమ్స్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి రోజు క్లెయిమ్స్ పై ఏ ఈ ఆర్ ఓ , బి.ఎల్.ఓ లతో మాట్లాడాలని, ఏ రోజు క్లెయిమ్స్ ఆ రోజే పరిష్కరిస్తే పెండింగ్ ఉండవని తెలిపారు. శుక్రవారం నాటికీ జిల్లాలో 7 రోజులు దాటిన క్లెయిమ్స్ 28 ఉన్నాయని, అందులో ఫారం–6 లు 17, ఫారం–7లు4 , ఫారం–8లు7 ఉన్నాయని, రాజాం, బొబ్బిలి, చీపురుపల్లి లో ఎటువంటి పెండింగ్ లేవని తెలిపారు. 7 రొజుల లోపల క్లెయిమ్స్ కోసం వచ్చిన దరఖాస్తులను ప్రాసెస్ చేయక పోతే సంబందిత ఈ ఆర్ ఓ నుండి వివరణ కోరాలని ఎన్నికల కమిషన్ సూచించిందని, వారి వివరణ ను ప్రతి నెల 5 వ తేదీ నాటికీ జిల్లా కలెక్టర్ నివేదిక పంపవలసి ఉంటుందని, ఎన్నికలకు సంబంధించిన పనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి పూర్తి చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో నియోజక వర్గాల ఈఆర్ఓలు డిప్యూటీ కలెక్టర్లు నూక రాజు, ప్రమీలా గాంధీ, కళావతి, ఆశయ్య, రాంమోహన్, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటనలో పోలీసుల వైఫల్యం..!!



- శరతులను అతిక్రమించిన వైసిపి శ్రేణులు
- కిందిస్థాయి పోలీస్ సిబ్బంది అనుకూలంగా వ్యవహరించినట్లు ఆరోపణలు
- నిక్కచ్చిగా పనిచేసిన సీపీపై విమర్శలు
- సిపి ఆదేశాలను ఖాతరు చేయని సిబ్బంది
- విశాఖ పోలీసుల తీరుపై సీఎం చంద్రబాబు అసహనం..!!
- హద్దు మీరిన వైసిపి క్యాడర్ పై నేడో రేపో కేసుల నమోదు..?



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కాలేజ్ పర్యటన తర్వాత జరిగిన పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీస్ అధికారులపై అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. జగన్మోహన్ రెడ్డి పర్యటనకు షరతులతో కూడిన అనుమతులు ఇచ్చిన వాస్తవంగా ఆ పర్యటనలో షరతులను పాటించకుండా జగన్ పర్యటన కొనసాగడం చర్చనీయాంశంగా మారింది. పది వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ జగన్ పర్యటన సందర్భంగా దారి పొడుగునా జగన్ వెంటే అనేక వాహనాలు వెళ్లడం జరిగింది. దీనికి తోడు హైవేలో కొనసాగుతున్న రోడ్ షోలో భారీ సంఖ్యలో ప్రజల తరలి రావడంతో ఇతర వాహనదారులు చాలా ఇబ్బందులు పడవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు సమర్థవంతంగా పనిచేయకపోవడం వల్లే వైసిపి శ్రేణులు భారీ ఎత్తున జన సమీకరణ చేసి రోడ్ షో కి తీసుకురావడం పట్ల ప్రభుత్వం సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం పోలీసులు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని పలువురు అంటున్నారు. విశాఖపట్నం నుంచి నర్సీపట్నం మెడికల్ కాలేజ్ వరకు మాత్రమే రోడ్ షో కోసం అనుమతులు ఉన్నాయి. కానీ జగన్ మోహన్ రెడ్డి తన పర్యటనలో ఎక్కడికక్కడ ఆగి స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులనుంచి, న్యాయవాదుల నుంచి, బల్క్ డ్రగ్స్ ఏర్పాటుకు సంబంధించి స్థానికుల నుంచి ఆయన వినతులు తీసుకోవడం అనేది ఇప్పుడు చర్చగా మారింది. అయితే ఇలా ఎక్కడపడితే అక్కడ ఆగి వినతులు తీసుకోవడానికి అనుమతులు లేవు. పోలీసుల వైఫల్యం కారణంగా షరతులు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తుంది. షరతులు మేర ఇచ్చిన అనుమతుల మేరకు జగన్ పర్యటన కొనసాగకుండా విశాఖపట్నం నుంచి నర్సీపట్నం వరకు గంటల కొలది కొనసాగిన రోడ్ షో పూర్తిగా పోలీసుల వైఫల్యం కారణంగా జరిగిందని అటు సీఎం చంద్రబాబు నాయుడు కూడా సీరియస్ అయ్యారు. సీఎం తీవ్ర అసహనంతో విశాఖ పోలీసులు కూడా ఈ విషయంపై పునరాలోచనలో పడ్డారు. షరతులను అతిక్రమించిన వైసీపీ నాయకులు పై కేసులు పెట్టేందుకు విశాఖ పోలీసులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. నేడో రేపో వైసిపి నేతలు పై చర్యలు ఉంటాయని తెలుస్తుంది.



**షరతుల ఉల్లంఘన..**

18 షరతులతో పోలీసులు అనుమతులివ్వగా, అడుగడుగునా ఉల్లంఘించారు. జగన్ కాన్వాయ్లో పది వాహనాలకే అనుమతివ్వగా, విమానాశ్రయం వద్దే అంతకుమించి మోహరించారు. పోలీసులు గుర్తించి అనుమతిచ్చిన వాహనాలనే రోడ్ షోలో పంపించి, మిగిలిన వాటిని నిలిపివేశారు. తర్వాత ఎన్ఏడీ వంతెన వద్ద బైక్లు, కార్లు కాన్వాయ్లకి చొచ్చుకొచ్చాయి. పోలీసులు అనుమతుల్లేని వాహనాల ఫొటోలు తీసి, వాట్సప్లో సమాచారం పంచుకోవడంతో తదుపరి కూడళ్లలోని సిబ్బంది వాటిని నిలువరించార నిర్దేశించిన కూడళ్లలో కాకుండా పలుచోట్ల వాహనంలొ నుంచి బయటకు వచ్చి అభివాదం చేస్తూ జగన్ ముందుకు సాగారు. జంక్షన్ల వద్ద రోప్ పార్టీలు ఉన్నా, కార్యకర్తలు దూసుకెళ్లడంతో అక్కడక్కడా తోపులాటలు జరిగాయి.

విశాఖ నుంచి మాకవరపాలెంలోని వైద్య కళాశాలకు చేరుకోవడానికి ఆరు గంటల సమయం పట్టింది.

**అనుకోని సంఘటనలు..**

విమానాశ్రయం వద్ద మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం వాహనాన్ని పోలీసులు అడ్డుకోగా, ఆయన అసహనం వ్యక్తం చేశారు. విజయనగరం జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీను కుమార్తె సిరి ప్రయాణిస్తున్న కారు ఓ పోలీసు అధికారి చేతికి రాసుకుంటూ వెళ్లడంతో ఆ వాహనాన్ని నిలిపివేశారు. పెందుర్తి జంక్షన్లో కాన్వాయ్లని వాహనం తగిలి ఓ వ్యక్తి కాలికి గాయం కాగా, పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించారు. తాళ్లపల్లి జంక్షన్ వద్ద రద్దీలో కిందపడి తలకు గాయమైన నూకరత్నం అనే మహిళను ఆసుపత్రికి తీసుకెళ్లారు. తాళ్లపాలెం జంక్షన్, రాచపల్లి సమీపంలో అంబులెన్సు 20 నిమిషాలు ఇరుక్కుపోయాయి తాళ్లపల్లి జంక్షన్లో వైకాపా శ్రేణులు రప్పా.. రప్పా నినాదాలు చేస్తూ రహదారిపైకి రావడంతో ట్రాఫిక్కు అంతరాయం కలిగింది.

**పోలీసుల వైఫల్యం..!!**

జగన్ పర్యటనలో అడుగడుగునా పోలీసుల వైఫల్యం కనిపిస్తుంది. పోలీస్ కమిషనర్ ఆదేశాలను ఎవరు కూడా పాటించలేదు. సిపి ఒక్కరే కచ్చితంగా పనిచేస్తే సరిపోదు కిందిస్థాయి పోలీస్ సిబ్బంది కూడా సిపి ఆదేశాలను అనుసరిస్తూ పని చేస్తే పరిస్థితి మెరుగ్గా ఉండేది. కానీ వాస్తవంగా అలా జరగలేదు.

గత వైసిపి ప్రభుత్వం లో పనిచేసిన పోలీసు అధికారులు నేడు విశాఖలో కీలక పోలీస్ స్టేషన్లో కీలక పోస్టింగ్లలో ఉండటంతో ఆ అధికారులు జగన్ పర్యటనకు అనుకూలంగా పని చేశారు అనే ఆరోపణలు వస్తున్నాయి. జగన్ కాన్వాయ్ ఎక్కడపడితే అక్కడ ఆగడానికి వీలు లేదు, అలాగే ఎవరూ కూడా ఆయనను నేరుగా కలిసి వినతులు ఇవ్వడానికి ఆస్కారం కూడా లేదు. కానీ ఇవన్నీ జరిగాయి. ఈ కారణంగా జగన్ పర్యటన గంటలు కొద్ది సాగింది. ఈ పర్యటన సందర్భంగా ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయినట్లు తెలిసింది. విశాఖ పోలీసులపై తన అసహనాన్ని ప్రదర్శించినట్లు సమాచారం.

**హద్దు మీరిన వైసీపీ శ్రేణులు పై కేసులు ?**

జగన్ పర్యటనలో షరతులను అతిక్రమించి వ్యవహరించిన వైసిపి క్యాడర్ పై విశాఖ పోలీసులు కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే కొందరి వాహనాలను పోలీసులు ఫోటోలు వీడియోలు తీసినట్లు జరిగినట్లు సమాచారం. సీఎం అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో విశాఖ పోలీసులు హద్దు మీరిన వైసీపీ క్యాడర్ పై చర్యలు తీసుకునేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. అనుభవజ్ఞులైన పోలీసు అధికారులు విశాఖ సిటీలో ఉంటే ఈ పరిస్థితి ఏర్పడి ఉండేది కాదు. విశాఖపట్నం మీద ఎటువంటి అవగాహన లేని అధికారులను కొంతమందిని సిపి ఏరి కోరి సిటీకి తీసుకురావడం వల్ల వారి వల్ల సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు తెలుస్తుంది. క్రైమ్ రేట్ పెరుగుతున్నట్లు కూడా తెలుస్తుంది. సీపీ టీమ్ లో అనుభవజ్ఞులైన పోలీసు అధికారులు ఉంటే పరిస్థితి వేరేగా ఉండేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ కమిషనర్ విశాఖపట్నం మీద అవగాహన ఉన్న పోలీసు అధికారులను, అనుభవజ్ఞులైన వారిని తన టీమ్ లోకి తీసుకుంటే మంచిదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఆయన అధ్యాపకుడే గాని... ప్రకృతి ప్రేమికుడు..

**- అరుదైన జంతువులు పక్షులు చేపలు పెంపకంలో తరిస్తున్న అధ్యాపకుడు - విదేశాల నుండి రకరకాల మొక్కలు సేకరణ ఆయన హాబి.. - కుటుంబ సభ్యుల సహకారంతో ప్రకృతితో కలిసి పోతున్నారు - ఆ ప్రాంతం ఒక జూని తలపిస్తుంది..**







**నరసన్నపేట, అక్టోబర్ 10, మేజర్న్యూస్:** సారవకోట మండలం అడ్డపనస గ్రామానికి చెందిన జీడి విశ్వప్రసాద్ పారవకోట జూనియర్ కళాశాలలో అధ్యాపకుడు గా పనిచేస్తున్నారు. వృత్తి అధ్యాపకుడైనా ప్రవృత్తి మాత్రం ప్రకృతి ఆరాధన. జంతువులను మొక్కలను రకరకాల పక్షులను తన ఇంటి పరిసరాల్లో పెంచుతూ ప్రకృతి ప్రేమను పంచుతున్నారు. తన ఇంటి పరిసరాల్లోని 25 సెంట్లు స్థలంలో వివిధ రకాల దేశాలకు చెందిన మొక్కలను, పక్షులను, జంతువులను, చేపలను పెంచుతున్నారు. వాటికి ప్రతిరోజు అలనా పాలన చూస్తూ ఎరువులు రసాయన పురుగుమందులు వాడకుండా సంరక్షిస్తున్నారు. థాయిలాండ్ దేశం నుంచి మామిడి, జమైకా నుంచి మిల్క్ ఫ్రూట్ లీచి మొక్కలు, కేరళ నుండి రాంభూటాన్, నల్ల పసుపు, 1000 ఫింగర్స్ అరటి, ఐదు ఆరు అడుగులకు పైగా పెరిగే సొరకాయలు, వివిధ రకాల పూల మొక్కలు, స్టార్ ఫ్రూట్స్, విదేశీ పండ్ల జాతులు, జపాన్ కోళ్లు, వివిధ రకాల చేపలు పెంచుతున్నారు. విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ప్రకృతి పరవశిస్తూ ఆయనకి ఎరువులు లేని ఆహార పదార్థాలు, ఆకుకూరలు కూరగాయలు పండించేందుకు ఆయన చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లు గా వివిధ రకాల మొక్కలు జంతువులు పెంచడంలో హాబీగా ఎంచుకొని, స్వగ్రామంలో తన ఇంటి పరిసరాలలో సుమారు 25 సెంట్లు విస్తీర్ణంలో వీటిని కొనసాగిస్తున్నానని, కలుషితం కానీ ఆహార పదార్థాలు, అందివ్వడమే ధ్యేయంగా ప్రకృతి వ్యవసాయాన్ని నిర్వహించడం, అరుదైన మొక్కలను సేకరించి వాటిని పెంచి పోషించడం, అరుదైన జంతువులను, పక్షులను ఇతర ప్రాంతాల నుంచి సేకరించి వాటిని సంరక్షించడం హాబీగా పెట్టుకున్నామని, తాను తన కుటుంబ సభ్యులు ఈ పక్షులు జంతువులు చెట్లతో ఆనందంగా గడుపుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని ఆరాధించాలని, ప్రకృతి మాధుర్యాన్ని పొందేందుకు కృషి చేయాలని సూచించారు. అవకాశం ఉన్నంత మేర మొక్కలను జంతువులను పెంచేందుకు ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు..

## వీరాంజనేయ అయ్యప్ప స్వామి ఆలయంలో మహా నారాయణ సేవ



**భీమునిపట్నం, అక్టోబర్ 10, మేజర్న్యూస్:** భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్పస్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద(మహా నారాయణ సేవ) 16 వ కర పత్రికను అయ్యప్ప ధ్యాన మందిరంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొమ్మినేని ఎర్రునాయుడు మాట్లాడుతూ అక్టోబర్ 22 వ తేదీ నుండి డిసెంబర్ 5 వరుకు మధ్యాహ్నం 12 :05 నిమిషాల నుంచి 2:05 నిమిషాల వరకు అన్న ప్రసాద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అనంతరం అయ్యప్ప స్వామి పీఠం గురుస్వామి వేణు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప ధ్యాన మందిరంలో అయ్యప్ప దీక్షలు అక్టోబర్ 22 న ప్రారంభించి డిసెంబర్ 8 వ తేదీన శబరిమలై యాత్ర వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మొకర.నర్సింగరావు,కోశాధికారి పిల్లి. శ్రీను,ఉపాధ్యక్షులు కదిరి జగన్నాథం,సహాయ కార్యదర్శి కోండ్రు. గోవిందరాజు,పురోహితులు సుసరాపు. మాదవశాస్త్రి,సభ్యులు కంటుభుక్త.ముత్యాలరావు,నల్లి.నర్సింగరావు, చిల్లా.నర్సింగరావు, అంబటి. శ్రీను, ఎనుగుల.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ పర్యటనను సక్సెస్ చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

**- వైఎస్సార్సీపీ మహిళా విభాగం జోన్-1 వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లె అనురాధ**



**దేవరాపల్లి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో గురువారం జరిగిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటనను సూపర్ సక్సెస్ చేసిన వైఎస్సార్సీపీ శ్రేణులు, అభిమానులకు వైఎస్సార్సీపీ మహిళా విభాగం జోన్-1 వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లె అనురాధ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు దేవరాపల్లి మండలం తారువలో శుక్రవారం ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. మాజీ డిప్యూటీ సిఎం, వైఎస్సార్సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు బూడి ముత్యాలనాయుడు పిలుపుతో జిల్లా, మాడుగుల నియోజకవర్గం వ్యాప్తంగా భారీ సంఖ్యలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి మాజీ సీఎం జగన్ కు మద్దతు ప్రకటించడం ఆనందదాయకమన్నారు. అడుగడుగునా పోలీసులు సృష్టించిన ఆటంకాలను దాటుకుంటూ, జోరు వానను సైతం లెక్క చేయకుండా మాజీ సీఎం జగన్ వెంట నడిచిన ప్రతీ ఒక్కరికి అనురాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు

**విమాడుగుల, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి (మాజీ వైస్ ఛాన్సలర్) ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి ,గ్రంథాలయానికి జనరల్ నాలెడ్జ్, వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను మరియు వివిధ విషయాలకు సంబంధించిన ఇతర గ్రంథాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను కలిగి ఉండాలని వాటిని నెరవేర్చుకునే విధంగా శ్రమించాలని సూచించారు. విద్యార్థులు జ్ఞాన సముపార్జనే లక్ష్యంగా చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఉద్బోధించారు.లక్ష్య సాధన కొరకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి కళాశాలకు అత్యంత విలువైన పుస్తకాలను అందించిన ముర్రు ముత్యాల నాయుడు సహృదయతను శ్లాఘించారు. ఈ కార్యక్రమం లో కళాశాలలో గతంలో ప్రిన్సిపల్ గా పనిచేసిన పూడి సత్యనారాయణ, స్థానిక ఉపాధ్యాయులు కొండల రావు




పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు డాక్టర్ పులవర్తి పైడిరాజు, బి.రాజు, డాక్టర్ జె.షర్మిలశ్రీ, డాక్టర్ వి. అప్పలనాయుడు, బి నారాయణ, ఎం. రామ్ కుమార్, కేపీ నాగేశ్వరరావు, బోధనేతర సిబ్బంది సులేమాన్,శ్రీనివాసు పాల్గొన్నారు. తమకు ఉపయోగపడే పుస్తకాలను అందించినందుకు విద్యార్థులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి జయలక్ష్మి వందన సమర్పణ చేశారు.

# బీలా స్రవంతికి ప్రగడ అభినందనలు



**మునగపాక, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు ఆశీస్సులతో శ్రీకాళహస్తి బోర్డు డైరెక్టర్ బీలా స్రవంతి నీ సాలువా వేసి శుక్రవారం సత్కరించారు, దళిత మహిళ అయిన నాకు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో నాకు ఇ%శీ%త మంచి పదవినిచ్చి ప్రోత్సహించినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు బేలా స్రవంతి దంపతులు చివర అంటూ తెలుగుదేశం పార్టీకే కట్టుబడి ఉంటామని ఎటువంటి ఇబ్బందులు కలిగిన తెలుగుదేశం పార్టీని విడబోమని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్, రాష్ట్ర గవరకార్పొరేషన్ డైరెక్టర్ బీమరశెట్టి శ్రీనివాసరావు, కాండ్రేగుల శంకర్ మద్దాల కృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు పాలమర శెట్టి మోహన్ రావు మహిళా అధ్యక్షురాలు రేపాక మాలతి గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ దొడ్డి కృష్ణ ఆదారి జగన్నాథ రావు తదితరులు పాల్గొన్నారు

# ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

**విశాఖపట్నం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:**స్టార్ యూనియన్ దాయిఇచీ లైఫ్ ఇన్సూరెన్స్ (ఎస్‌యూడీ లైఫ్) సంస్థ, "ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్" అనే కొత్త ఫండ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ఎస్‌యూడీ లైఫ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ ప్రశాంత్ శర్మ మాట్లాడుతూ ఈ ఫండ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ను అనుసరిస్తుందని, ఇది భారతదేశంలోని స్థిరమైన, మార్కెట్‌ను మించిన పనితీరు చూపే కంపెనీలను గుర్తించడానికి రూపొందించిన స్మార్ట్ బీటా బెంచ్‌మార్క్ గా నిలుస్తుందని చెప్పారు. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) అక్టోబర్ 6, 2025 నుండి అక్టోబర్ 24, 2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ఇండెక్స్‌లో భారతదేశంలోని అతి పెద్ద, అత్యంత లిక్విడ్ కంపెనీలలోంచి ఎంపికైన టాప్ 50 స్టాక్స్ ఉంటాయని, ఇవి తమ ఆల్ఫా స్కోర్ ఆధారంగా ఎంపిక అవుతాయన్నారు. అంటే మార్కెట్ రిస్క్‌ను సర్దుబాటు చేసిన తర్వాత కూడా మార్కెట్‌ను మించే రాబడులు అందించే సామర్థ్యాన్ని సూచిస్తుందని, ప్రతి స్టాక్ యొక్క ఇండెక్స్ వెయిటేజ్ దాని ఆల్ఫా స్కోర్ ప్రకారం నిర్ణయించబడుతుందన్నారు. "ఈ ఫండ్ ద్వారా ఇన్వెస్టర్లకు ఈక్విటీల్లో మరింత ఆలోచనాత్మక పెట్టుబడి అవకాశాన్ని అందిస్తున్నాం అన్నారు. మార్కెట్ పరిమాణాన్ని మాత్రమే కాకుండా, నిరంతరంగా మెరుగైన రాబడులు ఇచ్చిన కంపెనీల పనితీరుపై దృష్టి సారించడం దీని లక్ష్యం అని చెప్పారు. పద్ధతిగా పెట్టుబడి పెట్టడం, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం ఇదే ఈ ఫండ్ సూత్రం అని, యూఎల్ఐపీ ఛార్జీలపై సున్నా శాతం జీఎస్టీ మినహాయింపు కారణంగా, పాలసీదారులు ఇప్పుడు మరింత సామర్థ్యంతోపాటు ఎక్కువ లాభ అవకాశాలను పొందగలరన్నారు" ఇండెక్స్ ప్రతి త్రైమాసికం రీబ్యాలెన్స్ అవుతుంది, మార్కెట్ పరిణామాలకు తక్షణ స్పందన ఇవ్వగలదిగా ఉంటుందన్నారు. ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్ రంగాల పరిమితులు లేని వ్యూహంతో, స్థిరమైన ఆల్ఫా సాధన మరియు సమతుల్య రిస్క్ రిటర్న్ సంతులనం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మిడ్‌క్యాప్ ధోరణి మరియు హై ఆల్ఫా స్టాక్స్ పై దృష్టితో ఉన్న ఈ ఫండ్, భారత ఆర్థిక వృద్ధి వృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే పాలసీదారులకు అనువైనది అని చెప్పారు.

# డీఎం అండ్ హెచ్ఓ అధ్యక్షతన అంతర్జాతీయ బధిరుల వారోత్సవం



**అనకాపల్లి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బధిరుల వారోత్సవం సందర్భంగా శుక్రవారం అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. హైమావతి అధ్యక్షత వహించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.జె. ప్రశాంతి, జిల్లా హాస్పిటల్ కోఆర్డినేటర్ డా.శ్రీనివాస్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కృష్ణరావు ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ శిక్షణలో సైన్ లాంగ్వేజ్ ప్రాముఖ్యత, కమ్యూనికేషన్‌లోని అడ్డంకులను తొలగించే మార్గాలు, బధిరుల హక్కులపై అవగాహన పెంచే అంశాలపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా "సైన్ భాష హక్కులు లేకుండా మానవ హక్కులు సాధ్యపడవు" అనే థీమ్‌ను నిబద్ధతగా పాటించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బధిరుల సంఘం జిల్లా సలహాదారు వి. లక్ష్మి పాల్గొని ఎన్సీడి మెడికల్ ఆఫీసర్లు, ఫిజియోథెరపిస్టులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఇతర సిబ్బందికి శిక్షణ అందించారు.

# వైయస్ జగన్ పర్యటన విజయవంతం- బొడ్డెడ ప్రసాద్



**మునగపాక, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మాకవరపాలెం దగ్గర మెడికల్ కాలేజ్ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి వైసీపీకి చెందిన జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలకు,కార్యకర్తలకు, ప్రజలకు అభిమానులకు, ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నామని అనకాపల్లి పార్లమెంట్ వైసీపీ సమన్వయకర్త, రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ అన్నారు, ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైయస్ జగన్ పర్యటన జరగకుండా అడ్డుకోవాలని, ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ప్రజలందరూ స్వచ్ఛందంగా వచ్చి, విజయవంతం చేశారని బొడ్డేడ ప్రసాద్ అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, మొల్లేటి నారాయణరావు,ఇల్లా నాగేశ్వరరావు, బొడ్డేడ బుజ్జి, నాయకులు మొల్లేటి శంకర్, పల్లి అప్పలనాయుడు, నరాల శెట్టి తాతారావు, ఎం జె నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో జీఎస్టీ తగ్గింపు పై ప్రచారం

**పరవాడ, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా జరిగిన ఎగ్జిబిషన్ ( ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రదర్శన) కు మండల ప్రత్యేక అధికారిని ఎం సరోజినీ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి రమేష్ , మండల



తాసిల్దార్ బి నాగరాజు అలాగే ఉప మండల పరిషత్ అధికారి ఆర్ మురళీధర్ , డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ పి శ్రీనివాస్ , జీఎస్టీవోపి అలివేణి మరియు స్థానిక జిఎస్టి దారులుహాజరై ప్రదర్శనందు ఎలక్ట్రానిక్ వస్తువులు ప్రదర్శించి పాత రేట్లకి కొత్త రేట్లు తేడాను ప్రదర్శించారు.

# కొణతాల చొరవతో...

**– తుమ్మపాల,దిబ్బపాలెం వుదేరు రోడ్డుకు మూడు కోట్లు నిధులు మంజూరు**



**అనకాపల్లి ప్రతినిధి ,అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** తుమ్మపాల నుండి దిబ్బపాలెం మీదగా ఊదేరు మీదగా మెయిన్ రోడ్డుకు రోడ్లు భవనాల శాఖజీఓ 531 ద్వారా నిధులు మంజూరయ్యాయి. మాజీ మంత్రి అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ గ్రామాల లో పర్యటించిన సమయంలో ప్రజల అభ్యర్థన మేరకు ప్రభుత్వానికి సిఫార్సు చేయడం ద్వారా ఈ నిధులు మంజూరయ్యాయి .ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రయాణికులు ఇబ్బందులను అని దృష్టిలో పెట్టుకొని సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఈ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయించిన మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతోపాటు జనసేన నాయకులు ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసినాయుడు బాబి, జనసేన మండల నాయకులు గంగుపాము జగదీష్ ది బ్బపాలెం సర్పంచ్ పిలా ఉషా అప్పారావు, కర్ణం రాము, మాకవరం సర్పంచ్ మోయ్య నూకరాజు, ఊదేరు సీనియర్ నాయకులు, పా ల సోసైటీ అధ్యక్షులు ఇంటి తాతారావు, సిరిగిరి శెట్టి రాజేష్, మాజీ వైస్ ప్రెసిడెంట్సి సిరిగిరి శెట్టి రాజు, ఆళ్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఉమ్రా యాత్ర పూర్తి చేసుకొని వచ్చిన సీనియర్ న్యాయవాది హాజీ ఐ ఎం అహమ్మద్ పవిత్ర జం జం నీటిని పంపిణీ



**విశాఖపట్నం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** ముస్లిం ల పరమ పవిత్రంగా భావించే ఉమ్రా యాత్ర ను ప్రముఖ సీనియర్ న్యాయవాది, సంఘ సేవకులు హాజీ ఐ ఎం అహమ్మద్ ఉమ్రా యాత్ర ను పూర్తి చేశారు. మక్కా లోని పవిత్ర ప్రదేశాలను సందర్శించిన ఆయన సర్వమానవాళి సౌభాగ్యం కొరకు అల్లాహ్ ను ప్రార్దించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మక్కా నుండి తీసుకుని వచ్చిన పవిత్ర జలం, అయిన జం జం ను చినవాల్టేర్ లో ఉన్న మహమ్మదియ మసీదు లో శుక్రవారం జుమ్మ నమాజ్ అనంతరం ముస్లిం సోదరులకు పంపిణి చెసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం లు హజ్ మరియు ఉమ్రా యాత్రలను చేయడం పరమ పవిత్రంగా భావించాలని తెలిపారు. తాను గతంలో హజ్ యాత్ర చేశాననిచెప్పారు. హజ్ సందర్భంగా పవిత్ర స్థలాలను సందర్శించిండం వల్ల నూతన ఉత్సాహం కలుగుతుందని, అదేవిదంగా మనస్సుకు పవిత్రత చేకూరుతుందని తెలిపారు. జం జం వలన వివిధ దీర్ఘ కాల రోగాలు నయమౌతాయని, ఆరోగ్యానికి అమృతం తో సమానమని, ఎన్నో ఔషాద గుణాలు, మినరల్స్ ఉన్న, ఈ జం జం సుమారు 4000 సవంత్సరాలు నుండి, మానవాళికి ఎడారి ప్రాంతం లో అందుబాటులో వుండే ఈ పవిత్ర జలం యొక్క విశిష్ట లక్షణాలు నెట్ లో చెక్ చేసుకోవచ్చునని హాజీ ఐ ఎం అహమ్మద్ ఈ సందర్భంగా తెలిపారు. ఉమ్రా యాత్ర పూర్తి చేసుకున్న హాజీ ఐ ఎం అహమ్మద్ ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీ అడ్వైజర్, మాజీ శాసన మండలి చైర్మన్ అహమ్మద్ షరీఫ్, మహమ్మదియా మసీదు అధ్యక్షులు షరీఫ్, కార్యదర్శి ముస్తఫా, ట్రెజరర్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ పోస్టర్లు ఆవిష్కరణ



**అరకులోయ, అక్టోబర్10, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో కోటి సంతకాల సేకరణ పోస్టర్లను ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం శుక్రవారం ఆవిష్కరించారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానుల సమక్షంలో కోటి సంతకాల సేకరణ పోస్టర్లను శాసనసభ్యుడు విడుదల చేశారు.ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి మండల,నియోజకవర్గ స్థాయి వరకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు.45 రోజులపాటు నాయకులు, కార్యకర్తలు,అభిమానులంతా కలిసికట్టుగా కోటి సంతకాల సేకరణ ప్రక్రియను చేపట్టి పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. కోటి సంతకాల సేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం రాష్ట్ర గవర్నర్ ను కలిసి నివేదికను అందజేస్తామని ఆయన తెలిపారు.రాష్ట్రంలోని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో అప్పటి జగన్ ప్రభుత్వం 17 వైద్య కళాశాలలను మంజూరు చేసిందని ఆయన వివరించారు.వైసీపీ ప్రభుత్వం మంజూరు చేసిన వైద్య కళాశాలల్లో కొన్ని కళాశాలల భవన నిర్మాణాలు పూర్తికాగా, మరికొన్ని కళాశాలల భవన నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని ఆయన చెప్పారు.అయితే పేదవాడికి నాణ్యమైన వైద్యం కచ్చితంగా అందించాలన్న నేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన వైద్య కళాశాలల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రద్ధ కనబరచడం లేదని ఆయన విమర్శించారు.దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఈ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రవేటికరణ విషయమై పునరాలోచించి, ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రంజపల్లి.ఉషారాణి, వైస్ ఎంపీపీ కిల్లో.రామన్న, ఎంపీటీసీ దురియా.ఆనంద్ కుమార్,పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. సుస్మిత,బొండం పంచాయతీ సర్పంచ్ దురియా. భాస్కరరావు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగం. చాణిక్య,కమ్మిడి.అశోక్,శెట్టి. అప్పాలు,స్వాభి.రామ్మూర్తి, పాంగి.చిన్నారావు,పల్టాసింగి. విజయ్ కుమార్,సందడి. కొండబాబు,టి.వెంకట్రావు, పెట్టెలి.సుక్ర, బోయి.కిరణ్,గుడివాడ ప్రకాష్, అర్జున్,నాగరాజు,సోనియా, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2.0 సూపర్ జిఎస్టి అమలు హర్షణీయం



**అనంతగిరి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండల కేంద్రంలో బిజెపి పార్టీ రాష్ట్ర కాపీ బోర్డు సభ్యుడు మరియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి రాజు మాట్లాడుతూ.సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని అన్నారు.సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో అదే విధంగా ప్రస్తుత 2.0 జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ పేద మధ్య తరగతి కుటుంబాలకు ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో మనం కొనే ప్రతి వస్తువులపై కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో ప్రభుత్వం జిఎస్టి తగ్గించడంతో సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ తో ప్రతీ కుటుంబానికి నెలకి 15000/– అదా అవుతుందని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చాక ఇచిన సూపర్ సిక్స్ హామీల్లో మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికివందనం, ఉచిత గ్యాస్, పింఛన్లు పెంపు, వంటి కార్యక్రమాలు దిగ్విజంగా అమలు చేయడం హర్షణీయమన్నారు . కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్నో కలలు కంటున్న పేద మధ్య తరగతి కుటుంబాలకు ఇల్లులు పూర్తవుతున్నాయి. మళ్ళీ దీపావళి ముందు మరి కొన్ని ఇళ్ళ లు శాంక్షన్ అవుతాయని. కాబట్టి అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రభుత్వానికి మనం ఎప్పుడూ కూడా రుణపడిఉండలని తెలిపారు.

## 13న పిఎం జాతీయ అప్రెంటిస్షిప్ మేళా

**అరకులోయ, అక్టోబర్10, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఆర్ ఐ టి ఐ)లో ఈ నెల 13వ తేదీ సోమవారం ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్షిప్ మేళా నిర్వహిస్తున్నట్టు స్థానిక ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ వై.ఉమా శంకరరావు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు జరిగే అప్రెంటిస్షిప్ మేళాలో వివిధ ట్రేడ్లలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన అభ్యర్థులు పాల్గొనేందుకు అర్హులని ఆయన చెప్పారు.ఈ మేరకు అర్హత గల అభ్యర్థులు 2 పాస్ ఫోటోలు,విద్యార్హతకు సంబంధించిన ధ్రువ పత్రాలతో మేళాలో హాజరు కావచ్చున్నారు.దేశంలో సముచిత స్థానాన్ని సంపాదించుకున్న ఈస్ట్ కోస్ట్ రైల్వే,జయభేరి ఆటోమేటిక్ లిమిటెడ్,వీర రాఘవులు కన్స్ట్రక్షన్స్,భార్గవి ప్రోడక్ట్స్ కంపెనీల నిర్వాహకులు మేళాలో పాల్గొంటున్నట్టు ఆయన వివరించారు.మేళాకు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకోగోరే అభ్యర్థులు ఈ నెంబర్ కు 9494377802 సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ ఉమా శంకరరావు తెలిపారు.

## ఉమ్మడి రాష్ట్ర యుటియఫ్ ప్రధాన కార్యదర్శికీ ఘన నివాళి



**అనంతగిరి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం శివలింగపురం ఆశ్రమం ఉన్నత పాఠశాలలో, ఈరోజుఉమ్మడి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్య దర్శి నాగాటి నారాయణకు తృతీయ వర్ధంతి సందర్భంగా. అనంతగిరి యు టి ఎఫ్ నాయకులు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి గటించడమైనది. ఈ కార్యక్రమం యుటిఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్య దర్శి పుడిగి దేముడు,పూర్వ సహ అధ్యక్షుడు శెట్టి రాంబాబు,మండల అధ్యక్షులు VV ఈశ్వరరావు, ప్రధాన కార్య దర్శి నరాజి మల్లేశ్వరరావు హైస్కూల్ HM S మల్లేశ్వరి మంగమ్మ. దుడ్డ స్వరూపరాణి, కార్య వర్గ సభ్యులు T బాలకృష్ణ, గార నారాయణ రావు,బిడ్డ సింహాచలం, జోగి గంగులు ఉషారాణి, శ్యామల,కేతా రామారావు B విజయకుమార్,కంబిడి ప్రసాద్,కంబిడి భాస్కరరావు. పాల్గొనడమైనది.

## ప్రఖ్యాత గాయకుడు, స్వరకర్త కార్తీక్ 11 నగరాల విస్తృత పర్యటన

**– 'కార్తీక్ లైవ్'ను ప్రకటించిన ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్**

**– బుక్ మై షోలో టిక్కెట్స్ అందుబాటులో**

**విశాఖపట్నం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** కార్తీక్ లైవ్‌తో అభిమానులకు లైవ్ మ్యూజిక్ మాయాజాలాన్ని అందించడానికి ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ సిద్ధంగా ఉంది. పది నగరాల మహోత్సవం అనేది ప్రశంసలు పొందిన గాయకుడు, స్వరకర్త కార్తీక్ వేదికపైకి తిరిగి రావడాన్ని సూచిస్తుంది. తన చార్ట్–టాపింగ్ హిట్‌లను, మనస్సును కదిలించే ప్రదర్శనలను ఇది ప్రేక్షకులకు నేరుగా అందిస్తుంది. బుక్‌మైషో ఎంటర్‌ప్రైజ్ అయిన ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రమోట్ చేస్తున్న ఈ పర్యటన 2025 నవంబర్ 30 నుంచి దక్షిణ భారతదేశంలోని పది నగరాలను కవర్ చేస్తుంది. తిరుపతి, వైజాగ్, కోయంబత్తూర్, కొచ్చిన్, రాజ మండ్రి, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, చెన్నై, మధురై, వరంగల్లో ఈ ప్రదర్శనలు ఉంటాయి. ఈ ప్రదర్శనలు డిసెంబరు 6న విశాఖపట్నంలో, జనవరి 11న రాజమండ్రిలో, ఫిబ్రవరి 21న విజయవాడలో కలవు.

# అమ్మో! ట్రాన్స్ జెండర్స్...

**- యాచన ముసుగులో చోరీలు**

**- ఛేదించిన నరసన్నపేట పోలీసులు**



నరసన్నపేట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ : నరసన్నపేట సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టెక్కలి డిఎస్పి లక్ష్మణరావు మాట్లాడుతూ నరసన్నపేట మండలం ఉర్లాం ఉన్నత పాఠశాల వద్ద జరిగిన బంగారం చోరీ ఘటనను వివరించారు. నరసన్నపేట మండలం, నడగాం గ్రామమునకు చెందిన దొంపాక ఆనంద రమణ,( 39) తన సొంత పనుల నిమిత్తం ఇంటి నుండి బయలుదేరి మోటారు సైకిల్ పై నరసన్నపేట వైపు వెళ్తుండగా, మార్గమధ్యలో ఉర్లాం హైస్కూల్ దగ్గర గల రోడ్డు దగ్గరికి వచ్చేసరికి మధ్యాహ్నం సుమారు 01:15 గంటల సమయంలో మోటారు సైకిల్ పై వెళుతున్న దొంపాక ఆనంద రమణ మోటార్ సైకిల్ ను ఐదుగురు ట్రాన్స్ జెండార్ లు అడ్డగించి డబ్బులు ఇవ్వమని అడుగుగా, దానికి అతను ప్రస్తుతం నా దగ్గర చిల్లర లేదు తిరిగి వచ్చేటప్పుడు ఇస్తానని చెప్పగా, వారు ఐదుగురు కలిసి అతనితో అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా అతని మోటారు సైకిల్ పైకి ఎక్కి ఆనంద రమణ మెడలో ఉన్న సుమారు 1.3/4 గ్రాముల బంగారం చైను బలవంతంగా లాక్కొని వెళ్లిపోయారని తెలియజేశారు . ఈ సంఘటనపై ఆనంద రమణ ఇచ్చిన ఫిర్యాదు పై నరసన్నపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం నరసన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్సై దుర్గాప్రసాద్ తన సిబ్బందితో కలిసి మడపం టోల్ గేట్ వద్ద శ్రీకాకుళం నుండి నరసన్నపేట వైపు వచ్చు జాతీయ రహదారి పై వాహనాలు తనిఖీ చేస్తుండగా శ్రీకాకుళం వైపు నుండి నరసన్నపేట వైపు వస్తున్న ఏపీ 07ఈ ఏ 0014 నెంబరు గల కారును ఆపి రికార్డులను పరిశీలిస్తున్న సమయంలో కారులో ఉన్న ఐదుగురు ట్రాన్స్ జెండర్లు పారిపోవుటకు ప్రయత్నించగా ఎస్సై సిబ్బందితో కలిసి పట్టుకుని వారిని విచారించగా వారి పేర్లు నందిగామ నేహా శంకర్,శర్మ, మండల శ్రావణి, సునీల్, అలుబిల్లి ప్రియ, దేవి సుబ్రహ్మణ్యం, బేదంపూడి సాయిపల్లవి, పండు, నాగిరెడ్డి సుష్మ, చందు వెంకట సుభాష్, సేలం కారు డ్రైవర్ రామ్ ప్రవీణ్, పై ఐదుగురు ట్రాన్స్ జెండర్లు జనసంచారం ఎక్కువగా ఉన్న రోడ్లను ఎంచుకొని వాహనదారులను ఆపుతూ డబ్బులు అడిగే నెపంతో వాహనదారుల దగ్గర బంగారు ఆభరణాలు ఉన్నచో వారిపై దౌర్జన్యం చేసి లాక్కొని వెళ్ళిపోతున్నట్లు, వాహనదారుల దగ్గర నుండి చైన్లు లాక్కొచ్చిన అనంతరం కారు డ్రైవర్ రాంప్రవీణ్ వీరిని కారులో ఎక్కించుకొని అక్కడి నుండి తప్పిస్తూ ఉంటాడు. ఇదివరకు జి.శిగడం మండలం, ఉల్లి వలస జంక్షన్ దగ్గర, నరసన్నపేట మండలం ఉర్గం దగ్గర, ఇచ్ఛాపురం దగ్గర, పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం, సుంకి గ్రామం దగ్గర మోటారు సైకిల్ పై వచ్చిన వారి మెడలో నుండి బంగారం చైన్లు లాక్కొని పోయినట్లు, అందులో భాగంగా శుక్రవారం కూడా ఎవరైనా వాహనదారులు ఒంటరిగా వచ్చిన యెడల వారి దగ్గర నుండి బంగారం ఆభరణాలు దొంగలించవచ్చునని ఉద్దేశంతో మరల రాగా పట్టుబడినట్లు విచారణలో తేలింది. వారిలో మండల శ్రావణి అనే ట్రాన్స్ జెండర్ పై తెలంగాణ రాష్ట్రం, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇదే తరహా నేరం పై కేసు నమోదు కాగా, నందిగామ నేహ అనే ట్రాన్స్ జెండర్ పై కృష్ణ జిల్లా కంచికచర్ల పోలీస్ స్టేషన్ లో గతంలో కేసులు నమోదు అయ్యి అరెస్ట్ కాబడ్డారు.సబ్ డివిజినల్ పోలీసు ఆఫీసర్, టెక్కలి సబ్ డివిజన్ లక్ష్మణరావు తెలియజేశారు. ఈ సమావేశంలో నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు, ఎస్సై దుర్గాప్రసాద్, పోలాకి ఎస్సై రంజిత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## విద్యార్థులతో మానసిక ఆరోగ్య దినోత్సవ ర్యాలీ



**కోటబొమ్మాళి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు పాఠశాల విద్యార్థులచే శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యంతోనే జీవన ప్రగతి సాధ్యపడుతుందని, మంచి ఆహారం, ఆలోచనలతో మానసిక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగ, ధ్యానం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా జీవన ప్రగతి మానసిక ఆరోగ్య సలహాదారులు డీ. జోగారావు, పి. స్వాతి, ఉపాధ్యాయులు తారక రామారావు, సోమశేఖర్, నీలాచలం నాయుడు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులతో మానసిక ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

## మందు గుండు సామాన్లు తయారు చేసే మెటీరియల్స్ అనుమతి లేకుండా విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం

**: సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు**



**నర్సీపట్నం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు నర్సిపట్నం డి.ఎస్.పి .శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు జరగబోవు దీపావళి పండుగ సంధర్బముగా మందుగుండు సామానులును మరియు బాణాసంచా సామానులును అదే విధంగా వాటిని తయారు చేయుటకు కావలసిన నల్లని లూజు పౌడర్, ఖాళీ జువ్వల గొట్టాలు, గంధకం, వంటి వాటిని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, లైసెన్సులు లేకుండా కలిగి ఉన్న, వ్యాపారం చేసినా, తయారు చేసినా, నిల్వ చేసినా, పోలీస్ వారు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులు అగుదురు మరియు వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయబడునని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయం లో గలాభా

**- ఫీజుబులిటీ సర్టిఫికేట్ కోసం కార్యాలయం లో వాగ్వివాదం**

**- పోలీసులకు ఇరువర్గాల వారు పరస్పర పిర్యాదులు**



**కొత్తూరు, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో ఫీజుబులిటీ సర్టిఫికెట్ కోసం మహిళ అరుబోలు కమలమ్మ సిబ్బంది మధ్య వాగ్వివాదం చోటు చేసుకొంది.ఆతర్వాత కమలమ్మ కార్యాలయం సిబ్బంది కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కు పరస్పర పిర్యాదులు చేసుకొన్నారు. కార్యాలయం కు సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరుకొన్న తర్వాత గొడవ కొంత సద్దుమనిగింది.తన పాత ఇంటికి ఫీజు బులిటీ సర్టిఫికెట్ కోసం వస్తే తహసీల్దార్ తనపట్ల అసభ్యకరంగా మాట్లాడారని కమలమ్మ పోలీసులకు పిర్యాదు చేసింది. బలద సంత భూమికి ఫీజుబులిటీ ఇవ్వమని అడిగితే వీలు కాదని నిరాకరించినందుకు ఆమె తప్పుడు ఆరోపణలు చేసిందని సిబ్బంది చెబుతున్నారు. బోర కమలమ్మ చేసిన రభస కార్యాలయం లో రసాభాసగా మారింది. ఈ సంఘటన మండలంలో సంచలనం రికేత్తించింది.

# వైద్యాధికారులు సమ్మెలో ఉన్న సేవలకు డోకా లేదు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి హైమావతి**



**రావికమతం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** వైద్యాధికారులు సమ్మెలో ఉన్నప్పటికీ జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలకు ఎటువంటి అంతరాయం లేదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి హైమావతి తెలిపారు. గురువారం మండలంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి గాయపరిచిన వసతి గృహ విద్యార్థినిలను ఆమె శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో 46 ప్రైమరీ ఆరోగ్య కేంద్రాలు, 9 కమ్యూనిటీ హెల్త్ సెంటరర్లు ఉన్నాయని చెప్పారు. వీటిలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు నిరవధికంగా సమ్మెకు వెళ్లిన విషయం తెలిసిందేనన్నారు. ఈ కారణంగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వైద్యాధికారులను ప్రతి ఆరోగ్య కేంద్రానికి ఒక్కక్కరిని నియమించమన్నారు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ముగ్గురు స్టాఫ్ నర్సులు విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. రాబిస్, స్నేక్ వెనం టీకాలు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పుష్కలంగా ఉన్నాయని తెలియజేశారు. జిల్లా కేంద్రం స్టోర్లో ఇంకను 1400 వ్యాక్సిన్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. సబ్బవరం ఆరోగ్య కేంద్రాన్ని స్థాయి పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని ఆమె వివరించారు. అంతకుముందు పిచ్చికుక్క గాయపరిచిన విద్యార్థినిలకు , వారి తల్లిదండ్రులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెప్పారు. అలాగే ఈ విద్యార్థుల పట్ల ప్రత్యేకత తీసుకోవాలని మెట్రిన్ లలితకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ హెల్త్ సూపర్వైజర్ సత్తిబాబు సిహెచ్ఓ హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు

# బాల సంజీవని కిట్స్ ను గర్భవతులు, బాలింతలు మాత్రమే ఉపయోగించాలి

**- జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలి**

**- జల్లూరుమెట్ట లో"పోషణ్ మా"కార్యక్రమం**

**- ఐ సి డి ఎస్., సి డి పి ఓ శ్రీదేవి**




**చింతపల్లి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కేంద్రాల లో ఇచ్చే, బాలసంజీవని కిట్స్ ను గర్భవతులు, బాలింతలు మాత్రమే ఉపయోగించాలని చింతపల్లి ఐ సి డి ఎస్ , సి డి పి ఓ .,శ్రీదేవి అన్నారు. మండ లం లోని జల్లూరుమెట్ట అంగ న్వాడీ కేంద్రంలో శుక్రవారం "పోషణ్ మా" కార్యక్రమం నిర్వహి%శీ%చారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఆరో గ్య సమస్యలకు కారణమ య్యే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ మేరకు వంటలలో అధిక నూనె, పంచదార వాడటం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు పై అవ గాహన కలిగి ఉండాలని అన్నా రు. అదేవిధంగా ప్రస్తుత రోజు ల్లో నూనె, చక్కెర మరియు ఉప్పు అధికంగా వాడే ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వినియోగం పెరిగి పోయిన కారణంగా దాని వల న పిల్లలు, పెద్దల ఆరోగ్యం పైన ఎలాంటి దుష్ప్రభావం పడు తుందనే అంశాల పైన ఈ సందర్భంగా ఆమె వివరిం చారు.అలాగే అంగన్వాడీ కేంద్రం లో ఇచ్చే బాలసంజీవని కిట్స్ ను గర్భవతులు, బాలిం తలు మాత్రమే ఉపయోగించా లని అన్నారు. అలాగే బాలా మృతం ప్యాకెట్ లను 7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లల కి మాత్రమే ఉపయోగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ లు, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఆశా కార్య కర్తలు, 0-6 సంవత్సరాల పిల్లల తల్లి తండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెంటల్ హెల్త్ పై అవగాహన



**ఆనందపురం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం కస్తూరిబా పాఠశాలలో ప్రపంచ మెంటల్ హెల్త్ డే సందర్భంగా విశాఖపట్నం సర్వ శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్, మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధినేత బోసు బాబు ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ శివాజీ, వైస్ చైర్మన్ మంగ అప్పన్న ర్యాలీలో పాల్గొని విద్యార్థులకు మెంటల్ హెల్త్ విషయంపై అవగాహన కల్పించారు .అంతేకాకుండా ఈ కార్యక్రమానికి ప్రత్యేక కౌన్సిలర్స్ గా బి. రమాదివ్య మరియు మంగమ్మ జిల్లా నుండి పాఠశాలకు విచ్చేసి పిల్లలకి అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఇన్చార్జ్ షీలా నిర్వహించారు.

## శక్తి యాప్ తో మహిళలకు సంపూర్ణ రక్షణ..





**శ్రీకాకుళం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం ఆర్టిసి కాంప్లెక్స్, బలగ ఆదిత్య విద్యా నిలయంలో శుక్రవారం శక్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి టీమ్ ఇన్చార్జ్ ఏ ఎస్ ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో టీం సభ్యులు మహిళలచే శక్తి యాప్ డౌన్లోడ్ చేసి వాటి ఉపయోగాలు వివరించారు. యాప్ లోని సాంకేతిక పరిజ్ఞానం పని చేయు విధానం టోల్ ఫ్రీ నెంబర్లు వివరాలు మహిళలుకు తెలియజేశారు. శక్తి యాప్ చరవాణిలో ఉంటే ఒక రక్షక భటుడు మన వెంట ఉన్నట్టే అని టీం సభ్యులు వివరించారు. బలగ ఆదిత్య విద్యా నిలయంలో విద్యార్థులకు శక్తియాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళ చైల్డ్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, శక్తి యాప్ ఉపయోగాలను తెలియజేశారు.గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్,సైబర్ క్రైమ్, యాంటి డ్రగ్స్, పోక్సో యాక్ట్ , రోడ్ సేఫ్టీ, మొదలగు విషయాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తి టీం - 1 ఇన్చార్జి ఏఎస్ఐ అరుణ కుమారి టీం సభ్యులు పాల్గొన్నారు.

## నివగాం హైస్కూల్ లో మానసిక ఆరోగ్య దినోత్సవం





**కొత్తూరు, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని సమగ్ర శిక్ష కెరియర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ అంపిలి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రపంచ ఆరోగ్య మానసిక వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నివగాం ఉన్నత పాఠశాలలో జరిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు మానసిక ఆరోగ్యం ఎలా పెంపొందించు కోవాలో అవగాహన కల్పించారు. విద్యార్థులు మానసిక ఆరోగ్యానికి సంభందించిన వీడియోలు తరగతి గదిలో ప్రదర్శించి అవగాహన కల్పించారు.పాఠశాల ఉపాధ్యాయులు మానసిక ఆరోగ్య ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రాఘవదాస్ మాట్లాడుతూ విధ్యార్థులు మంచి అలవాట్లు ద్వారా మానసిక ఆరోగ్యం కాపాడుకోవచ్చునని, సెల్ ఫోన్లు కు దూరం గా ఉండాలని విద్యార్థులకు

# తర్లువాడ దళిత రైతులుధర్నా

**- గూగుల్ డేటా సెంటర్‌కు భూములివ్వం**




**ఆనందపురం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** తర్లువాడ గ్రామానికి చెందిన దళిత రైతులు తమ సాగుభూములను గూగుల్ డేటా సెంటర్ కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా భీమిలి సిపిఎం పార్టీ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆనందపురం ఎమ్మార్వో కార్యాలయం వద్ద శుక్రవారం రైతులు ఆందోళన ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ రైతుల భూములను బలవంతంగా లాక్కోవాలని చూడడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. ఈ భూములపై ఆధారపడి దశాబ్దాలుగా జీవిస్తున్న 48 దళిత కుటుంబాలు నష్టపోకూడదన్నారు ప్రభుత్వానికి మరోచోట భూములు ఉన్నప్పటికీ, రైతుల సాగుభూములే కావాలా?" అని ప్రశ్నించారు. రైతులు ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేస్తూ తమ భూములను గూగుల్ డేటా కంపెనీకి ఇవ్వొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ భీమిలి జోన్ సహాయ కార్యదర్శి ఎస్. అప్పలనాయుడు, భీమిలి మండల సిఐటియు అధ్యక్షులు నేలత్ రాము, నాయకులు పోతరాజు నర్సింగరావు, గణేశు, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ రేట్ల తగ్గింపుతో సామాన్యులకు ఊరట

**- ఎమ్మెల్యే శంకర్**



**శ్రీకాకుళం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** జీఎస్టీ చట్టంలో 2.O పన్ను సంస్కారణల ద్వారా ఇటీవల అమలులోకి వచ్చిన పన్ను రేట్ల తగ్గింపుల ఫలితంగా అనేక వస్తువుల ధరలు తగ్గాయని ఎమ్మెల్యేతెలిపారు. నియోజకవర్గకేంద్రంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రదర్శనలో భాగంగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ దీనివల్ల ప్రజలకు ఆర్థిక భారం తగ్గి, విజయదశమి - దీపావళి పండుగలను మరింత ఆనందంగా చేసుకునే సువర్ణ అవకాశం లభించింది అన్నారు.ఈ పన్ను రాయితీలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర జీఎస్టీ శాఖ, పరిశ్రమల శాఖ మరియు సమాచార సాంకేతికపరిజ్ఞానం శాఖ సహకారంతో ఒక ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు జీఎస్టీ మార్పులపై స్పష్టమైన అవగాహన, ధరల పారదర్శకత మరియు వ్యాపారాభివృద్ధి లక్ష్యంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సభ్యులు అసిస్టెంట్ కమిషనర్ గారు, జీఎస్టీ అధికారులు వ్యాపారస్తులు, ప్రజలు కూటమి నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కుద్దిగాం, మాకవరం పంట పొలాలు పరిశీలించిన కలమట

**కొత్తూరు, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం పరిధి లో వంశధార వరదలకు ముంపునకు గురైన కుద్దిగాం, మాకవరం పంట భూములను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ పరిశీలించారు.రైతుల చేతికి ఫలసాయం అందిన సమయంలో వంశధార నది వరదలు వలన రైతాంగానికి తీవ్ర నష్టం మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట మునిగిన పంటలను స్థానిక అధికారులు చేత ఎన్యూమిరేషన్ చేయించాలని రైతులకు సూచించారు.రైతుల సమస్యలు ప్రభుత్వ అధికారులు విని ప్రభుత్వం నుండి సాయం అందేలా కృషి చేయాలని కలమట కోరారు. ఈ పర్యటన లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరక్టర్ పొత్తర కొండ మోహనరావు, సర్పంచ్ నెల్లి అచ్చుతరావు ,మాకవరం సర్పంచ్ ప్రతినిధి నారాయణ,మాజీ యంపిటిసి ముగితి నారాయణ రావు,షణ్ముఖరావు,వెంకటరమణ , భీమరాజు తదితరులు పాల్గొన్నారు.





# జాబ్ మేళాకు విశేష స్పందన

**- నిరుద్యోగులకు గొప్ప అవకాశం**

**- శాసనసభ సభ్యులు గొండు శంకర్**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** జిల్లా నైపుణ్య శాఖ నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన విశేష స్పందన వచ్చిందని శాసనసభ సభ్యులు గొండు శంకర్ అన్నారు. శుక్రవారం అభ్యుదయ, గీతం కాలేజీల ఆధ్వర్యంలో జిల్లా నైపుణ్య శాఖ నిర్వహించిన జాబ్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు ఒక గొప్ప అవకాశం అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో గతంలో డి ఆర్ డి ఏ, మెప్మా ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాతో కలిపి ఐదు జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పుడు 18 కంపెనీలు 750 ఉద్యోగ అవకాశాలతో వచ్చాయని అన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఎనిమిది లక్షలు ఎనిమిది లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఆ దిశగా మానవుల వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతిసారి రోజుకు కొత్త కంపెనీలు వస్తున్నాయి, దాంట్లో భాగంగా అభ్యుదయ, గీతం కాలేజీల ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబు మేళాకు దాదాపు 1200 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 750 మందికి అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు . కావున ఈ అవకాశాన్ని అభ్యర్థులని వినియోగించుకోవాలని అన్నారు. అభ్యర్థులకు జాబ్ అవకాశాలు ఎక్కడ వచ్చినా వెళ్లాలన్నారు. అలాగే 2047 భాగంగా ఎంట్రప్రినర్స్ తయారు చేయమని చెప్పడం జరిగిందని, దాంట్లో భాగంగా జిల్లా నైపుణ్య శాఖ జాబ్ ట్రైనింగ్ ఇస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో సహకారంతో రాష్ట్రంలో ఉన్న యువత యువకులకు ఎనిమిది లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ శాఖ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిరుద్యోగులు నిరుత్సాహం పడకుండా నిరంతర కృషి చేస్తూ ఉండాని, అప్పుడే అనుకున్నది సాధిస్తారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న, రానున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఉద్యోగం చేసే ప్రదేశాలు దూరంగా ఉన్నాయని వదులుకుంటున్నారు. జాబ్ అవకాశాలు ఎక్కడ వచ్చినా సరే వేరే ఆలోచన లేకుండా జాబ్ లో చేరి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు.

# విశాఖపట్నం ప్రాధాన్య ఎస్యూవీ గా మారిన టాటా పంచ్

**విశాఖపట్నం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ 2025 సెప్టెంబర్‌లో దేశీయ అమ్మకాలలో రెండవ స్థానంలో నిలిచింది, దీని విజయానికి బలమైన మరియు విభిన్నమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో కారణం. ఈ వృద్ధిలో టాటా పంచ్ ముందంజలో ఉంది. అదే కాలంలో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఐదు కార్లలో ఒకటిగా నిలిచింది. పెట్రోల్, సిఎన్జి మరియు ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభించే పంచ్, తన కాంపాక్ట్ మార్కెట్, నో కాంప్రమైజ్ ఎస్యువి ఫీచర్లు మరియు క్లాస్ లీడింగ్ సౌకర్యాలతో కస్టమర్లకు ఇష్టమైన ఎంపికగా మారింది. దేశవ్యాప్తంగా మొదటిసారి కారు కొనుగోలుదారుల్లో 69 శాతం మంది పంచ్‌ను ప్రాధాన్య ఎంపికగా ఎంచుకున్నారు. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2025 వరకు ఆంధ్రప్రదేశ్ లో టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ మొత్తం అమ్మకాలలో పంచ్ 25 శాతం వాటాను సాధించి, రాష్ట్రంలోని అత్యంత ప్రియమైన కార్లలో ఒకటిగా నిలిచింది. ప్రత్యేకంగా విశాఖపట్నంలో, ఈ ఎస్ యు వి అమ్మకాల్లో 2 రెట్లు గణనీయమైన వృద్ధి సాధించింది. దాని బోల్డ్, స్పోర్టీ మరియు యూత్‌ఫుల్ డిజైన్, టెక్-ఫార్వర్డ్ ఫీచర్లు, మరియు సెగ్మెంట్‌లో అత్యుత్తమ భద్రత స్టార్ ఈవీ వెర్షన్ కోసం 5 స్టార్ పంచ్‌కు అద్భుతమైన విలువను అందిస్తాయి, ఇంకా ఇటీవలి జిఎస్టి సంస్కరణల ద్వారా ఈ విలువ మరింత పెరిగింది. నవరాత్రి 2025 సమయంలో, టి యం పి వి యొక్క జాతీయ అమ్మకాలలో పంచ్ 33 శాతం వాటాను కలిగి ఉండడం ద్వారా,దేశంలో అత్యంత విశ్వసనీయ మరియు ప్రాధాన్యమున్న వాహనాల్లో ఒకటిగా తన స్థానాన్ని మరింత స్థిరపరుచుకుంది.




## తామరబ్బాలో జీఎస్టీపై అవగాహన సభ



**దేవరాపల్లి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** మార్కెట్లో ప్రతి వస్తువుపై జిఎస్టి భారం ప్రజలపై లేకుండా కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని, వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ఆచితూచి వ్యవహరించాలని తామరబ్బ పంచాయితీ కార్యదర్శి నారాయణ తెలిపారు. తామరబ్బా పంచాయతీ పరిధిలోని గ్రామస్తులతో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు జీఎస్టీ పై అవగాహన కల్పించారు. జిఎస్టి గురించి ప్రతి విషయం క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడాపు దేవి, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు శెట్టి మంగరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ దేబరి రాజు, వీఆర్పీలు మొసలి దేవి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు

**- ముఖ్య అతిథిగా స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి**



**నర్సీపట్నం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం తుని రోడ్ లోగల శ్రీ వాసవి కళ్యాణ మండపం లో స్థానిక వ్యాపార ప్రతినిధుల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై శుక్రవారం వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి హాజరయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిఎస్టి బ్రోచర్స్ ను విడుదల చేశారు. వివిధ గృహ ఉపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై తగ్గిన జిఎస్టి పన్ను పై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహ ఉపకరణాలు సిమెంట్, మందులు ఎగ్జిబిషన్ మరియు సేల్ స్టాల్స్ ని ఏర్పాటు చేశారు. తగ్గిన పన్నులు వల్ల వస్తువులు ఎంత మేరకు ధరలు తగ్గేది వినియోగదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర , అచ్యుతాపురం సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ సింధు ప్రియ , డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ పీవీ శైలజ, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్, ఎస్ మంజుల, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ పి శ్వేత ప్రభుత్వం తరఫున ఈ అవగాహన సదస్సులో పాల్గొనగా, ఆడిటర్ జోగారావు పలువురు వ్యాపారులు వినియోగదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిననందిపల్లి సర్పంచ్ చొరవతో రోడ్డు గుంతలు పూడ్చివేత

**దేవరాపల్లి, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామీణ రోడ్లు గుంతలుగా మారాయి. ఈ రోడ్లో ప్రయాణం చేయాలంటే ప్రజలకు నరకయాతనగా ఉండేది. కాశీపురం - చిన నందిపల్లి వయా గవరవరం రోడ్డు అధ్వాన్నంగా మారడంతో ఆర్టీసీ అధికారులు బస్సులను నిలిపివేశారు. దీంతో పాఠశాలలకు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, ప్రజలు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కాశీపురం నుంచి చోడవరం పోయే రోడ్డు మార్గం అసంపూర్తిగా రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడంతో అటుగా వెళ్లే ఆర్టీసీ బస్సుల నిలిపివేతతో పల్లె ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సుమారుగా నేటికీ పది రోజుల నుంచి ఆర్టీసీ బస్సు రాకపోవడంతో ఈ విషయంపై చిననందిపల్లి సర్పంచ్ పోతల చెల్లయ్యమ్మ భర్త రఘు వెంకట ప్రసాద్, గ్రామస్తుల సహకారంతో ఆర్ అండ్ బి రోడ్డు గుంతలన్నిటిని పూడ్చిరు. ఈ విషయం ఆర్టీసీ అధికారులకు ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి తో ఫోన్ చేయించి, ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగించాలని అధికారులకు తెలియజేశారు. దీంతో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా స్పందించి, ఒక్కసారి రోడ్డు వెరిఫికేషన్ చేసి యధావిధిగా ఆర్టీసీ రాకపోకలను కొనసాగిస్తామని తెలిపారు. దీంతో పల్లె వాసులంతా ఆర్టీసీ రాక కోసం ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం నాయకులకు ఈ రోడ్డు విస్తరణ పనులు కనిపించడం లేదా అంటూ ప్రజలు, స్థానిక నాయకులుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## దేవరాపల్లిలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**దేవరాపల్లి , అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు పాఠశాలలో వ్యాసరచన వకృత్వ, ఆటల పోటీలు నిర్వహించారు. బేతపూడి కేజీబీవీ, కాశీపురం, పెదనందిపల్లి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని ఐసీడీసీ పి ఓ లలిత కుమారి తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలో పోటీలకు ఎంపిక చేసి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్స్ హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు, సూపర్వైజర్లు, మహిళ సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ ప్రవంతిని అభినందించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్



**మునగపాక, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక టీడీపీ మహిళనేత బీల ప్రవంతి కి నామినేటెడ్ పదవి శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలిగా నియామకం సందర్భంగా శుక్రవారం స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ను మర్యాదకపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తెగిన గుర్తింపు లభిస్తుందని దీనికి నిదర్శనం భీల ప్రవంతి అని అన్నారు, గ్రామస్థాయి నుంచి మండలం, నియోజకవర్గ, రాష్ట్రస్థాయిలో పదవి లభించడం హర్షనీయమని అభినందించారు, ఈ కార్యక్రమంలో మండల జనసేన అధినేత ఏవి సత్యనారాయణ, బేల లక్ష్మణరావు, పూసర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సుభ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది




**అచ్చుతాపురం, అక్టోబర్ 10, మాజీర్‌న్యూస్:** ఎలమంచి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్రహధాలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సుభ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బీమరశెట్టి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, శ్రీకాళహస్తి బోర్డు డైరెక్టర్ బీలా ప్రవంతి, అచ్చుతాపురం మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు,పోనమల్ల కొండబాబు, మద్దాల కృష్ణ,క్లస్టర్ ఇంచార్జ్ కాండ్రేగుల శంకర్,రేబాక మాలతి, దాడి శివ , ఆడారి జగన్నాధ రావు,సూరిశెట్టి అప్పలనాయుడు, తెలుగు అధ్యక్షులు మోహన్, బుజ్జి, బీల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహం వద్ద పేరుకు పోయిన చెత్త తొలగింపు

**రావికమతం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహం వద్ద పేరుకుపోయిన చెత్తను శుక్రవారం తొలగించారు. గత కొన్ని రోజులుగా ఇక్కడ చెత్తను తొలగించుకోవడం వలన విద్యార్థినిలు అసౌకర్యానికి గురవుతున్నారని ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు డిప్యూటీ ఎండిఓ ఎన్. సీతారామస్వామి కల్పించుకొని ఇక్కడ ఉన్న చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్ కు అదేశాలు జారీ చేశారు.. ఈ మేరకు పారిశుధ్య సిబ్బంది చెత్తను తొలగించారు.



# విశాఖ లో బంగారం కొనుగోలు సంస్థల వాల్యూ గోల్డ్ బ్రాంచ్ ల విస్తరణ

**- సినినటి అనసూయ భరద్వాజ్**



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** విశ్వసనీయ బంగారు ఆభరణాల కొనుగోలు సంస్థ క్యాప్స్ గోల్డ్ యొక్క విభాగం అయిన వాల్యూ గోల్డ్ ఆంధ్రప్రదేశ్ లో ఏడు కొత్త బ్రాంచ్ లను ప్రారంభిస్తున్నట్లు వా ల్యూ గోల్డ్ బ్రాండ్ అంబాసడర్ అనసూయ భరద్వాజ్ అన్నారు. శుక్రవారం ది పార్క్ హెూటల్లో జరిగింది. ఈ సందర్భంగా భారద్వాజ్ ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ విశాఖపట్టణంలోని గాజువాక, జగదాంబ, గోపాలపట్నం, మధురవాడ ప్రాంతాల్లో, విజయవాడలోని ఎంజీ రోడ్డు, భవానీపురంలో, కర్నూల్ లోని ఇందిరా నగర్ లో విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. క్యాప్స్ గోల్డ్ నుంచి వారసత్వంగా పొందిన సమగ్రత, పారదర్శకతను అనుసరిస్తూ వాల్యూ గోల్డ్ బంగారానికి తక్షణ నగదు, తాకట్టు బంగారం విడుదల ఖచ్చితమైన, సాంకేతిక ఆధారిత మూల్యాంకనాలతో వినియోగదారులకు మంచి వెసులుబాటు కల్పించనుందని తెలిపారు. వినియోగదారుడికే మొదటి ప్రాధన్యత ఇస్తూ, నమ్మకమైన ఆర్థిక లావాదేవీలు జరపాలనే వాల్యూ గోల్డ్ దీర్ఘదృష్టి ని ఈ కొత్త బ్రాంచ్ ల ఏర్పాటులో ఓ మైలురాయిగా నిలవనుందన్నారు. ఈ ప్రారంభం భారతదేశం అంతటా తమ నమ్మకమైన ఆర్థిక సహాయం కస్టమర్ ఫస్ట్ సేవలను విస్తరించాలనే కంపెనీ దీర్ఘదృష్టికి ఒక ముఖ్యమైన మైలురాయిని నిలుస్తుందిని 1901 నుంచి భారతదేశంలో అత్యంత పేరు పొందిన బంగారం కొనుగోలు సంస్థ అయిన క్యాప్స్ గోల్డ్ యొక్క విభాగమైన వాల్యూ గోల్డ్ పారదర్శకత, ఖచ్చితత్వం ఆటోమేటెడ్ ప్రక్రియతో బంగారం కొనుగోలుకు సరికొత్త ఒరవడి చుట్టింది. వాల్యూగోల్డ్ బంగారం కొనుగోలు, తాకట్టు బంగారం విడుదలలో నైపుణ్యం కలిగి ఉండడంతో పాటు తక్షణ, వేగవంతమైన నగదు చెల్లింపుపై దృష్టి సారిస్తుందిని అన్నారు. వాల్యూ గోల్డ్ డైరెక్టర్ అభిషేక్ చందా మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్లో వాల్యూ గోల్డ్ యొక్క విశ్వసనీయ సేవలను ప్రారంభించడం మాకు సంతోషంగా ఉంది. గత రెండు సంవత్సరాలలో, మేము తెలంగాణలో పది వేల మందికి పైగా వినియోగదారులకు సేవలు అందించామన్నారు. ఈ విస్తరణ మా అభివృద్ధికి మరో అడుగు కానుంది. బంగారం కొనుగోలు వంటి ఆర్థిక నిర్ణయాల్లో నమ్మకమైన, పారదర్శక అనుభవాన్ని వినియోగదారులకు అందించేందుకు మేం ఎల్లప్పుడూ కృషి చేస్తాం ని అన్నారు. గత రెండు సంవత్సరాలలో, వాల్యూ గోల్డ్ గణనీయమైన వృద్ధిని సాధించింది. నాలుగు బ్రాంచ్ లుగా మొదలై గత ఆరు నెలల్లోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 15 కొత్త బ్రాంచ్ లను ప్రారంభించింది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 19 బ్రాంచ్ లను కలిగి ఉంది. రాబోయే రెండు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో 40 నుంచి 50 కొత్త బ్రాంచ్లను ప్రారంభించి దక్షిణ భారతదేశం అంతటా తన విశ్వసనీయ సేవలను మరింత విస్తరించడంపై దృష్టి సారిస్తోంది. వాల్యూ గోల్డ్ డైరెక్టర్ అఖిల్ చందా మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్లోకి విస్తరించడం.. మా బంగారం విక్రయాన్ని మరింత అందుబాటులోకి తెచ్చి, విశ్వసనీయంగా చేయాలనే లక్ష్యాన్ని బలపరుస్తుంది. వాల్యూ గోల్డ్ వినియోగదారుడితో చెప్పే ప్రతీ మాట పారదర్శకత, గౌరవం, మరియు విలువతో కూడి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి వాల్యూ గోల్డ్ సీఈఓ భరద్వాజ్ పంపట్వార్ సహా డైరెక్టర్లు హాజరయ్యారు.

# భువనేశ్వరిదేవి సహిత పంచముఖేశ్వరస్వామి దేవాలయ ప్రతిష్ఠా మహెూత్సవములు



**కూర్మన్నపాలెం, గాజువాక, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి గాంధీ బొమ్మ సెంటర్లో శ్రీ అభయ కోదండరామ ఆలయంలో ప్రాంగణం లో నూతన శివాలయ ప్రారంభోత్సవ మహెూత్సవములో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం 6 గం నుండి చతురవేద పారాయణ, ప్రాతరౌపాసన పునః పూజలు హెూమములు జరిగాయి. విగ్రహమూర్తులకు క్షీరాధివాసము భక్తులచె చేయించారు. శ్రీమాతలచె సామూహికంగా సహస్ర కుంకుమార్చన అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అర్చకులు సౌర ఉపాసకులు బ్రహ్మ శ్రీ భాస్కరభట్ల చంద్రశేఖర శర్మ చే తృచ సౌర సూర్య నమస్కారములు అరుణ పారాయణ జరిగినది.సాయంత్రం. 5గం నుండి అర్చనలు, మూల మంత్ర హవనములు మహాస్నపనం, విశేష అధివాసములు పంచశయ్యాది వాసములు ఇంద్రాది అష్ట దిగ్బలి స్వస్తివాచనములు మంత్ర పుష్పములు తీర్థం ప్రసాదములు వితరణములు జరిపారు.ఈ కార్యక్రమంలో భక్తజనులంతా పెద్దసంఖ్యలో పాల్గొని దేవి దేవతల అనుగ్రహం పొందారు. ఈ ప్రతిష్ఠా కార్యక్రమములన్ని కాళింగ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యం లో చేపట్టారు.

# ఘనంగా ప్రారంభమైన సాంకేతిక ఉత్సవం




**ఆనందపురం, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశాఖపట్నం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం "టెక్నిమ్బుల్ 2025" శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా జేఎన్‌టీయూజీవీ విశ్వవిద్యాలయం (విజయనగరం) అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. చంద్రభూషణరావు హాజరై, ఉత్సవాన్ని ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సాంకేతిక ఉత్సవం విద్యార్థుల్లోని సాంకేతిక నైపుణ్యాలు, ప్రతిభ, సృజనాత్మక ఆలోచనలను వెలికితీసి వాటిని వినూత్న ఆవిష్కరణల దిశగా తీసుకువెళ్లడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడుతోంది. ఈ ఉత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి 1200 మందికి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ రెండు రోజుల ఉత్సవం అక్టోబర్ 10 మరియు 11, 2025 తేదీలలో జరుగుతుంది. ఉత్సవంలో భాగంగా పోస్టర్ మరియు పేపర్ ప్రెజెంటేషన్లు, టెక్నికల్ హంట్, డ్రోన్ ఎక్స్‌పో, ఫిల్మ్ మేకింగ్ మరియు సైబర్ సెక్యూరిటీ అభివృద్ధులు వంటి అనేక సాంకేతిక పోటీలు, ప్రదర్శనలు నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శంభు ప్రసాద్, చీఫ్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి.ఎస్. రాజు, కోశాధికారి ఎన్. కనకరాజు , కన్వీనర్ డాక్టర్ కె. శ్రీధర్ , మరియు ప్రధాన అతిథి ప్రొఫెసర్ ఎన్. చంద్రభూషణరావు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రధాన అతిథి తాజా సాంకేతిక ధోరణులపై అవగాహన కలిగి ఉండడం ఎంత ముఖ్యమో మరియు ఇలాంటి వేదికల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో కో-కన్వీనర్ డాక్టర్ పి.ఎన్.ఈ. నవీన్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విభిన్న విభాగాల అకడమిక్ హెడ్‌లు కూడా పాల్గొని విద్యార్థులను అభినందించారు. టెక్నిమ్బుల్ 2025 ఉత్సవం మొదటి రోజు ఉత్సాహంగా ముగియగా, రెండవ రోజు కార్యక్రమాలపై విద్యార్థుల్లో ఆసక్తి నెలకొంది.

# శ్రీ బాసర జూనియర్ కాలేజీలో ఉల్లాసంగా ప్రెషర్స్ డే వేడుకలు...



**తగరపువలస, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** తగరపువలసలోని శ్రీ బాసర జూనియర్ కాలేజీ విద్యార్థులు శుక్రవారం ఉత్సాహంగా, ఉల్లాసంగా ఫ్రెషర్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం మొత్తం నవతరం విద్యార్థుల ఉత్సాహంతో మారుమ్రోగింది. విద్యా సంస్థల చైర్మన్ పూడి. రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా శ్రీ బాసర విద్యా సంస్థలు అనేకమంది విద్యార్థులను విభిన్న రంగాలలో నిపుణులుగా, పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దుతున్నాయని, ప్రతి విద్యార్థి కూడా పట్టుదలతో, కష్టపడి చదివితే రాబోయే పరీక్షల్లో విజయం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు, మెమెంటోలు అందజేసి వారిని సత్కరించారు. ఎన్ సతీష్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, నాటికలు అందరినీ అలరించాయి. ఈ వేడుకలో జోనల్ ప్రిన్సిపాల్ వి.వి.డి. రమేష్ , డిఫెన్స్ ప్రిన్సిపాల్ మహేశ్వర రెడ్డి , డీన్ మజ్జి.భాస్కరరావు, అడ్వైజరీ మెంబర్ ప్రవీణ్, ఐ ఐ టి కోఆర్డినేటర్ వినోద్ అధ్యాపక బృందం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సలహాలు సూచనలు స్వీకరించిన ఆపరేషన్ మేనేజర్



**దువ్వాడ, గాజువాక, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** అమృత సంవాద్ అనే ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రయాణికుల సౌకర్యాలు పెంచేందుకు ప్రయాణికుల అభిప్రాయ సేకరణలో భాగంగా తూర్పు కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్లోని ఆపరేషన్ విభాగం ఏరియా మేనేజర్ ప్రణవ్ జెట్లీ శుక్రవారం దువ్వాడ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. స్టేషన్ అభివృద్ధి కార్యకలాపాలు రాబోయే సౌకర్యాలపై అభిప్రాయాలు సూచనలు అడిగి తీసుకున్నారు. దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ ద్వారా ఆయనకు పలు సూచనలు, సలహాలు అందజేయబడ్డాయి. శ్రీకాకుళం నుండి రాజమండ్రి, కాకినాడ మీదుగా విశాఖపట్నం వరకు మెము రైళ్లు, స్థానిక రైళ్లు, షటిల్ సర్వీసులను అందించాలని అభ్యర్థించారు. విశాఖపట్నం నుండి బయలుదేరిన రైళ్లకు రెండు నిమిషాలహాల్ట్ కు బదులుగా ఐదు నిమిషాలు సమయాన్ని పొడిగించాలని అభ్యర్థించారు. విశాఖపట్నం టు సికింద్రాబాద్ వందే భారత్ రైలుకు దువ్వాడ రైల్వే స్టేషన్ లో హాల్ట్ కొరకు అభ్యర్థించారు. విశాఖపట్నం నుండి షిరిడి, కొల్లాం,గాంధీ ధామ్,వారణాసికి రైల్వే ఫ్రీక్వెన్సీ పెంచాలని, విశాఖపట్నం నుండి తిరుపతి మీదుగా బెంగళూరు, చెన్నైకి రోజువారి సర్వీస్ లు అందించాలని కోరారు. దువ్వాడలో రైల్వే స్టేషనులో పార్సల్ సర్వీసులు అందించాలని అభ్యర్థించారు.కొన్ని గూడ్స్ రైళ్లు ఒకటో నెంబర్ ప్లాట్ఫారం మరియు నాలుగో నెంబర్ ప్లాట్ ఫామ్ లో గంటల తరబడి నిలిచిపోతున్నాయని దానివల్ల రెగ్యులర్ గా వచ్చే ప్రయాణికుల రైళ్లకు అంతరాయం ఏర్పడుతోంది, చివరి నిమిషంలో ప్రకటనల ద్వారా ప్రయాణికులు ఒక ప్లాట్ఫారం నుండి మరో ప్లాట్ఫారంకు పరిగెత్తుతున్నారు. కేవలం రెండు నిమిషాల వ్యవధి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దయచేసి ప్లాట్ఫార్మర్లు1,4వద్ద ఆగిపోయిన గూడ్స్ రైళ్లను వెంట వెంటనే తొలగించడానికి ప్రయత్నించాలని కోరారు.రైల్వే యూజర్స్ అసోసియేషన్ కార్యదర్శి,జెడ్ ఆర్ యు సి సి సభ్యుడు కే ఈశ్వర్, అధ్యక్షుడు వి జాషువా, కార్యనిర్వాహక సభ్యులు కే విజయ్ కుమార్, సరోజిని, సభ్యుడు మానవేంద్రనాథ్,రైల్వే నుండి రవి కిరణ్, సురేష్ బాబు పాల్గొన్నారు.

# అదాని గంగవరం పోర్ట్ గంగవరం మత్స్యకార సంఘాల కోసం 24/7 బస్సు సేవ ప్రారంభం




**గాజువాక, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** భారత తూర్పు తీరంలోని లోతైన అల్-వెతర్ పోర్ట్ అయిన అదాని గంగవరం పోర్ట్ లిమిటెడ్ గంగవరం చేపల సంఘాల కోసం నిరంతర 24ఐ7 బస్సు సేవను ప్రారంభించింది. మునుపటి వాహనాన్ని మార్చి, ఈ కొత్త సౌకర్యం రాత్రి-పగలు, సంవత్సరం పొడవునా స్థానిక మత్స్యకారుల రవాణా అవసరాలను తీర్చనుంది. ఈ బస్సు సేవను అమిత్ మాలిక్, సిఇఓ - అదాని గంగవరం పోర్ట్, గంగవరం గ్రామ మత్స్యకార సంఘ సభ్యులు మరియు ఏపీ జిఎల్ , అదాని ఫౌండేషన్ సమక్షంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ సేవ స్థానికుల జీవనోపాధి, సౌకర్యం, మరియు రవాణా సౌలభ్యాన్ని పెంపొందించడానికి అదాని గంగవరం పోర్ట్ చేపట్టిన సుస్థిర అభివృద్ధి కార్యక్రమాల భాగం. స్థానికులు ఈ సేవకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. మరియు అదాని సంస్థ పేదల, మత్స్యకారులకై చేస్తున్న నిరంతర మద్దతును ప్రశంసించారు. ఈ సందర్భంగా అదాని గంగవరం పోర్ట్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ నిజమైన అభివృద్ధి అంటే అందరి భాగస్వామ్య అభివృద్ధి. 24ఐ7 బస్సు సేవ గంగవరం మత్స్యకారుల భద్రత, సౌకర్యం మరియు జీవన ప్రమాణాల పెంపునకు మా నిబద్ధతను సూచిస్తుంది. ఇది స్థానిక కమ్యూనిటీతో మాకు ఉన్న బంధాన్ని మరింత బలపరుస్తుంది అన్నారు.

# ముస్లిం వీధిలో పాము కలకలం



**గాజువాక, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ లోని 87వ వార్డ్ పరిధిలో గల ముస్లిం వీధిలో మసిద్ సమీపంలో పాము కలకలం సృష్టించింది. స్థానికులు భయబ్రాంతులకు గురై స్నేక్ క్యాచర్ కిరణ్ కు సమాచారం ఇచ్చారు. అతను ఆ పామును పట్టుకొని సురక్షితమైన ప్రాంతంలో విడిచి పెట్టారు. దాంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ బొండా జగన్ స్నేక్ క్యాచర్ కిరణ్ ను అభినందించారు.